# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 175, | పేజీలు -12 | శనివారం - 10 - మే - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







## భూమిపై జీవ జాతులను సూర్యుడు అంతం చేస్తాడు: ఎలాన్ మస్క్



అంగారకుడిపై కాలనీ

మస్క్ భారీ ప్రణాళిక

మానవాళికి మరో గ్రహం ఉండాలనేది ఎలాన్ మస్క్ లక్ష్యం

2029 కల్లా మార్స్‌పైకి మనుషులను పంపాలని టార్గెట్ పెట్టుకున్న మస్క్

2లో

## పాకిస్థాన్ తప్పించుకోవాలని చూస్తోంది..
## విదేశాంగ కార్యదర్శి సంచలన ప్రకటన..

పహల్గామ్ దాడికి లష్కరేతో సంబంధం ఉన్న ఒక సంస్థ బాధ్యత వహించింది



ఐక్యరాజ్యసమితి పత్రికా ప్రకటనలో టీఆర్ఎఫ్ పేరు ప్రస్తావించడాన్ని పాకిస్థాన్ వ్యతిరేకించింది

పాకిస్థాన్ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రబిందువు

ఒసామా బిన్ లాడెన్ ఎక్కడ దొరికాడు? అతన్ని అమరవీరుడు అని ఎవరు పిలిచారు?

2లో

## తిరుమలలో చైనీస్ ఫుడ్ పై నిషేధం..
## హొటళ్లకు మార్గదర్శకాలు జారీ!

ఆహార నాణ్యతపై భక్తుల నుంచి ఫిర్యాదులు



హొటల్ సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణ ధరించాలని టీటీడీ ఆదేశం

ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలన్న అదనపు ఈవో

2లో

## అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండి



### ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు

భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం

- సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం

భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ

రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలి

(లోకల్ గైడ్):ఢిల్లీ: పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో



### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగితో అజయ్ బంగా భేటీ

2లో

- సింధు నది జలాల ఒప్పందంపై స్పందించిన ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా
- ఒప్పంద వివాదంలో ప్రపంచ బ్యాంక్ పాత్ర కేవలం సహాయకారి మాత్రమేనని వెల్లడి
- పహల్గామ్ దాడి నేపథ్యంలో సింధు నదీ జలాలను నిలిపివేసిన భారత్
- భారత పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు




# పాక్ ఆటలు కట్టించేస్తోంది... భారత్

## 'సుదర్శన్ చక్ర' గురించి తెలుసా?

- పహల్గాం ఉగ్రదాడికి భారత్ అపరేషన్ సిందూర్ తో ప్రతీకారం మొదలుపెట్టింది
- కేవలం 25 నిమిషాల్లో 9 ఉగ్రస్థావరాలపై 24 క్షిపణులతో విరుచుకుపడింది.
- సుమారు 100 మంది ఉగ్రవాదులు మరణించారని భారత ప్రభుత్వం ధృవీకరన

## యుద్ధం మొదలు..



(లోకల్ గైడ్):ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ అపరేషన్ సిందూర్ తో ప్రతీకారం మొదలుపెట్టింది. కేవలం 25 నిమిషాల్లో 9 ఉగ్రస్థావరాలపై 24 క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో సుమారు 100 మంది ఉగ్రవాదులు మరణించారని భారత ప్రభుత్వం ధృవీకరించింది. ఈ సమయంలో పాక్ ప్రతీకార దాడులకు దిగింది. ఈ సమయంలో సుదర్శన చక్ర.. పాక్ ఆటలు కట్టించేస్తోంది. అవును... ఆపరేషన్ సిందూర్ కు ప్రతీకారంగా పాకిస్థాన్ వైమానిక, క్షిపణి, డ్రోన్ దాడులకు దిగుతుంది. ఇందులో భాగంగా... గురువారం ఉదయం భారత్ లోని 15 నగరాల్లో గల సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ లను ప్రయోగించింది. రాత్రి జమ్మూ లక్ష్యంగా మరిన్ని డ్రోన్లు, మిస్సైళ్లు, ఫైటర్ జెట్ లను వదిలింది. అయితే.. వాటన్నింటినీ భారత్ మరో ఆలోచన లేకుండా అడ్డుకోగలిగింది. అందుకు భారత సైన్యానికి పూర్తిగా సహకరించిన రక్షణ వ్యవస్థలో ఎస్-400 సుదర్శన్ చక్రంది కీలక పాత్ర! ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో పాకిస్థాన్ లోని గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ నాశనం చేయగలిగిందంటే వారి వద్ద ఇలాంటి రక్షణ వ్యవస్థ లేకపోవడమే! ఈ ఎస్-400 ను రష్యాకు చెందిన ఎన్.పీ.వో. అల్మాజ్ సంస్థ అభివృద్ధి చేసింది. దీన్ని సంచార్ క్షిపణి వ్యవస్థ అని కూడా అంటారు. 2018లో మొత్తం ఐదు క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు భారత్, రష్యాతో 543 కోట్ల డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో మూడు వ్యవస్థలు ఇప్పటికే భారత్ కు చేరగా.. మిగిలిన రెండు వచ్చే ఏడాది ఆగస్టులో చేరే అవకాశం ఉందని అంటున్నారు. డ్రోన్లు, యుద్ధవిమానాలు, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో ఇది నేలకూల్చగలదు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ పాక్ భారత్ పై సుమారు 50 డ్రోన్లు, 8 మిస్సైళ్లు, 3 ఫైటర్ జెట్ లను ప్రయోగించగా.. వాటన్నింటినీ సమర్ధవంతంగా నాశనం చేయడంలో ఈ ఎస్-400 పాత్ర అత్యంత కీలకం. ఈ స్థాయి వ్యవస్థ మిగతా..2లో





2లో

### స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం.. మళ్లీ మోసపోవద్దు!

- తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి
- ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది
- రైతుబంధు మొదటి పంటకే గతి లేదు
- పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే

## పాక్ చొరబాట్ల వేళ
## అమిత్ షా కీలక భేటీ..

### హాజరైన డోభాల్

- పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు
- ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ
- రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దు మూసివేత
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ



(లోకల్ గైడ్):ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలుకొనసాగు తున్నాయి. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. మిగతా..2లో



2లో

### ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- భారత్- పాక్ యుద్ధం నేపథ్యంలో చంద్రబాబు కీలక నిర్ణయం
- సరిహద్దు రాష్ట్రాల్లోని ఏపీ పౌరులకు సహాయం, సమాచారం అందించడమే లక్ష్యం
- ఎలాంటి సహాయం కోసమైనా కంట్రోల్ రూమ్ ను సంప్రదించవచ్చన్న చంద్రబాబు

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా..
### అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!

- సన్న బియ్యంతో పాటు, అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మేము వెనుకడుగు వేయం



2లో

- భూభారతి గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కీలకమైంది
- భూభారతి దేశానికే ఇది ఆదర్శంగా నిలుస్తోంది
- జూన్ 2వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారు

### నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు
### ఇద్దాం: ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ సూచన



(లోకల్ గైడ్):హైదరాబాద్: భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపాదించారు. ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని సీఎం కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. మరోవైపు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పాక్‌తో యుద్ధం...
## గుజరాత్ ముఖ్యమంత్రికి ప్రధాని మోదీ ఫోన్



- గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషణ
- కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్ జిల్లాల్లో భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరా
- పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్న ప్రధాని

(లోకల్ గైడ్):ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రతా సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి తాజా పరిస్థితులపై సమీక్షించారు. పాకిస్థాన్ వైపు నుంచి కవ్వింపు చర్యలు, డ్రోన్లు, క్షిపణుల ద్వారా దాడుల ప్రయత్నాలు జరుగుతున్నాయన్న నివేదికల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌తో సుదీర్ఘ సరిహద్దును పంచుకుంటున్న గుజరాత్‌లో భద్రతా ఏర్పాట్లపై ప్రధాని మోదీ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భద్రతాపరంగా అత్యంత సున్నితమైనవిగా పరిగణించే కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితిని, పౌరుల భద్రత మిగతా..2లో



2లో

### 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...
### హైకోర్టులో విచారణ వాయిదా

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు..
# తెలుగు జవాన్ వీర మరణం

- జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ మృతి
- వీర జవాన్‌ది ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా
- శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం
- వీరజవాను మురళీనాయక్ తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రగాఢ సంతాపం తెలిపిన సీఎం
- మురళి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ




(లోకల్ గైడ్):అమరావతి: ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌ను సహించలేని దాయాది మిగతా..2లో

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

శనివారం - 10 - మే - 2025

## భూమిపై జీవ జాతులను సూర్యుడు అంతం చేస్తాడు: ఎలాన్ మస్క్

(లోకల్ గైడ్):ఢిల్లీ: ప్రముఖ వ్యాపారవేత్త, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి అంగారక గ్రహంపై మానవ కాలనీ ఏర్పాటు గురించి తన ఆశయాలను స్పష్టం చేశారు. అంగారకుడిపై ఒక స్వయం సమృద్ధి కలిగిన ఆవాసాన్ని నెలకొల్పడమే తన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో, స్పేస్ఎక్స్ చేపడుతున్న 'ఆక్యుపై మార్స్ మిషన్' ద్వారా ఈ బృహత్తర కార్యాన్ని సాధించనున్నట్లు తెలిపారు. కేవలం అంగారకుడిని సందర్శించడం మాత్రమే కాకుండా, మానవాళిని ఒక బహుళ గ్రహ జాతిగా మార్చాలన్నది తన ఆకాంక్ష అని మస్క్ పేర్కొన్నారు. "భూమికి ఏదైనా తీవ్ర విపత్తు సంభవించినా, మానవ నాగరికత కొనసాగేందుకు ఇది దోహదపడుతుంది. విశ్వం యొక్క స్వభావాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి, మన ఉనికిని విస్తరించుకోవడానికి ఇది అవసరం" అని ఆయన వివరించారు. కోట్లాది సంవత్సరాల తర్వాత సూర్యుడి వల్ల భూమి నివాసయోగ్యం కాకుండా పోవచ్చని, అటువంటి పరిస్థితుల్లో అంగారకుడు మానవాళికి ఒక 'జీవ బీమా'గా ఉపయోగపడతాడని ఆయన అభిప్రాయపడ్డారు. సూర్యుడు క్రమంగా విస్తరిస్తున్నాడని, 440 మిలియన్ సంవత్సరాలకు సూర్యుడి వేడికి భూమిపై జీవం లేకుండా పోతుందని ఆయన అంచనా వేశారు. తొలుత 2026 నాటికి అంగారకుడిపై మానవరహిత వ్యోమనౌకను దించాలని, ఆ తర్వాత 2030 లోపు మానవులను పంపాలని మస్క్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల తన లక్ష్యాన్ని సవరించుకున్న ఆయన, 2029 నాటికి మానవులు అరుణ గ్రహంపై అడుగుపెట్టే అవకాశం ఉందని తాజాగా వెల్లడించారు. స్టార్‌షిప్ వ్యోమనౌకను విశ్వసనీయంగా కక్ష్యలోకి పంపడం, దాని పునర్వినియోగాన్ని సాధించడం ప్రస్తుతం తమ ప్రథమ ప్రాధాన్యతలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలు కార్యరూపం దాల్చితే, మానవ చరిత్రలోనే ఇది ఒక నూతన అధ్యాయనానికి నాంది పలుకుతుంది.

### పాకిస్థాన్ తప్పించుకోవాలని చూస్తోంది..

## విదేశాంగ కార్యదర్శి సంచలన ప్రకటన..

(లోకల్ గైడ్):ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ గురించి ఎంఈఏ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రసంగించారు.. పహల్గామ్‌పై దాడి రెచ్చగొట్టారు. అందుకే గురువారం ఉగ్రస్థావరాలపై దాడులు చేశామని మరోసారి స్పష్టం చేశారు. పహల్గామ్ దాడికి లష్కరేతో సంబంధం ఉన్న ఒక సంస్థ బాధ్యత వహించిందని.. ఐక్యరాజ్యసమితి పత్రికా ప్రకటనలో టీఆర్ఎఫ్ పేరు ప్రస్తావించడాన్ని పాకిస్థాన్ వ్యతిరేకించిందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద సంఘటన నుంచి తప్పించుకోవాలని ట్రై చేస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రబిందువు అని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో అనేక ఉగ్రవాద దాడులు జరిగాయని.. ఇందులో పాకిస్థాన్ హస్తం ఉందని తేలినట్లు చెప్పారు. ఒసామా బిన్ లాడెన్ ఎక్కడ దొరికాడు? అతన్ని అమరవీరుడు అని ఎవరు పిలిచారు? అని ప్రశ్నించారు. ఈ దాడికి సంబంధించి ప్రపంచాన్ని పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించిందని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ నిలయంగా మారిందని.. ఇందులో మసూద్ అజార్, హఫీజ్ మొహమ్మద్ సయీద్ ఉన్నారన్నారు. భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటోందని.. ఉగ్రవాదుల రహస్య స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని పునరుద్ఘాటించారు. "పాకిస్థాన్ పహల్గామ్ దాడిపై ఉమ్మడి దర్యాప్తు చేయాలని ప్రతిపాదన తెచ్చింది. మరోసారి తనను తాను రక్షించుకోవడానికి ఇది ఒక వ్యూహం. 26/11, పఠాన్‌కోట్ వంటి దాడుల దర్యాప్తులో భారతదేశం సహకరించింది. కానీ పాకిస్థాన్ ఆ కేసులను పక్కన పెట్టింది. ముంబై దాడిపై వివరణాత్మక ఆధారాలు అందించినప్పటికీ.. ఎటువంటి ఖచ్చితమైన చర్య తీసుకోలేదు. పఠాన్‌కోట్ కేసులో డీఎన్ఏ విశ్లేషణ, ఉగ్రవాద సంస్థల అధికారుల సమాచారాన్ని పాకిస్థాన్ బృందానికి అందించాం. కానీ ఇప్పటికీ ఎటువంటి పురోగతి లేదు." అని మిస్రీ వ్యాఖ్యానించారు.

### తిరుమలలో చైనీస్ ఫుడ్ పై నిషేధం..

## హోటళ్లకు మార్గదర్శకాలు జారీ!

(లోకల్ గైడ్):తిరుపతి: తిరుమల క్షేత్రంలో విక్రయించే ఆహార పదార్థాల విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తిరుమల కొండపై చైనీస్ ఫుడ్ ఐటమ్స్ విక్రయించడంపై శాశ్వతంగా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. భక్తుల ఆరోగ్యం, ఆహార నాణ్యత దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. తిరుమలలోని హోటళ్లు, తినుబండారాల శాలల్లో లభించే ఆహార పదార్థాల నాణ్యతపై ఇటీవల భక్తుల నుంచి పలు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్య చౌదరి తిరుమలలోని హోటళ్ల యజమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భక్తులకు అందించే ఆహారం విషయంలో పలు ముఖ్యమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ప్రధానంగా చైనీస్ ఫుడ్ అంశం చర్చకు వచ్చింది. ఇకపై తిరుమలలో ఫ్రైడ్ రైస్, నూడుల్స్, మంచూరియా వంటి ఎలాంటి చైనీస్ తరహా ఆహార పదార్థాలను విక్రయించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని, దీనిని కచ్చితంగా పాటించాలని హోటళ్ల నిర్వాహకులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన, శుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల అభిరుచులకు అనుగుణంగా వారికి నచ్చిన రీతిలో వైవిధ్యమైన భారతీయ వంటకాలను అందించాలని సూచించారు. ఆహార తయారీలో, హోటళ్ల నిర్వహణలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నొక్కిచెప్పారు. ఆహార నాణ్యతతో పాటు, హోటళ్ల నిర్వహణకు సంబంధించి కూడా అదనపు ఈవో పలు మార్గదర్శకాలను జారీ చేశారు. హోటళ్లలో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా సంప్రదాయాలను గౌరవిస్తూ, అందుకు అనుగుణమైన వస్త్రధారణలోనే విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి హోటల్ వద్ద ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ తదితర ధృవీకరణ పత్రాలను అధికారులకు, భక్తులకు స్పష్టంగా కనిపించేలా ఫ్రేమ్ చేసి ప్రదర్శించాలి చెప్పారు. భక్తుల సౌకర్యార్థం డిజిటల్ చెల్లింపుల విధానాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని దుకాణాలలో తప్పనిసరిగా ధరల పట్టికను ప్రదర్శించాలని, నిర్దేశిత ధరలకే విక్రయాలు జరపాలని చెప్పారు. హోటల్ నిర్వహణ లైసెన్సులను నిర్ణీత సమయంలో పునరుద్ధరించుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగితో అజయ్ బంగా భేటీ

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం అమలుపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో తమ సంస్థ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ వివాదంలో ప్రపంచ బ్యాంక్ పాత్ర కేవలం ఒక సహాయకుడిగా మాత్రమే పరిమితమై ఉంటుందని స్పష్టం చేశారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన ప్రస్తుత తరుణంలో అజయ్ బంగా భారత పర్యటనలో ఉన్నారు. గురువారం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా, సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతరం, సింధు జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అజయ్ బంగా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

(లోకల్ గైడ్):అమరావతి: భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. సరిహద్దు రాష్ట్రాలలో నివసిస్తున్న లేదా ఆయా ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పౌరుల సౌకర్యార్థం న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను తక్షణమే ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటున్న జమ్మూకశ్మీర్, లడఖ్ తో పాటు, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవసరమైన సమాచారం, సహాయం కోసం ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని చంద్రబాబు సూచించారు. ఈ సహాయ కేంద్రం రోజులో 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ నిరంతరాయంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత సున్నితమైన పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ, కేంద్ర ప్రభుత్వం మరియు సరిహద్దు రాష్ట్రాల ప్రభుత్వ యంత్రాంగాలతో ఆంధ్రప్రదేశ్ భవన్ అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర ప్రజలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయం మరియు సమాచారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు... 011-23387089, 9871999430, 9871999053, అదనపు సమాచారం లేదా ప్రత్యేక సహాయం కోసం... ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ కమిషనర్: 98719 90081. వి. సురేశ్ బాబు, లైజన్ ఆఫీసర్: 9818395787.

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా..

## అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!



(లోకల్ గైడ్):నల్లగొండ: నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎంపిడివో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సన్న బియ్యంతో పాటు, అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మేము వెనకడుగు వేయము అని ఆయన పేర్కొన్నారు. అలాగే భూభారతి చట్టంపై మాట్లాడిన మంత్రి.. ఇది గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, దేశానికే ఇది ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరించనున్నారని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పార్టీ, కులం, మతం అనే అర్హతలు అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుంటున్నారని, ఇక నుంచి జరగబోయే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఖాయం అని అన్నారు.

### 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

## హైకోర్టులో విచారణ వాయిదా

(లోకల్ గైడ్):అమరావతి: ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం... తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం..

## మళ్లీ మోసపోవద్దు!

హైదరాబాద్: తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటున్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటుకి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## గుజరాత్ ముఖ్యమంత్రికి ప్రధాని మోదీ ఫోన్

మొదటి పేజి తరువాయి

పరిగణించే కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితిని, పౌరుల భద్రత నిమిత్తం రాష్ట్ర యంత్రాంగం చేపడుతున్న చర్యలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. పాకిస్థాన్ నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ సరిహద్దు జిల్లాల్లో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు జారీ చేస్తోందని ముఖ్యమంత్రి ప్రధానికి వివరించారు. మరోవైపు సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమై కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం జరగ్గా ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల మంత్రులు కూడా తమ తమ శాఖల ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో సరిహద్దు రాష్ట్రాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులు, ఆర్థికపరమైన సన్నద్ధత, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవల లభ్యత వంటి పలు కీలక అంశాలపై కూలంకషంగా చర్చించారు.

## అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండి

మొదటి పేజి తరువాయి



భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది.

ధోనీ, మోహన్‌లాల్.. వీరంతా లెఫ్టినెంట్ కర్నల్ అధికారులు

ఇప్పటి వరకు పలు సందర్భాల్లో టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు ఇతర ప్రయోజనాలు (క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు) అందిస్తారు.

అసలేంటి టెరిటోరియల్ ఆర్మీ..?

టెరిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ఠ పురస్కారాలను అందుకొన్నారు.

## పాక్ ఆటలు కట్టించేస్తోంది... భారత్

మొదటి పేజి తరువాయి



ఈ స్థాయి వ్యవస్థ భారత్ కు రావడంలో అప్పటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ పాత్ర కీలకం అని చెబుతారు. నాడు ఈ వ్యవస్థలు ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ కు అవసరమని ప్రధాని మోడీకి పారికర్ నొక్కి చెప్పారు. ఈ నేపథ్యంలోనే రష్యాతో ఒప్పందం చేసి రప్పించారు.

### సరిహద్దుల్లో పాక్ కాల్పులు..

## తెలుగు జవాన్ వీర మరణం





మొదటి పేజి తరువాయి

ఈ ఆపరేషన్‌ను సహించలేని దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధితో భారత సరిహద్దు ప్రాంతాలపై క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ వీర మరణం పొందారు. మృతిచెందిన జవాన్‌ను మురళీ నాయక్‌గా గుర్తించారు. వీర జవాన్‌ది ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయినట్లు సమాచారం. శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానున్నట్లు తెలుస్తోంది. కాగా, వీర జవాన్ మురళీ నాయక్ సోమందేపల్లి మండలం నాగినాయని చెరువుతండాలో పెరిగాడు. సోమందేపల్లిలోని విజ్ఞాన్ స్కూల్‌లో చదివాడు. జవాన్ మృతితో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో స్వగ్రామం కల్లితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వీరజవాను మురళీనాయక్ తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడిన సీఎం చంద్రబాబు

దేశ రక్షణ కోసం 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ప్రాణాలర్పించిన వీర జవాన్, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళి నాయక్ (25) మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుఅమర జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులు శ్రీమతి జ్యోతిబాయి, శ్రీ శ్రీరాం నాయక్‌లతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పుత్రశోకంతో బాధపడుతున్న వారిని ఆయన ఓదార్చారు. అతి చిన్న వయసులోనే, కేవలం 25 ఏళ్లకే దేశం కోసం మురళి నాయక్ తన ప్రాణాలను త్యాగం చేశాడని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మురళి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి తీరని లోటయినప్పటికీ, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, మనోధైర్యం కోల్పోవద్దని సూచించారు.

## పాక్ చొరబాట్ల వేళ అమిత్ షా కీలక భేటీ..

మొదటి పేజి తరువాయి



అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. చొరబాటు ఘటనలు చోటుచేసుకుంటున్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు

### భారత ఆర్మీ దేనికైనా రెడీ అన్న జమ్మూకశ్మీర్ ఎల్జీ...

## 'హౌ ఈజ్ ది జోష్' అంటూ సైన్యంతో మమేకం



(లోకల్ గైడ్):ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పలు సైనిక స్థావరాలపై పాకిస్థాన్ గత రాత్రి డ్రోన్లతో దాడులకు పాల్పడిన నేపథ్యంలో, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత సాయుధ బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శుక్రవారం స్పష్టం చేశారు. యూరి సెక్టార్‌లో క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, "పాకిస్థాన్ దాడులు చేసింది. కానీ ఎలాంటి దుశ్చర్యలనైనా ఎదుర్కొని, తిప్పికొట్టేందుకు భారత సాయుధ బలగాలు పూర్తి సంసిద్ధతతో ఉన్నాయి" అని తెలిపారు. జమ్మూకశ్మీర్ యంత్రాంగం ఇక్కడి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు. సరిహద్దు గ్రామాలలో పర్యటించి, నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించినట్లు సిన్హా వెల్లడించారు. ఈ ఘటనల్లో గాయపడిన వారికి, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తక్షణ సహాయంగా ఎక్స్‌గ్రేషియా అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని, ఈ ప్రాంతాల్లో కొత్త బంకర్ల నిర్మాణం ఆవశ్యకత ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల్లో కొత్త బంకర్లను నిర్మిస్తామని లెఫ్టినెంట్ గవర్నర్ హామీ ఇచ్చారు. సరిహద్దు ప్రజల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. కాగా, యూరి సెక్టార్‌లో భద్రతా బలగాలను కలిసిన ఎల్జీ వారితో మాట్లాడుతూ "హౌ ఈజ్ ది జోష్" అని అడిగారు.

## దేశాన్ని రక్షించే శక్తి మోదీ.. దేశం యుద్ధ వాతావరణాన్ని ఎదుర్కొంటోంది: చంద్రబాబు

(లోకల్ గైడ్):అనంతపురం: ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష అని చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని చాయాపురంలో నేడు ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం ఒకరకమైన యుద్ధ వాతావరణాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. ఉగ్రవాదుల దాడులతో దేశ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన మన వారిని ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రపంచంలో ఎక్కడా హింసకు తావులేదని ప్రధాని పదేపదే స్పష్టం చేస్తుంటారని గుర్తుచేశారు. పాకిస్థాన్ నిరంతరం మన దేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, దాడులు చేస్తోందని ఆయన మండిపడ్డారు. దేశ రక్షణ కోసం ఎంతో మంది యువకులు సైన్యంలో చేరుతున్నారని, వారి త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన తెలుగు బిడ్డ, సైనికుడు మురళీ నాయక్ గురించి ప్రస్తావిస్తూ, ఆయన మరణం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రులతో తాను మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. అనంతరం, చంద్రబాబు "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. వీరమరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

### పేదరికం వల్ల చదువుకోలేని పరిస్థితి రాకూడదు: సీఎం చంద్రబాబు

పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. "సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. "పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టెక్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలం" అన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సంపాదకీయం

# ఎట్టకేలకు స్వేచ్ఛా వాణిజ్యం

## (విశ్లేషణ)

భారత్-బ్రిటన్‌ల మధ్య ప్రస్తుత వాణిజ్యాన్ని అనేక రెట్లు పెంచగలదని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాలూ గురువారం ఒక అంగీకారానికి రావటం ద్వైపాక్షిక వాణిజ్యంలో కీలక మలుపు. త్వరలో న్యూఢిల్లీలో రెండు దేశాల ప్రధానులూ సమావేశమై లాంఛనంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటారు. వివిధ అంశాలపై ఇద్దరి దృక్పథాలూ వేర్వేరు కావటం, ఇద్దరూ పట్టువిడుపులు ప్రదర్శించకపోవటం తదితర కారణాల వల్ల ఒప్పందంపై మూడేళ్లుగా ఎడతెగని చర్చలు సాగాయి. వాస్తవానికి ఇరు దేశాల వాణిజ్యమూ 2004 నుంచి ఊపందుకుంది. ముఖ్యంగా ఔషధాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలూ, సర్వీసు రంగాల్లో మన దేశం నుంచి బ్రిటన్‌కెళ్లే ఎగు మతుల పరిమాణం బాగా పెరిగింది. అదే సమయంలో బ్రిటన్‌నుంచి మన దిగుమతులు కూడా చెప్పుకోదగ్గ స్థాయికి విస్తరించాయి. నిరుటి గణాంకాల ప్రకారం బ్రిటన్ మన నుంచి 3,300 కోట్ల డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, బ్రిటన్‌కు మన ఎగుమతులు 2,300 కోట్ల డాలర్ల వరకూ వున్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవటానికీ, సరుకుల నాణ్యతను పెంచటా నికీ ఈ ఒప్పందం మార్గ నిర్దేశం చేయబోతోంది. ఒప్పందం అమల్లోకి రాగానే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 12,000 కోట్ల డాలర్లకు చేరుతుందని ఇరు దేశాలూ అంచనా వేస్తున్నాయి.యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ కష్టాలు పడు తున్న బ్రిటన్‌ను గోరుచుట్టుపై రోకటి పోటులా కరోనా మహమ్మారి కాటేసింది. దాంతో అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈయూ సభ్యదేశంగా ఆ ప్రాంత దేశాలకు ఎలాంటి అవరోధాలూ లేకుండా సాగిపోయిన ఎగుమతులు ఇప్పుడు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈయూ నుంచి వెలుపలకు రావటంవల్ల 2022 మధ్యకల్లా ఉత్పాదకత 5.5 శాతం మేర తగ్గింది.ఇక అప్పటి నుంచీ వాణిజ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి గల అవకాశాల అన్వేషణ ఎక్కువైంది. ముఖ్యంగా చురుకైన ఆర్థిక వ్యవస్థలతో ఒప్పందాలు కుదిరితే పరిస్థితి మెరుగవుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2028 నాటికి మూడో స్థానానికి ఎగబాకవచ్చున్న అంచనాలున్నాయి.అయితే కుదరబోయే ఈ ఒప్పందంపై రెండు దేశాల్లోనూ సహజంగానే విమర్శలున్నాయి. బ్రిటన్ కార్మికవర్గ ప్రయోజనాలను ప్రభుత్వం భారత్‌కు తాకట్టు పెట్టిందని అక్కడి విపక్షాల ఆరో పణ. ముఖ్యంగా స్వల్పకాలిక వీసాలపై బ్రిటన్ వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యాలకూ జాతీయ బీమా సంస్థ ఎన్ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్లపాటు మినహాయింపు ఇవ్వ టాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రాయితీ వల్ల బ్రిటన్ ఖజానా ఏటా పది లక్షల పౌండ్ల ఆదాయం నష్ట పోతుందనీ, ఈ వెసులుబాటు వినియోగించుకోవటానికి కంపెనీలు భారతీయ కార్మికులకు అధికంగా అవకాశాలిస్తాయనీ, దాంతో ఇక్కడివారి ఉపాధి దెబ్బతింటుందనీ వారి వాదన. ఇది కేవలం తాత్కాలిక ఉద్యోగాలకే వర్తిస్తుందని, బయటివారికి శాశ్వత ఉద్యోగాలిచ్చే అవకాశం ఉండబోదని ప్రభుత్వ జవాబు. ఇప్పటికే అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా 50 దేశాలకు ఇదే తరహా వెసులు బాట్లు ఇస్తుండగా భారత్‌తో కుదిరే ఒప్పందం వల్లే ఏదో జరిగిపోతుందని ఎలా అంటారని ప్రశ్నిస్తోంది. నిజానికి భారత్‌కు ఎన్ఐసీ వెసులుబాటు ఇవ్వకూడదని బ్రిటన్ భావించటం వల్లే ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మన దేశంలో సైతం ఈ మాదిరి ఒప్పందాలపై వ్యతిరేకత వుంది. ఎఫ్‌టీఏల వల్ల మన ఎగుమతులకన్నా అటునుంచి దిగుమతులు పెరుగుతాయనీ, అవి స్థానిక ఉత్పత్తులను దెబ్బతీస్తాయనీ విమర్శకుల వాదన. పర్యవసానంగా ఏర్పడే వాణిజ్యలోటు దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారి విమర్శ. అలాగే ఈ ఎఫ్‌టీఏల వల్ల ఔషధ పేటెంట్లు, డేటా వినియోగం వంటి అంశాల్లో దేశీయ పరిశ్రమలకు అన్యాయం జరుగుతుందన్న ఆరోపణ మొదటి నుంచీ వుంది. ముఖ్యంగా జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతిని సాధారణ జనం నష్టపోతారన్న విమర్శ. అక్కడి ఉత్పత్తులతో పోటీపడటం మనవాళ్లకు కష్టమవుతుందన్న వాదన సరేసరి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల నష్టాలున్నట్టే లాభాలూ వుంటాయి. ఉదాహరణకు మన జౌళి ఉత్పత్తులు, దుస్తులపై బ్రిటన్‌లో ఇంతవరకూ 12 శాతం సుంకాలుండేవి. ఒప్పందం అమల్లోకొస్తే ఆ బెడద వుండదు. బ్రిటన్ మార్కెట్లలో మనతో పోటీపడే చైనాకు ఇది సమస్యాత్మకం. మన దుస్తులపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరిస్తున్న వర్తమానంలో ఇది మనకు కలిసొచ్చే అంశం. బ్రిటన్‌కు దుస్తులు, తోలు, దుప్పట్లు వగైరాల ఎగుమతులు కనీసం 4 శాతం వరకూ పెరు గుతాయని అంచనా. అదే సమయంలో బ్రిటన్ కార్లు, విస్కీ, వైద్య ఉపకరణాలు వగైరాలు చవగ్గా లభిస్తాయి. ఉదాహరణకు ఇప్పుడు రూ. 5,000 పలికే విస్కీ ధర రూ. 3,500కు పడిపోతుంది. రాగల పదేళ్లలో మరింత తగ్గుతుంది. ఇది ఇక్కడి మద్యం పరిశ్రమకు చేటు కలిగించేదే. కార్ల పరిశ్రమలకూ జరిగేది ఇదే. ప్రస్తుతం బ్రిటన్ తయారీ కార్లపై వంద శాతం సుంకాలు విధిస్తున్నారు. అవి కాస్తా పది శాతానికి పడిపోతాయి. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గిరాకీ పెరుగుతుందని వాణిజ్య నిపుణుల భావన. లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాలు ఎగుమతులు విస్తరిస్తే మరింతగా ఎదుగుతాయని వారంటున్నారు. ఐటీ రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. ఏటా బ్రిటన్ ఐటీ సంస్థల్లో కనీసం 60,000 మంది నిపుణులకు అవకాశాలు లభిస్తా యని చెబుతున్నారు. అయితే లాభనష్టాలేమిటో ఒప్పందంపై సంతకాలయ్యాకే తెలుస్తుంది.

# సరిహద్దు రాష్ట్రాల్లో “హై అలర్ట్”.. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని కేంద్రం సూచన!



(లోకల్ గైడ్): పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య మొదలైన ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులు రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసి సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులను అంతం చేసింది. దీంతో భారత్‌పై పాక్ కూడా ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో 15 సైనిక స్థావరాలపై పాక్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇక తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్‌పై పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి దిగింది. అప్పటికే సిద్ధంగా భారత సైన్యం ప్రత్యర్థి డ్రోన్లు, రాకెట్లను సమర్థవంతంగా అడ్డుకొని కూల్చివేసింది. ఈ నేపథ్యంలో జమ్మూ నగరం మొత్తం విద్యుత్ అంతరాయం కలిగింది. శత్రు సేనల నుంచి వస్తున్న డ్రోన్లను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో భారత సైన్యం కూల్చివేసింది. కొన్ని రాకెట్లను కూడా కూల్చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్-పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. జమ్మూకశ్మీర్, రాజస్తాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గుజరాత్ సముద్ర తీరం వెంబడి భద్రత అప్రమత్తం చేసింది. ఢిల్లీ, హర్యానా, బెంగాల్‌లో రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది. పోలీసులు, పాలనాధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులు రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం కుదరదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సిద్ధంగా ఉండాలని ఉద్యోగస్తులకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. స్కూళ్లకు కాలేజీలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీగా భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హమీర్‌పూర్, ఉనా, బిలాస్‌పూర్ భద్రతను పెంచింది. వీటితో పాటు సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దగ్గర తనిఖీలను ముమ్మరం చేసింది. దేశంలో యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అనవసరంగా బయటకు రావొద్దని సూచనలు జారీ చేసింది. పాక్ సరిహద్దుల్లో కీలక ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో పూర్తిగా యుద్ధవాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్మూ, రాజోరీ, ఉధంపూర్, శ్రీనగర్ ప్రాంతాలను చీకట్లు కమ్ముకున్నాయి. జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ చేసిన మిసైల్స్‌ను భారత సైన్యం ఆకాశంలోనే పేల్చేసింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో బోర్డర్‌కు దగ్గరగా ఉన్న జిల్లాల్లో కఠినమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రత్యేక నిఘా, బ్లాకౌట్‌లు అమలు చేస్తోంది. ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజిల్కా, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

## భారత్ ఆర్మీలో సుదర్శన చక్రం ఎస్-400, ఈ రక్షణ వ్యవస్థ గురించి పూర్తి వివరాలు ఇవే !



(లోకల్ గైడ్):: ఉగ్రమూకల భరతపట్టిన భారత్‌పై పాకిస్తాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్తాన్కు అలవాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్తో కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్తాన్ భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్ను దొంగ దెబ్బ తీసేందుకు అర్ధరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందని గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్ట్ చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్తాన్కు భయాన్ని పరిచయం చేసింది. పాకిస్తాన్లోని నాలుగు, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేసిన సంగతి తెలిసిందే. అందుకే భారతదేశంపై పాకిస్తాన్ సైనిక చర్యకు విఫలయత్నం చేసింది. ఆ దాడులను అడ్డుకోవడానికి భారత్ ఉపయోగించిందే ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైంది. అత్యంత ప్రాణాంతకమైన ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు లేదా ఎస్ఏఎం లలో అద్భుతమే ఈ ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘ-శ్రేణి వాయు రక్షణ వ్యవస్థల్లో ఒకటి. 2014లో ఎస్-400 క్షిపణి వ్యవస్థను మొదటి చైనా కొనుగోలు చేసింది. ఎస్-400 లో మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానం, క్రూయిజ్ క్షిపణులు, వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగలదు. అటాక్ చేయగలదు.ఎస్-400 సుదూర శ్రేణి సామర్థ్యాల కారణంగా న్యాటో సభ్యులు దీనిని ఒక పెద్ద ముప్పుగా చెబుతారు. ఎస్-400 దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను ఎదుర్కొంటుంది. దీని రాడార్ 600 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను ట్రాక్ చేస్తుంది. అక్టోబర్ 2018లో భారతదేశం ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థల ఐదు యూనిట్లు కొనుగోలు రష్యాతో ఒప్పందం చేసుకుంది. దీని ఖరీదు %5 బిలియన్లు.

## పాకిస్థాన్‌కు ఆర్థిక సంకెళ్లు?




(లోకల్ గైడ్):ఢిల్లీ: పాకిస్తాన్ బెయిల్ ఔట్ ప్యాకేజీపై అంతర్జాతీయ ద్రవ్య నిధి బోర్డు ఆలోచనలో పడింది.. 1.3 బిలియన్ డాలర్ల అప్పు ఇవ్వాలా ? వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకోనుంది. కాసేపట్లో ఐఎంఎఫ్ సమావేశం కానుంది. పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ అప్పు ఇవ్వొద్దని భారత్ కోరుతోంది. పాకిస్తాన్‌కు ఎట్టి పరిస్థితుల్లో బెయిల్ అవుట్ ప్యాకేజ్ నిధులు విడుదల చేయవద్దని భారత డిమాండ్ చేస్తోంది. పాకిస్తాన్‌కు నిధులు విడుదల చేస్తే అవి ఉగ్రవాదులకు చేరుతాయని భారత్ స్పష్టం చేసింది. ఉగ్ర స్థావరాలను ఏర్పాటు చేసి నిరంతరం భారత్‌పైకి ఎగదోస్తున్న పాకిస్తాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకి చేయడమనే లక్ష్యంగా ఇండియా పావులు కదుపుతోంది. మరో వైపు, పాకిస్తాన్ ఐఎంఎఫ్ నుంచి తీసుకున్న నిధులను దారి మళ్లిస్తున్నట్టు తగిన ఆధారాలను కూడా భారత్ సమర్పించింది సంగతి తెలిసిందే. కాగా, ఆపరేషన్ సిందూర్ దాడిలో హతమైన ఉగ్రవాదులకు పాకిస్తాన్ సైన్యం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించటంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి పనులు ఆ దేశానికి అలవాటుగా మారాయని మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. పాక్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాద నాయకత్వంలో ఆ దేశ సైన్యం, పోలీసులు ఉగ్రవాదుల మృతదేహాలకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫొటోలను ప్రదర్శించారు. ఇలాంటి చర్యలతో పాకిస్తాన్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. భారత్ దాడుల్లో సాధారణ పౌరులు మరణించారన్న పాకిస్తాన్ ప్రకటనను ఖండించారు. 'దాడుల్లో నిజంగా సామాన్య పౌరులే మరణిస్తే.. మరి ఈ ఫొటోలో ఉన్నదేమిటి? సామాన్యుల మృతదేహాలను శవపేటికల్లో పెట్టి.. వాటిపై పాకిస్తాన్ జాతీయ జెండాలు కప్పి, అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారా?'అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. తమ దాడుల్లో చనిపోయినవాళ్లంతా ఉగ్రవాదులేనని స్పష్టంచేశారు. 'ఉగ్రవాదంతో మలినమైన చేతులను కడుక్కొనేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్‌లో ఉగ్రవాదులే లేరని ఆ దేశ సమాచార శాఖ మంత్రి ఓ టీవీ చర్చలో ప్రకటించారు. కానీ, ఆ చర్చలోనే ఆయన తన ప్రకటనకు గట్టి సవాలు ఎదుర్కొన్నారు. ఉగ్రవాదానికి పాకిస్తాన్ కేంద్ర స్థానమని అనేక సందర్భాల్లో నిరూపణ అయ్యింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు భారత్‌తోపాటు అనేక దేశాల వద్ద ఉన్నాయి'అని మిస్రీ పేర్కొన్నారు.

## గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై భారత్ చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లు ఇవే!

(లోకల్ గైడ్):జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతూనే ఉంది. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధి చెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గామ్‌లోనూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రకాల్పులకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై మనం చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిద్దాం..

1. ఆపరేషన్ రిడిల్ (1965 ఇండో-పాక్ యుద్ధం)

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో 1965లో ఆపరేషన్ జిబ్రాల్టర్ అండ్ గ్రాండ్ స్లామ్ అనే కోడ్‌తో పాకిస్తాన్ ప్రారంభించిన దాడికి భారత సైన్యం ప్రతిస్పందనగా ఆపరేషన్ రిడిల్ చేపట్టింది. పాకిస్తాన్ నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)ని ఉల్లంఘించి జమ్మూ కశ్మీర్‌లోకి ప్రవేశించడంతో, భారతదేశం సెప్టెంబర్ 6, 1965న పాకిస్తాన్‌లోని లాహోర్‌తో పాటు కసూర్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ పాకిస్తాన్ వ్యూహంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది.

2. ఆపరేషన్ అబ్లేజ్ (1965 ఇండో-పాక్ యుద్ధం)

ఆపరేషన్ అబ్లేజ్ కూడా 1965 ఇండో-పాక్ యుద్ధం సందర్భంలోనే జరిగింది. పశ్చిమ సరిహద్దుల్లో రక్షణాత్మక వ్యూహంగా ప్రారంభించిన ఆపరేషన్ అబ్లేజ్, భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుల్లో, ముఖ్యంగా రాన్ ఆఫ్ కచ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఘర్షణల తర్వాత ఏప్రిల్ 1965లో భారత సైన్యం మొదటిసారి సమీకరణ ప్రణాళిక చేపట్టింది. ఇది వెంటనే ప్రత్యక్ష యుద్ధానికి దారితీయకపోయినా, భారతదేశ సంసిద్ధతను ప్రదర్శించింది. 1965 ఆగస్టులో పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమయ్యే ముందు ఈ ఆపరేషన్ సైనిక సంసిద్ధతను పెంచడానికి వేదిక అయింది. ఆపరేషన్ రిడిల్, ఆపరేషన్ అబ్లేజ్ ఈ రెండు ఆపరేషన్లు పాకిస్తాన్‌ను సమర్థవంతంగా వెనక్కి నెట్టడంతో పాటు సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం వహించిన తాష్కెంట్ ఒప్పందానికి దారితీశాయి.

3. ఆపరేషన్ కాక్టస్ లిల్లీ (1971 ఇండో-పాక్ యుద్ధం)

ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ఈ ఆపరేషన్‌ని ది మేఘనా హెలి బ్రిడ్జ్ లేదా ది క్రాసింగ్ ఆఫ్ ది మేఘనా అని కూడా పిలుస్తారు. ఇది డిసెంబర్ 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో నిర్వహించిన వైమానిక దాడి ఆపరేషన్. మేఘనా నదిని దాటడానికి, అషుగంజ్ భైరబ్ బజార్ దగ్గర పాకిస్తాన్ బలమైన కోటను దాటుకుని ఢాకాకు చేరుకోవడానికి భారత సైన్యం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ కాక్టస్ లిల్లీ నిర్వహించాయి.



4. ఆపరేషన్స్ ట్రైడెంట్ %ఆ% పైథాన్

ఆపరేషన్స్ ట్రైడెంట్ %ఆ% పైథాన్ ఈ రెండు ఆపరేషన్స్ 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాకిస్తాన్ ఓడరేవు నగరం కరాచీపై భారత నావికాదళం ప్రారంభించిన దాడి కార్యకలాపాలు. తూర్పు పాకిస్తాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్తాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా రంగంలోకి దిగిన భారత్ నౌకాదళం క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఈ యుద్ధంలో భారత్ నౌకాదళ ఆధిపత్యం కనబరిచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఈ యుద్ధం ముగిసింది.

6. ఆపరేషన్ మేఘదూత్ (సియాచిన్ సంఘర్షణ)

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘదూత్'ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిడ్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

7. ఆపరేషన్ విజయ్ (1999 కార్గిల్ వివాదం)

జమ్ము కశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్ సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

8. ఆపరేషన్ సఫేద్ సాగర్ (1999 కార్గిల్ వివాదం)

ఆపరేషన్ సఫేద్ సాగర్ అనేది 1999 కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం పాత్రకు కోడ్‌నేమ్. నియంత్రణ రేఖ వెంబడి కార్గిల్ సెక్టార్‌లోని భారత స్థానాల నుండి పాకిస్తాన్ దళాలను తరిమికొట్టడానికి ఈ ఆపరేషన్‌లో వరుస వైమానిక దాడులు నిర్వహించారు. 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధం తర్వాత ఈ ప్రాంతంలో వైమానిక శక్తిని పెద్ద ఎత్తున ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఫలితంగా కార్గిల్‌లో అన్ని వ్యూహాత్మక స్థావరాలను భారతదేశం విజయవంతంగా తిరిగి పొందింది.

5. అనామక ఆపరేషన్ (2016 సర్జికల్ స్ట్రైక్స్)

2016 సెప్టెంబర్‌లో జమ్ము కశ్మీర్ ఉరీలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీఓకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

9. ఆపరేషన్ బందర్ (2019 బాలాకోట్ వైమానిక దాడులు)

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరాలపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

10. ఆపరేషన్ సింధూర్ (2025 పహల్గామ్ దాడికి ప్రతీకారం)

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు. కన్నవారు, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్.. పాకిస్తాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

**కౌన్సిలర్ నందిమల్ల శారద తో అందజేత**



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్ : 22వ వార్డ్ గణేష్ నగర్ నందు గుంటి.శ్రీనివాసులు(మేస్త్రీ) అనారోగ్యంతో మరణించిన విషయం మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద,రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన రావుల 5000రూపాయల ఆర్థిక సహాయం మృతుని భార్య లలితకు శారద ద్వారా అందించారు. 22వార్డ్ ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణకు అర్హులైన అభ్యర్థులు మే 17 లోపు మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ జిల్లా: లోకల్ గైడ్: భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి (భూ హక్కుల రికార్డు) చట్టం-2025 ను ఏప్రిల్ 14న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటర్ లో గణితం (60 శాతం మార్కులు) నుంచి బీటెక్ సివిల్ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు మే 17 వరకు మీ- సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. రెవెన్యూ పరిపాలనకు, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహాయంగా, రాష్ట్రంలోని దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోందని, లైసెన్సుడు సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) దరఖాస్తులను ఆహ్వానించిందని, రాష్ట్రంలోని అన్ని మీసేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మీసేవా కేంద్రాల్లోనే ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితంతో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మే 26 నుండి జులై 26 వరకు 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని, ఇందుకు ఓసీ అభ్యర్థులు రూ.10 వేలు, బీసీ అభ్యర్థులు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్య ర్థులు రూ.2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మిస్ వరల్డ్ ప్రారంభ కార్యక్రమానికి సిద్ధమైన పోటీదారులు

**గచ్చిబౌలిలో అలరించిన కంటెస్టెంట్స్ రిహార్సల్స్**



హైదరాబాద్,(లోకల్ గైడ్) మే 9: గచ్చిబౌలి స్టేడియంలో మే 10న జరగనున్న మిస్ వరల్డ్ - 2025 ప్రారంభ కార్యక్రమానికి పోటీదారులు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో గ జరిగిన రిహార్సల్స్ ఉత్సాహంగా కొనసాగాయి. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న వివిధ దేశాల పోటీదారులు స్టేజ్‌పై తమ నడకలతో, నవ్వులతో, ఆకర్షణీయ కాస్ట్యూమ్స్‌తో అందంగా కనిపించారు. వారి ప్రతిభకు తగిన కార్యక్రమాలను ఎంపిక చేసుకొని ప్రాక్టీస్ చేశారు. సమయాను కూలంగా స్టేజ్ ఎంట్రీలు, గ్రూప్ మూవ్‌మెంట్స్, లైటింగ్, మ్యూజిక్ సెట్ అప్ తదితర అంశాలను నిర్వాహకులు





పరిశీలించారు. ప్రధాన కార్యక్రమానికి ముందస్తుగా ప్రతి అంశాన్ని శ్రద్ధగా పరిశీలిస్తూ రిహార్సల్స్ పూర్తిచేశారు. ఈ ప్రారంభ వేడుకలో భారతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక మేలవింపుగా కార్యక్రమం ఆకట్టుకునేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వీవీఐపీ బ్లాకులు, మీడియా గ్యాలరీ, భద్రత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. భద్రతను పటిష్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

## తలదాచుకున్న పాకిస్తాన్ ప్రధాని



హైదరాబాద్ (లోకల్ గైడ్)మే 9: పాకిస్తాన్ దాడులతో భారత్ ప్రతి దాడులకు దిగింది. పాక్ లోకి చొచ్చుకెళ్లి మరీ భీకర దాడులు చేస్తోంది. ఇస్లామాబాద్ లో పాకిస్తాన్ ప్రధాని షెహబాబ్ షరీఫ్ ఇంటి దగ్గర బాంబు పేలుడు సంభవించినట్లు సమాచారం. పాక్ ప్రధాని ఇంటి దగ్గర డ్రోన్లతో భారత్ దాడి చేసింది. వెంటనే అలర్ట్ అయిన పాక్ ఆర్మీ.. భద్రత నడుమ ప్రధాని షరీఫ్ ని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అటు బాంబుల మోతతో పాకిస్తాన్ దద్దరిల్లుతోంది. పాక్ ప్రధాన నగరాలను భారత్ టార్గెట్ చేసింది. కరాచీ, ఇస్లామాబాద్, లాహోర్, సియాల్ కోట్, బహవల్ పూర్, పెషావర్ లో డ్రోన్లతో బాంబుల వర్షం కురిపిస్తోంది భారత్. ఇండియన్ నేవీ దెబ్బకు పాక్ ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. పాకిస్తాన్ బరి తెగించింది. ఓవైపు సరిహద్దు గ్రామాల్లో కాల్పులు జరుపుతున్న పాక్.. అనూహ్యంగా గురువారం రాత్రి భారత్ పై దాడులకు తెగబడింది. జమ్మూలోని ఎయిర్ పోర్ట్ సహా అనేక ప్రదేశాలపై మిస్సైల్స్, డ్రోన్లతో దాడి చేసింది. గురువారం రాత్రి అంతర్జాతీయ సరిహద్దు మీదుగా జమ్మూపై రాకెట్లు ప్రయోగించింది. వెంటనే భారత ఆర్మీ అలర్ట్ అయ్యింది. ప్రతిస్పందనగా భారత ఫైటర్ జెట్లు దూసు కెళ్లాయి. భారత్ తన వైమా నిక రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేసింది. ఇది వచ్చే రాకెట్లను విజయ వంతంగా అడ్డుకుంది. పాక్ డ్రోన్లు, జెట్లు, మిస్సైల్స్ ను భారత్ కూల్చేసింది. గురువారం సాయంత్రం జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, పూంచ్, సాంబా, ఉరి జిల్లాల్లో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ దళాలు కవ్వింపు చర్యలకు దిగా యి.జమ్మూ కాశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్ సైనిక స్థావరాలను పాక్ లక్ష్యంగా చేసుకుంది. క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. అయితే భారత్ పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. పాక్ మిస్సై ల్స్, డ్రోన్లను కూల్చేసిం ది.పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర వాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన 48 గంటలలోపు పాకిస్తాన్ భారత్ పై దాడులకు దిగింది.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులకు రేజెర్లలో ఘన స్వాగతం



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 9: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ (బీఆర్ఎస్) ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఖమ్మం జిల్లా రేజెర్ల (అంజనాపురం)లో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే, సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.తల్లాడ మండలం కొత్త మిట్టపల్లిలో మాజీ ఎంపీపీ,డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను శుక్రవారం ఉదయం కేటీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా రేజెర్లకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్,కందాళ ఉపేందర్ రెడ్డి,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, నాయకులు ఆర్జేసీ కృష్ణ,దిండిగాల రాజేందర్, మహేష్,ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి,బచ్చు విజయ్ కుమార్,దుగ్గిదేవర వెంకటలాల్ తదితర ప్రముఖులు హెలిప్యాడ్ వద్ద కేటీఆర్ కు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.స్వర్గీయ శేషగిరిరావు విగ్రహావిష్కరణ,ఆ తర్వాత జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు గాను హెలికాప్టర్ లో కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు విచ్చేశారు.పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ రాక సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ రేజెర్ల నుంచి కొత్త మిట్టపల్లి వరకు గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేటీఆర్ జిందాబాద్"అని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ఊరేగింపు జరిపారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్ ( లోకల్ గైడ్) మే మే9: హైదరాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్



అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫీక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కలిసి పోరాడుదాం

**జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ**



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 9: ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి కలిసి వచ్చే ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలతో ఉమ్మడిగా ఉద్యమం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు గాయంతో బాధపడుతున్న కేఎస్ఆర్ గౌడను ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్, ఆ పార్టీ నేతలు రాజు, తివారీ ఈ రోజు హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో కలిసి పరామర్శించారు. అనంతరం ఆ నాయకులతో కేఎస్ఆర్ గౌడ అనేక ప్రజా సమస్యలపై చర్చించారు. మొదట ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యాచరణ చేపడదామని, ఎన్నికల ముందు తదుపరి అంశాలు చర్చిద్దామని ఆయన వారికి వివరించారు. తమకు కూడా ఈ ఆలోచన నచ్చిందని ఐపిసి అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. త్వరలో మరోసారి కలిసి ఒక అవగాహనతో ముందుకు పోదామని ఆయన కేఎస్ఆర్ గౌడతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జె థామస్, పార్టీ నాయకులు దామోదర, గోలుకొండ లక్ష్మీ నారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలాల పూడికతీత వేగవంతంగా పూర్తి చేయండి



**మేయర్ గుండు సుధారాణి.**

**బొందివాగు, భద్రకాళి నాలాల్లో డీ-సిల్టింగ్ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో మేయర్ పరిశీలన...**

ఉమ్మడి వరంగల్ బ్యూరో (లోకల్ గైడ్): నాలాల పూడికతీతలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యాజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలా లో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ గ్రేటర్ వరంగల్ నగరం ముంపు నివారణలో భాగంగా నగరంలోని భద్రకాళి, బొందివాగు, నయింనగర్, దర్గా కాజిపేట, శాకరాశికుంట, చిన్నవడ్డేపల్లి, శివనగర్, వరంగల్ 12 మోరీల నుండి అలంకార్ బ్రిడ్జి వరకు నాలల పూడికతీత, నంది హిల్స్ నుండి జూ పార్క్ వరకు గల నాల, తిరుమల జంక్షన్ నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు, అమరావతి బ్రిడ్జి నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు కచ్చనాల పూడికతీత, ప్రెసిడెంట్ స్కూల్ నుండి నయీమ్ నగర్ బ్రిడ్జి వరకు, ఎస్టీ హాస్టల్ నుండి పోస్టల్ కాలనీ మస్జిద్ వరకు, వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ నుండి చైతన్యపురి ప్రధాన రోడ్డు వరకు, దర్గా రైల్వే గేట్ నుండి సేంట్ గ్యాబ్రియల్ స్కూల్ వరకు గల నాలాలు, కచ్చనాల బాక్స్ డ్రెయిన్స్, నాలలతో పాటు అంతర్గత నాలల పూడికతీత సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తి స్థాయిలో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్. ఏఈలు ముజమ్మిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డికి ఫిర్యాదు**



మిడ్జిల్ మే 9:(లోకల్ గైడ్): తాటి, ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని తెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగోముల గ్రామనికి చెందిన కోదండం గౌడ్ రాజేందర్ లు జడ్చర్ల సిఐ విప్లవ రెడ్డికి శుక్రవారం పిర్యాదు చేశారు ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని తెబ్బతీసిన కుపిరెడ్డి నరసింహారెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు సీఐ విప్లవ రెడ్డిని కోరారు గ్రామానికి చెందిన కుపిరెడ్డి నరసింహారెడ్డి కొంతమంది వ్యక్తులు రాత్రికి రాత్రే ఎక్స్‌కవేటర్ సాయంతో సుమారు 10ఈత చెట్లను అకారణంగా తొలగించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఇది అదునుగా భావించి ఇంకొకరు కూడా ఈత చెట్లను పీకేసి అవకాశాలుంటాయని వారు తెలిపారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకొని గౌడ కులస్తులకు న్యాయం చేయాలని వారు సిఐని కోరారు.

## ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



ఖమ్మం: లోకల్ గైడ్: ఫాసిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఫాసిజం సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. హిట్లర్ ఫాసిజాన్ని 1945 మే 9 సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం ఓడించింది అని అన్నారు. ఫాసిజం మానవాళికి అత్యంత ప్రమాదకరం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పూర్తి చేయకుండానే ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో గోదావరి జలాలు అందించామని మంత్రులు ప్రచారం చేస్తున్నారని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు మరో 19 వేల కోట్ల రూపాయల మేరకు అవసరం అని ప్రభుత్వం ప్రకటించి బడ్జెట్లో కేవలం ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. ఖమ్మం జిల్లాలో రుణమాఫీ నలభై శాతం రైతులకు చేయలేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యం, పండ్ల తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించాలని కోరారు. మే 19న దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 'భూభారతి' దరఖాస్తులపై సమగ్ర విచారణ జరపాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



నిజామాబాద్,లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపదికన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. శుక్రవారం ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు మెండోరా మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల సందర్భంగా 706 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తుల్లో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అందులోనూ పైలెట్ ప్రాతిపదికన నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కావడం వల్ల అందరి దృష్టి కేంద్రీకృతం అయి ఉంటుందని, ఏ చిన్న అవకతవకలకు తావు కల్పించినా ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. కావాలని తప్పిదాలకు తావు కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలి కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, సాధారణ విచారణలు మాత్రమే జరపాలని, హైకోర్టులో స్టే తొలగిన మీదట, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ఈ నెల 12 నుండి దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియలు చేపట్టి, వారం రోజుల్లో పూర్తి చేయాలని, ఈ నెల 20 వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని దరఖాస్తుల విచారణ పూర్తి కావాలని రెవెన్యూ బృందాలకు గడువు విధించారు. క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావులేకుండా ఇతర మండలాల సర్వేయర్ల కూడా పైలెట్ మండలానికి కేటాయిస్తామని, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన, విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**-మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.**



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్: శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ లే అవుట్ ఆమోదం పొంది ఫైనల్ లే అవుట్ ఆమోదం కొరకు వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించారు. లే అవుట్ లలో నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించిన (2) లేఅవుట్లను కమిటీ షరతులతో కూడిన ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న వాటిని కమిటీ పక్కకు పెట్టడం జరిగింది. ఈరోజు కమిటీ ముందుకు మొత్తం (7) లేఅవుట్లు కమిటీ ముందుకు వచ్చాయి. నిబంధనల ప్రకారం అన్ని మౌలిక వసతులు ఉంటేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని తెలిపారు. లే అవుట్ ఆన్లైన్ లో దరఖాస్తు కాగానే సంబంధిత రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు చెక్ లిస్ట్ ఉంటుందని, చెక్ లిస్ట్ ప్రకారం చూసుకొని అన్ని నిబంధనలు సరిగ్గా ఉంటే జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డి. ఈ ఆర్ అండ్ బి,మున్సిపల్ కమిషనర్లు, టి. పి. ఒ లు, లే అవుట్ యజమానులు, ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.**



గోపాల్ పేట్ మండల లోకల్ గైడ్: వనపర్తి శుక్రవారం గోపాల్ పేట్ మండలంలోని ఎదుట్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను సూచించారు. రెవెన్యూ సదస్సులో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, భూ సమస్యలు ఉన్నవారు తగిన ఆధారాలు తీసుకువస్తే సహాయక కేంద్రంలో నమూనా ప్రొఫార్మా లో దరఖాస్తు పూరించి ఇస్తారని చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యల పట్ల ఆందోళన పడాల్సిన అవసరం లేదని, భూ భారతి ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీస్ లు జారీ చెయ్యాలని సూచించారు. ఎదుట్ల గ్రామంలో శుక్రవారం 28 దరఖాస్తులు వచ్చాయి. పైలెట్ ప్రాజెక్టుగా గోపాల్ పేట్ మండలాన్ని ఎంపిక చేసుకుని రెవెన్యూ మే ,5వ తేది నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా నేటి వరకు 322 దరఖాస్తులు రావడం వచ్చాయి. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్ పేట్ తహసిల్దార్ పాండు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అన్ని మండలలో జూన్ 2 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యే

**-అవకాశం ఉందని తహశీల్దార్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.**

వనపర్తి లోకల్ గైడ్: శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో సమీక్ష స్మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మే 5 నుండి పైలెట్ ప్రాజెక్టుగా గోపాల్ పేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందువల్ల రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఎంపిక చేసుకోవడం, రెవిన్యూ సదస్సుకు తీసుకువెళ్లాల్సిన రికార్డులు అన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని, ఆర్డీఓ లాగిన్ నుండి కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సిందిగా ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించే నాటికి ధరణి లాగిన్ లో పెండింగ ఉంచుకోవద్దని సూచించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలు, ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు భూ భారతి ద్వారా ఎలా పరిష్కరించవచ్చు, అందుకు గల భూ భారతిలో చట్టంలో ఉన్న నిబంధనల పై తహశీల్దార్లకు ఒక్కో అంశం వారిగా అవగాహన కల్పించారు. అదేవిధంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన గోపాల్ పేట రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కారానికి ఉన్న అవకాశాలు, ఎదురైన సమస్యల పై తహసిల్దార్ పాండు ద్వారా తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అందుబాటులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రతి సమస్యకూ పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే**

**నాయకుడు ప్రజల మధ్య ఉండాలన్న భావనకు జీవం పోస్తున్న శంకర్**



లోకల్ గైడ్ తెలంగాణ: షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండే ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ అభివృద్ధి పరంగా మంచి పేరు తెచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా ముఖాముఖి సమావేశమవుతూ, వారి సమస్యలను సవినయంగా విని, పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ప్రజా ప్రతినిధులు ప్రాంతానికి దూరంగా ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉండరని పలువురు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రం రోజువారీగా క్యాంపు కార్యాలయంలో గడిపే సమయాన్ని పెంచడంతో ప్రజలకు తక్షణ సేవలు అందుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు సమస్యలపై అధికారులను వెంటనే పిలిపించి నిర్ణయాలు తీసుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతర సమీక్ష చేయడం, ప్రజల అభిప్రాయాలను ప్రాధాన్యంగా పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాల్లో ఆయన శ్రద్ధ వహిస్తున్నారు. విద్య, వైద్య, రహదారులు,

## పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే హేయ చర్యలు జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని తుంచే ప్రయత్నమే

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




కొత్తగూడెం:( లోకల్ గైడ్ ) ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఇటీవల జరిగిన హింసాత్మక దాడిని తీవ్రంగా ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున పాల్గొన యెర్రా కామేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారంగా నిలిచే నాలుగు స్తంభాల్లో పత్రికా రంగం ఒకటని జర్నలిస్టులు అనేవారు కేవలం వార్తలు రాయడమే కాదు వారు సామాజిక మార్పుకు మార్గదర్శకులు చీకటిలో వెలుగులూరే దీపస్తంభాలు.వారు ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధులు.అలాంటి జర్నలిస్టులపై దాడి జరగడం అనేది ఒక వ్యక్తిపై దాడి కాదు ౹ అది మాటల స్వేచ్ఛపై దాడి,నిజం తెలిపోవడానికి చేసే ప్రయత్నాలపై దాడి,ప్రజాస్వామ్య భవితవ్యంపై దాడని ఇలాంటి దాడులు దేశంలోని విలువలపై దాడిగా భావించాలని ప్రజల సమస్యలు ప్రభుత్వ వైఖరులపై ప్రశ్నలు వేయడం జర్నలిస్టుల బాధ్యత.అలాంటి గొప్ప సేవ చేసే వారి పట్ల జాగ్రత్త లేకపోతే సమాజం చీకట్లోకి జారిపోతుంది.ధైర్యంగా నిజాన్ని వెలుగులోకి తెస్తున్న పత్రికా వేత్తల్ని భయపెట్టే ప్రయత్నాలు ఎప్పుడూ విఫలమవుతాయి.జేబీపీ పార్టీ తరపున జర్నలిస్టుల ఈ న్యాయ పోరాటానికి మేము అండగా నిలుస్తున్నామని పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడే ప్రతి పత్రికా ఉద్యోగికి మా సంఘీభావం.ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలి ఇటువంటి ఘటనలపై విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఊహించడానికి ఆలోచించడానికి,వ్యక్తీకరించడానికి హక్కు కలిగి ఉన్నట్లే జర్నలిస్టులకు కూడా ప్రశ్నించే హక్కు ఉందని పత్రికా రంగాన్ని రక్షించుకోవడం జర్నలిస్టులకు అండగా నిలవడం అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో మన అందరి సమిష్టి బాధ్యత అని,జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజల హక్కుల కోసం పత్రికా స్వేచ్ఛ కోసం న్యాయ పరిరక్షణ కోసం మా గళం ఎప్పుడూ మార్మోగుతూనే ఉంటుందని తెలిపారు.

# జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

**ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్‌లు**

**- సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్‌లు**




ఖమ్మం: లోకల్ గైడ్ : జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్‌లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్‌లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.

జర్నలిజంపై ముప్పేటదాడి..

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్‌లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్ట్‌లను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్ట్‌లపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, ముత్యాల కోటేశ్వరావు, గిరి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు**

**-టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**



ఖమ్మం: లోకల్ గైడ్‌బీ జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.



## కొలతలు లేకుండా ఉపాధి కార్మికులకు రోజుకి 600 ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని డిమాండ్



కొత్తగూడెం (లోకల్ గైడ్) ప్రతినిధి: బూర్గంపాడు మండలం పినపాక పట్టి నగర్ ఉపాధి కార్మికులు ఉప్పుసాక గ్రామాన్ని దాటి టేకుల చెరువు చెలల్లో పోయే రోడ్డుని పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శించిన వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం ఉపాధి కార్మికులకి కనీసం వేతనం 307 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం అధికారులు చెప్పారు కానీ ఉపాధి కార్మికులకు రోజు కూలి 100 నుండి 150 మట్టికి పడుతున్నాయని పినపాక పట్టి నగర్ ఉపాధి కార్మికులకు ఆటో చార్జీ 60 రూపాయలు పోతే మిగిలేది 40 నుండి 90 వరకు కూలి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాన్ని అధికారులను కోరేది ఏందంటే పెరుగుతున్న నిత్యవసర సరుకులకి అనుకూలంగా ప్రభుత్వం నిర్మించిన రేటు అన్న ఉపాధి కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ అంతేకాకుండా మే 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఉపాధి పనిని కాపాడుకోవాలని ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్ల్ గా మార్చి కార్మికుల్ని బానిసలుగా చేయాలని చూస్తున్నా మోడీ ప్రభుత్వం అందుకే దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరవాలని కార్మిక చట్టాలని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇంకా ఉధృతంగా కార్మికులు వీధుల్లోకి భార్య పిల్లలతో వచ్చే పరిస్థితి ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాం, ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, కొట్టే ప్రభాకర్ బప్పని రవి కుర్స తిరుపతయ్య ఊలోజూ సుమలత తలారి మంజుల తలారి రాణి మసరకట్ల రాణి తదితరులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి




గద్వాల, లోకల్ గైడ్ : జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు, కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజి విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయం వృథా కాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వి.హెచ్ పూజిత, ఏ.పి.పి సంజన, డీఎస్పీ మొగులయ్య, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి అర్జీలను పరిశీలించాలి



కామారెడ్డి,లోకల్ గైడ్ : భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అర్జీలను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో రెవిన్యూ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. గత నెల 17 నుండి 30 వరకు లింగంపేట్ మండలంలో భూ భారతి చట్టం ప్రకారం 23 రెవిన్యూ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూములకు సంబంధించిన అర్జీలను స్వీర్ణించారని ,అట్టి చట్టం ప్రకారం 4225 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి 9 టీమ్ లను ఏర్పాటు చేసి, దరఖాస్తుల ప్రకారం భూములను పరిశీలించడం జరుగుచున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 1443 దరఖాస్తులకు సంబంధించిన క్షేత్ర పర్యటన చేసి భూములను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మిగతా దరఖాస్తు లకు సంబంధించిన వాటిని త్వరగా పరిశీలించాలని అన్నారు. అటవీ క్షేత్రాల్లోనూ భూముల ను జాయింట్ సర్వే చేయాలనీ సూచించారు. దీర్ఘకాలిక పెండింగు దరఖాస్తులను కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు శ్రీనివాస్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్లు, రెవిన్యూ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రభుత్వరంగ మరియు ప్రైవేట్ పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలి



కొత్తగూడెం: (లోకల్ గైడ్) ప్రతినిధి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో ఈ రోజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు మరియు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటిసీ, %ఖూూ దీూా% మరియు %చీూవాూ% లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు మరియు సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు వారి కుటుంబాలకు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు.తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పరిశ్రమల కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.నిషేదిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు.అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్ మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస సీఐలు వెంకటేశ్వర్లు అశోక్ రెడ్డి ఐటిసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ కేటీపీస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ %దీూా% అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- ప్రభుత్వ హాస్పిటల్లో లైసెన్స్ రెన్యువల్ కానీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్**

**- అపోల, చంద్రశేఖర్ హాస్పటల్ లోని మెడికల్ షాపులకు షోకాజు నోటీసులు జారీ**



వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర డ్రగ్ ఇన్స్పెక్టర్ జై కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అపోలో మెడికల్ షాప్, చంద్రశేఖర్ ఆస్పటల్ లోని మెడికల్ షాప్ కి షోకాస్ నోటీసులు జారీ చేశారు. అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తనిఖీలు నిర్వహించి హాస్పిటల్లోని బ్లడ్ బ్యాంకులో నిరుపయోగంగా ఉన్న స్టోరేజ్ ఫ్రీజర్, లైసెన్స్ రెన్యువల్ కాకుండా బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నడిపిస్తుండడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాస్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ జై కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంబంధిత పత్రాలు లేకుండా షెడ్యూల్ ఔషధాలు ( మెడికల్ షాప్ యజమానులు ) విక్రయిస్తే డ్రగ్ %c% కాస్మోటిక్స్ యాక్ట్ 1940 రూల్స్ 1945 ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకొని షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ): భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామాల్లో శుక్రవారం రోజున నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నమోదు చేయడం, సాదాబైనామా కేసు లు, పెండింగ్ మ్యుటేషన్లు, పార్ట్ -బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుని ఎంపికకై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను పరిశీలించి నిబంధనల మేరకు అత్యంత నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ సాగర్, రెవిన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శి మురళీకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

గద్వాల, లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అందించే పురస్కారాలకు చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి ఇక్కత్, డబుల్ ఇక్కత్, జకార్డ్, జనరల్ వెరైటీస్, నారాయణపేట, గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని పెర్కొన్నారు. వీవింగ్ కేటగిరీలో 2024 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు రూ.25 వేల నగదు పురస్కారం, ప్రశంసా పత్రము, మెమెంటోతో పాటుగా శాలువాతో సత్కారం మొదలగునవి బహుకరించబడుతాయని తెలిపారు. డిజైనింగ్ కేటగిరీలో 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే కళాకారులు తాము తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్ గా గద్వాలలోని ఐడి ఓసి లో ఉన్న తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. నమూనాగా పంపే వస్త్రం అమ్మకం చేయరాదని, తయారు చేసిన వస్త్రము, డిజైన్ తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, మే 15లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగిపంపించనున్నట్లు వివరించారు.

## సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై
## ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా
## ఏపీ పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



జనగామ లోకల్ గైడ్: జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జనగామ జర్నలిస్టు సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాన్ని తెలియజేశాయి పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా ధనుంజయ రెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసే నాటికి ఏపీ పోలీసుల తీరును ప్రతి ఒక్క జర్నలిస్టు తీవ్రంగా ఖండించారు. ఏపీ ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తెలుగు తెలుగు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు వాస్తవాలు వెలికి తీసి పత్రికలలో రాస్తే ఏపీ ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులు పెట్టి వేధించటం మానుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ఇర్రి మల్లారెడ్డి, సురిగల బిక్షపతి , శ్రీ భాష్యం శేషాద్రి, హింగే మాధవరావు, భాస్కర్, బిట్ల మధు, బండి శ్రీనివాస్, ఉల్లెంగల మనీ గోవర్ధనం వేణుగోపాల్, కామెడీ ఉపేందర్, చౌదరిపల్లి ఉపేందర్, యూసఫ్, పన్నీరు భానుచందర్, శశిధర్, ఆశిష్ ఉపేందర్, మణికుమార్, బజాజ్, క్రాంతి, హరీష్, వినయ్, శివశంకర్, సాగర్, కిరణ్,నవీన్ ఓంకార్, కరుణాకర్ తదితరులు పాల్గోన్నారు.

## తెలుగు భాషకు పట్టాభిషేకం సదస్సులో జనగామ జిల్లా కవుల ప్రతిభ





జనగామ. లోకల్ గైడ్: తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా తెలుగు భాషకు పట్టాభిషేకం భాషా సదస్సు, కవి సమ్మేళనంలో జనగామ జిల్లా కవులు కవితగానం తో పాటు ఒక ఆవృత్తంకు అధ్యక్షత వహించి తమ ప్రతిభా పాటవాలు కనబరచి ఘన సన్మానం పొందారు. శుక్రవారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఆచార్య బిరుదురాజు రామరాజు ప్రాంగణంలో జరిగిన కవి సమ్మేళనంలో జనగామ జిల్లా ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్ కవితా గానం చేశారు.అలాగే ప్రముఖ వ్యాఖ్యాత, అధ్యాపకులు డాక్టర్ వేముల సదానందం ఒక ఆవృత్తం కు అధ్యక్షత వహించి సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడేసాబ్, సమన్వయ కర్త డాక్టర్ వి.జయప్రకాశ్ సమక్షంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా నుండి లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందంతో పాటు అంకాల సోమయ్య, మసురం రాజేంద్ర ప్రసాద్, మాన్యపు భుజేందర్ పాల్గొని కవితా గానం చేశారు. ఈ నేపథ్యంలో పాల్గొన్న కవులకు జనగామ జిల్లా కళా,సాహితి సంస్థల బాధ్యులు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



లోకల్ గైడ్ దోమ: దోమ మండల కేంద్రంలో శ్రీ గణేష్ గార్డెన్ లో దాదాపూర్ కి చెందిన శివకుమార్ వివాహ వేడుకల్లో, హైనాపూర్, బడెంపల్లి గ్రామాల్లో జరిగిన పలు వివాహాలకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, బడెంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రుక్మయ్య, గురుచరన్, సంతోష్ తదతరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### -సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్.



లోకల్ గైడ్/తాండూర్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు వ్యతిరేఖ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని సీఐటియు వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కె .శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో కార్మికులు అందరు కలసి సమ్మె నోటీస్ అందజేశారు.కాగా కార్మికులు అందరు హాజరై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ, సమ్మె పోస్టర్ విడుదల చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇరవై



తొమ్మిది కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది 1991 తర్వాత దేశంలో అమలు జరిగిన నూతన ఆర్థిక విధానాలు.. 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవతంగా అమలు చేస్తున్నారు. పెట్టుబడిదారులు కాంట్రాక్టుల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా చేసేందుకే ఈ నాలుగో లేబర్ కోడ్ లను తెచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్ లు 1 పారిశ్రామిక సంబంధాల కోడ్ సామాజిక భద్రత కోడ్ 3 వేతనాల కోడ్. 4 వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం వర్కింగ్ కండిషన్స్ కోడ్ లను గా ఏర్పాటు చేసి అమలు చేయడానికి పూనుకుంటుంది. ఈ కోడ్ లు గనక అమలయితే కనీస వేతనాలు హక్కుగాని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు గాని సమ్మె చేసే హక్కు గాని బేరసారాల హక్కు గాని కోల్పోయే పరిస్థితి ఉంది.ప్రస్తుతం ఉన్నటువంటి ఎనిమిది గంటల పని విధానం 12 గంటలకు పనులు చేయాలని నిబంధనలను తీసుకొస్తుంది. సంఘాలు పెట్టుకునే హక్కును కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉంది.యాజమాన్యాలు చెప్పింది వినాలని ఏమీ అడగకూడదని బానిసలుగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోతున్నది కార్మిక వర్గం అంతా గ్రామ పంచాయతీ కార్మికులు అంగన్వాడిటీచర్స్,ఆశ కార్యకర్తలు,ఉపాధి హామీ పథకం కూలీలు,ఐకెపి సిఏలు,ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ వ్యవసాయ కార్మికులు హమాలి కార్మికులు,ఆటో కార్మికులు వివిధ షాపులలో పనిచేస్తున్న కార్మికులు గుమస్తాలు భవన నిర్మాణ కార్మికులు అసంఘటిత కార్మికులందరూ రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఉంది. తక్షణమే కార్మిక వర్గం అంతా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె రైతు సంఘం సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని మండల కేంద్రంలో జరిగే ర్యాలీలో పాల్గొని గ్రామీణ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలము అధ్యక్షులు అంబరప్ప, కార్మికులు సంగప్పయాదప్ప, రస్సమ్మ, వెంకటమ్మ, నర్సిములు తదితరులు పాల్గోన్నారు.

## నిజాయితీని చాటుకున్న పారిశుద్ధ్య కార్మికుడు

**కిష్టయ్య నిజాయితీని అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య**



లోకల్ గైడ్/పరిగి: పరిగిలోని పదో వార్డులో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కిష్టయ్య నిజాయితీని అభినందిస్తూ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య సన్మానించారు. పదవ వార్డులో పారిశుద్ధ్య వాహనంలో శ్రీనివాస కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొరపాటున చెత్తాతోపాటు అర తులం బంగారం కమ్మలు చెత్త వాహనంలో వేసింది. కిష్టయ్యకు కవర్లో బంగారపు కమ్మలు దొరకగా తీసుకెళ్లి శ్రీనివాస్ రెడ్డికి అందజేసి నిజాయితీని చాటుకున్నారు.

## దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు.

**- తర్వాత మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు.**

**- వెరిఫికేషన్ అధికారి ఎంఈఓ నర్సింగ్ రావు వెల్లడి.**



లోకల్ గైడ్/తాండూర్: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి మొదటగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మండల వెరిఫికేషన్ అధికారి ఎంఈఓ నర్సింగ్ రావు స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాస స్థలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దేముల్ మండల వ్యాప్తంగా మొత్తం మొదటి విడతలో 610 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు.దీంట్లో భాగంగా గురువారం మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.కాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబందించి కలెక్టర్ ఆదేశాల మేరకు, లబ్ధిదారుల ఎంపిక...కారు, బిల్డింగ్ , ప్రభుత్వా ఉద్యోగి ఉంటే ఇళ్లకు అనర్హులు అని తేల్చి చెప్పారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా కట్టుకుంటే బిల్లులు రావని స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ శ్రీ కృష్ణయ్య, డిప్యూటీ ఇంజనీర్ కలిముద్దీన్, మండల అభివృద్ధి అధికారి రతన్ సింగ్, ఇండ్ల వెరిఫికేషన్ అధికారి మండల విద్యాధికారి నర్సింగ్ రావు, మండల హౌసింగ్ ఇంజనీర్ రహీం, పంచాయతీ కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకే ఇందిరమ్మ ఇల్లు

**- ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు రాదు.**

**- మండల వెరిఫికేషన్ అధికారి ఏవో పవన్ ప్రీతం వెల్లడి.**



లోకల్ గైడ్/తాండూర్: నిరుపేద కుటుంబాలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ అధికారి ఏవో పవన్ ప్రీతం పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల నివాస స్థలాలకు వెళ్లి, లబ్ధిదారుల ఎంపిక సర్వే నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగం గాని, స్లబ్ ఇళ్లు,కారు, లాంటివి ఉంటే అనర్హులు అని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన ఇళ్లు నిర్మిస్తే బిల్లు రాదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రథన్ సింగ్, పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలయ్యా, పాల్గొన్నారు.

## విజయవంతంగా ముందుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ



నల్లగొండ లోకల్ గైడ్: నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి నాయకత్వంలో పార్టీ జెండా దిమ్మలకు కలర్లు వేసి ఆవిష్కరణ కార్యక్రమాలు,చిట్యాల మండలం పూర్తిచేసుకుని నార్కట్పల్లి మండలంలోని జెండా దిమ్మె పనులను రేపటి నుండి జెండా పనులు రంగులు కార్యక్రమం మొదలవుతుందని ఆయన టిడిపి నకరికల్లు నియోజకవర్గం నాయకులు రుద్ర యాదగిరి వెల్లడించారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలో గ్రామాలలో జండా దిమ్మలను పరిశీలిస్తూ మీడియాతో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉంటాయని శిధులమైపోయినటువంటి జెండా దిమ్మెలకు నూతన రంగులు రూపుదిద్దుకొని గ్రామాలలో నవనాయకత్వం పార్టీ కార్యక్రమాలతోటి నాయకుల మద్దతుతోటి కార్యకర్తల సంపూర్ణమైన మద్దతుతోటి ముందుకెళ్తామని ఆయన అన్నారు నార్కట్పల్లి మండలంలో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నార్కెట్పల్లి మండలం ముఖ్య నాయకుల తోటి సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో పార్లమెంటు మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య మండల పార్టీ మాజీ అధ్యక్షులు బంధార శివ మాజీ కార్యదర్శి ఇంత రాజు ఎస్సీ సెల్ పార్లమెంటు నాయకులు చింత లక్ష్మణ్ సీనియర్ నాయకులు చెన్నారం సత్తయ్య లింగాల నరేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



పెబ్బేరు మండలం లోకల్ గైడ్: పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జోగులాంబ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఇండస్ట్రీస్ లో వ్యవసాయ ఉపకారణమైన వరి కోత యంత్రాలు, రోటవేటర్, కల్టివేటర్, డ్రోన్ పిచికారి యంత్రాలు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాల్ లాంటి అనేక రకాల ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. నంద్యాలకు చెందిన కొండారెడ్డి, గద్వాలకు చెందిన దేవేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ కు చెందిన మహేశ్వర్ రెడ్డి, విజయ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి కలిసి సంయుక్తంగా ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇండస్ట్రీస్లో అన్నదాతలకు కావలసిన అన్ని రకాల యంత్రాలను పనిముట్లను అందుబాటులో ఉంటాయని నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలు ఈ ఇండస్ట్రీషను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యేలు సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకై వస్తున్నాం

వస్తున్నాం వస్తున్నాం...
యువకులం మేము వస్తున్నాం...
ఉగ్రవాదులను అంతం చేయుటకు వస్తున్నాం...
మన భారతదేశాన్ని గెలిపించుటకు...
భరతమాత రక్షణకై వస్తున్నాం...
మా ధ్యేయం,మా లక్ష్యం ఒక్కటే...
ముష్కరులను తరిమికొట్టుటకు...
ఐక్యమత్యంగా కలిసి వస్తున్నాం...
ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తాం...
భగత్ సింగ్ స్ఫూర్తితో భరతమాత రక్షణకై వస్తున్నాం వస్తున్నాం...
మహనీయుల మాటలు గుర్తు చేస్తాం...
ఉగ్రవాదుల ఆటలిక సాగనివ్వం...
భరతమాత కీర్తిని పెంపొందిస్తాం...
ఈ పుణ్యభూమి ఋణం తీర్చుకుంటాం...
భారతావని గెలిపిస్తాం యువశక్తిని చూపిస్తాం...
కనకన మండే నిప్పుల మైతం...
భరతమాత మెడలో హారాలమైతం...
అవసరమైతే ప్రాణాలను సైతం పణంగా పెడతాం...
దేశ భవిష్యత్తును మారుస్తాం...
భారతదేశాన్ని ప్రపంచానికి ఆది గురువుగా నిలుపుతాం...

**వస్తున్నాం వస్తున్నాం వీరులమై వస్తున్నాం**

**భరతమాత రక్షణకై వీరులమై వస్తున్నాం....**

**వి.జానకి రాములు గౌడ్**

## ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాదు ,లోకల్ గైడ్ : కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న ,మధ్య తరహా పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల కోసం అంతర్జాలంలో దరఖాస్తులు చేసుకోవాలని నిజామాబాదు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ , చిన్న ,మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు ఈడీసీ మేనేజర్ - ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, మరిన్ని వివరాల కోసం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. సురేష్ కుమార్, సెల్ నెంబర్ 9640909831 ను సంప్రదించాలని సూచించారు.

## 10వ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుకు సన్మానం

**ఉన్నత చదువులతోనే ఉత్తమ గుర్తింపు, -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,**



పెబ్బేరు లోకల్ గైడ్: ఉన్నతమైన చదువులతోనే విద్యార్థులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన పదవ తరగతి పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలతో సన్మానించారు. పెబ్బేరు మండలంలోని ఎంజెపి ఉన్నత పాఠశాలకు చెందిన అనూషను పెబ్బేర్ మోడల్ స్కూల్ చెందిన ఝాన్సీ రాణిని కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచందర్ ను,రంగాపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.కె రజియా బేగం ను సూగురు ఉన్నత పాఠశాలకు చెందిన ఎం శ్రావణిని పెబ్బేరు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన ఐశ్వర్య ను,పెబ్బేరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్యను అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన హసీమ బేగం ను,యాపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన శివాని ని, పెబ్బేరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి స్వప్నను గుమ్మడం ఉన్నత పాఠశాలకు చెందిన నరేష్ ను వైశాఖ పురం ఉన్నత పాఠశాలకు చెందిన టి మేనక ను,ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన భవిష్యత్తు మార్గాలను ఎంచుకోని పట్టుదలతో సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి,నాయకులు సత్యం, వెంకట రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్,యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన
## దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి లోకల్ గైడ్: వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. పట్టణంలోని ఆర్ జి గార్డెన్స్ లో నిర్వహించిన మొగిలి వెంకటేశ్వర్లు కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన రంగదాస్ కుమార్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చీర్ల పద్మ కీర్తిశేషులు పరుశురాములు కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే కొత్త జంటను ఆశీర్వదించారు. వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామానికి చెందిన బాలస్వామి కుమారుడు సాయిచంద్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ
# ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన.




హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, కాలా ప్రాజెక్ట్ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ లో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరస్వతి పుష్కరాల తరువాత భూసేకరణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. భూసేకరణ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించి పరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణలో భాగంగా రైతులతో అధికారులు మాట్లాడి పరిహారం చెల్లించారు. అదేవిధంగా మామూనూర్ ఎయిర్ పోర్ట్ కనెక్టివిటి రోడ్లకు సంబంధించిన భూసేకరణపై ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ
# భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో పదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత ఉదయం అమ్మవారికి శరభవాహన సేవ సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అనేకమంది గౌడ కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడినది. అనంతరం బలిహరణ జరిపి శరభవాహనసేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా భద్రకాళీ శరణం మమ "శరభ శరభ" అంటూ జరిపిన నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. తర్వాత దాదాపు 3000 మంది భక్తులకు గౌడసంఘం వారి ఆధ్వర్యంలో మహాన్నదానం ఏర్పాటు చేశారు. శుక్రవారం కూడా కావడంతో భక్తులు దేవాలయమునకు పోటెత్తారు. నారీమణులచే కుంకుమార్చన నిర్వహించబడింది. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న బెల్లంపల్లి ఎం.ఎల్.ఏ గడ్డం వినోద్ తదితరులున్నారు. శుక్రవారం రోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మెడికల్ - హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బయ్యగోని కుమారస్వామి గౌడ్, రంగశాయిపేట డివిజన్ కార్పొరేటర్, తెలంగాణా గౌడసంఘం రాష్ట్ర మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలు పోశాల పద్మగౌడ్, మాజీ ఎం.పి.టి.సి దూలం నీరజ రాజేందర్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, కోలా రాజేష్ గౌడ్, శ్యాంగౌడ్ మరియు అనేకమంది గౌడ కులస్తులు పాల్గొన్నారు. మరియు వివిధ జిల్లాల గౌడ సంఘ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వార్డుల్లో పర్యటించిన
## -వనపర్తి టౌన్ ఇన్చార్జ్ బి శ్రీశైలం పర్యవేక్షణలో
## -పట్టణ బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో



వనపర్తి లోకల్ గైడ్: వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో వనపర్తి టౌన్ ఇన్చార్జి బి శ్రీశైలం పర్యవేక్షణలో 4 రోజు 4 వ వార్డు పాత బజార్, కుమ్మరి వీది బాల్ నాగర్ కాలనీలలో నాలుగో వార్డ్ ఇంచార్జ్ సుగురు లక్ష్మి రాములు ఆధ్వర్యంలో పర్యటించారు. ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారాలకై స్థానిక నాయకులకు సూచనలు చేస్తూ పర్యటించారు. పీఎం విశ్వకర్మ ద్వారా కొంతమంది శిక్షణ పూర్తి చేసుకొగ రావలసిన లక్ష రూపాయల లోను ఇవ్వకుండా బ్యాంకర్లు పెండింగ్లో పెట్టారని జిల్లా అధ్యక్షులకు చెప్పారు. దీనికి సంబదిత అధికారులతో మాట్లాడి లోను తొందరగా వచ్చే విదంగా చేస్తామని బిజెపి నాయకులు బరోస ఇచ్చారు. అలాగే కాలనీలో కొన్ని చోట్ల చెత్త కుప్పలను, మురికి కలువలను దోమల బెడద నివారణ మందులను సకాలంలో చెయ్యడం లేదని తెలుసుకున్న బిజెపి నాయకులూ సంబదిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమశ్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆక్కల రామన్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపీనాథ్ యాదవ్ వెంకటేష్ నాయుడు డి సుబ్రహ్మణ్యం బొడ్డుపల్లి కొండన్న మొరార్జీ నాయక్ సూర్యవంశం శీను పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ ఉపేందర్ యాదవ్ శివ గుణగంటి నరేందర్ పవన్ చింటూ పాల్గొన్నారు.

## దేశ రక్షణే ప్రధమ లక్ష్యం - ప్రతి భారతీయుడి కర్తవ్యం

మన పవిత్ర భారతదేశంలో ప్రజలందరూ స్వేచ్ఛగా శాంతియుతంగా జీవితం గడపడానికి ఎంతో మంది వీర సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. మన దేశాన్ని కంటికి విప్ల కాపాడుతూ దేశ ప్రజలకు రక్షణగా ఉంటూ నిత్యం రాత్రి పగలు కఠోరంగా శ్రమిస్తున్న వీర సైనికుల త్యాగ ఫలితం ఎంతో గొప్పది. వారి పోరాటాల ఫలితంగా మనం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నాం. దేశం అంటే కేవలం భూభాగం కాదు ఇది మన సంస్కృతి, మన ప్రజల భవిష్యత్తు, మన అస్థిత్వం. అందుకే, దేశ రక్షణను ప్రధమ కర్తవ్యంగా భావించడం ప్రతి భారతీయుని ధర్మం. దేశ రక్షణ అనేది కేవలం సైనికుల బాధ్యత కాదు. మనదేశంలో జీవిస్తున్న ప్రతి ఒక్కరి బాధ్యత. దేశం పట్ల బాధ్యత ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలి. ఉపాధ్యాయుడు బోధనలతో, శాస్త్రవేత్త పరిశోధనలతో, రైతు పంట పండించి, డాక్టర్ ప్రాణాలు కాపాడుతూ, ప్రతి ఒక్కరు తమ పనిని నిజాయితీగా, శ్రద్ధగా చేయడం ద్వారా దేశాన్ని ముందుకు నడిపించవచ్చు. ఇలా ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని క్రమశిక్షణగా చేయడం కూడా దేశ సేవే. సరిహద్దుల్లో యుద్ధం చేసే సైనికుడు ధైర్యంగా నిలబడితే, మనం కూడా మన జీవితాల్లో దేశాన్ని గౌరవించేలా నిలబడాలి. దేశం పట్ల విద్వేషంగా ఉన్న ద్రోహుల పట్ల వ్యతిరేకంగా పోరాటం చేయాలి, న్యాయాన్ని నిలబెట్టాలి, సహజ వనరులను పరిరక్షించాలి. మన వాతావరణం, మన సంస్కృతి, మన భవిష్యత్తును కాపాడటం కూడా దేశ రక్షణలో భాగమే. పిల్లల పట్ల దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించాలి. మొదట దేశం తరువాత మనం అనే భావనను మన హృదయంలో నిలిపుకోవాలి. ఇది భావోద్వేగం మాత్రమే కాదు, ఇది ఒక బాధ్యత. దేశాన్ని ప్రేమించటం మాటల వరకే కాకుండా, చేతల్లో చూపించాలి. ఈ భావాన్ని తీసుకొని ముందడుగు వేయడం ద్వారా మనం సైనికులకు న్యాయమైన గౌరవం దక్కుతుంది. వారు ప్రాణాల్ని త్యాగం చేస్తే, మనం నైతికంగా, సామాజికంగా దేశాన్ని రక్షించాలనే బాధ్యత తీసుకోవాలి. దేశం కోసం మన కృషి మన గౌరవం. దేశ రక్షణే మన లక్ష్యం మన జీవన విధానం. దేశం పట్ల దేశ రక్షణ పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం మద్దతు తెలియజేయాలి. ఇప్పటికైనా ప్రతి వ్యక్తి చైతన్యవంతంతో ఆలోచన చేస్తూ దేశం కోసం అవసరమైతే మన సైనికులకు మద్దతుగా పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి జై హింద్ జై భారత్.

**వ్యాసకర్త... వి. జానకి రాములు గౌడ్ లింగంధన**

## దంత వైద్యశాలను ప్రారంభించిన
# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



గోపాల్ పేట్ మండల లోకల్ గైడ్: గోపాల్ పేట్ మండల కేంద్రంలో దంత వైద్యులు జోషిరావు, స్వర్ణ దీపిక లు నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే ఇలాంటి వైద్యశాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఉన్నత చదువులు చదివి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్య దంపతులను ఇద్దరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి గోపాల్ పేట్ మండల కేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్న కొంకి వెంకటేష్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి గంధం ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దొడగుంటపల్లి గ్రామ యాదవ సోదరులు బీరప్ప పండుగకు ఆహ్వానించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెద్దమందడి మండలం లోకల్ గైడ్: పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ ఆదివారం వరకు నిర్వహించే బీరప్ప పండగలలో పాల్గొనాలని గ్రామ యాదవ సోదరులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని శుక్రవారం ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందిస్తూ ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం తప్పకుండా హాజరవుతారని తెలిపారు. ఆహ్వానం పలికిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు భిరయ్య, పండగల నిర్వహణ కమిటీ సభ్యులు ఆవుల శ్రీశైలం, అవును వెంకటేష్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన సీతాలక్ష్మి

రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి

నివాళులర్పించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్



కొత్తగూడెం లోకల్ గైడ్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరిం చారు. అనంతరం నిర్వహిం చిన బహిరంగ సభలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరిం చారు. అనంతరం కేటీఆర్ తో కలిసి ఆమె భోజనం చేశారు.



ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, పూర్ణచందర్, నాగరాజు, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు నివాళులర్పించిన మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి లోకల్ గైడ్: ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోదరుడు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి శనివారం స్వర్గీయులు అయినారు, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీ, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాదులో వారి సగృహనికి వెళ్లి రాజి రెడ్డి కి నివాళు లర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మనోధైర్యం కల్పించారు. వారితో పాటు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు అమరేందర్ బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం చెక్పోస్ట్ వద్ద 29.500 కేజీల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం లోకల్ గైడ్ ప్రతినిధి : ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా నుంచి హైదరాబాద్ కు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానం వచ్చినటువంటి కారును నిలిపి లోపల పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని బయటకు తీసి తూకం వేయగా29.500 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు భద్రాచలం సిఐ రహీం ఉన్నిసా బేగం తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 14 లక్షల 50 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదుకు చెందిన శ్రీహరి అరెస్టు చేసి కారును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. గంజాయిని పట్టుకున్న కేసులో అసిస్టెంట్ కమిషనర్ కరంచంద్ సీఐ రహీం మున్నీసా బేగం సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి భద్రాచలం పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యలు అభినందించారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు**

### అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది
### డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో సోదాలు
### బెదిరింపు ఈ-మెయిల్ మూలాలపై అధికారుల విచారణ

హైదరాబాద్: హైదరాబాద్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కలకలం రేగింది. విమానాశ్రయంలో బాంబు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం అందింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన విమానాశ్రయ అధికారులు, భద్రతా సిబ్బంది వెంటనే తనిఖీలు చేపట్టారు. బాంబు బెదిరింపు ఈ-మెయిల్ అందిన వెంటనే, శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పోలీసులకు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్)కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమై, హుటాహుటిన రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలను రప్పించి విమానాశ్రయ ప్రాంగణమంతా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలు, లగేజీ స్కానింగ్ పాయింట్లు, పార్కింగ్ ప్రదేశాలు సహా కీలకమైన అన్ని ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ బెదిరింపు ఈ-మెయిల్ నిజమైనదా లేక కేవలం ఆకతాయిల చర్యా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను ఇప్పటికే కట్టుదిట్టం చేశారు.

# కుదేలవుతున్న అవుతున్న రియల్ ఎస్టేట్ రంగం

## భారీగా పడిపోతున్న రిజిస్ట్రేషన్లు
## ఆదాయం కోసం పలు మార్గాలపై దృష్టి

భూ రిజిస్ట్రేషన్లు పెరిగేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- రియాల్టర్లుల



హైదరాబాద్, మే 9 (లోకల్ గైడ్) : తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక... రియల్ ఎస్టేట్ రంగం రోజురోజుకు డీలా పడిపోతుంది. లక్ష 50 వేలకు వేలకు పైగా అపార్ట్మెంట్లోని ఫ్లాట్స్ అమ్మకాలు లేక బిల్డర్లు అల్లాడిపోతున్నారు. మరోవైపు వెంచర్లలో 2 లక్షలకు పైగా ప్లాట్స్ కూడా అమ్ముడు పోక రియాల్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లల్లో పెట్టుబడి పెట్టినా, లక్షల్లో కూడా ఆదాయం రాక ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొనేందుకు జనాలు ముందుకు రాకపోవడం, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు ప్రకటించకపోవడం వల్ల రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వీటికి అనుబంధ రంగాలు సిమెంట్, స్టీల్, ఇతర నిర్మాణరంగ మెటీరియల్స్ అమ్ముడు పోక ఆయా రంగాల వ్యాపారులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ఈ రంగం విషయంలో ఒక స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఇప్పట్లో ఈ రంగం కోలుకోదనే భావన వ్యక్తం అవుతోంది. ఏడాదిన్నర క్రితం రియల్ ఎస్టేట్, నిర్మాణరంగం జోరుగా పరుగులు పెడుతుంటే... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కొద్దిగా బ్రేక్ వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రంగాలు ఇప్పుడు నత్త నడకన సాగుతున్నాయి. అయినా కూడా ప్రభుత్వం దీనిపై పెద్దగా ఫోకస్ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు హైడ్రాను తీసుకురావడంతో చెరువు, కుంటాల ఎఫ్ టి ఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధిలోని కట్టడాలను అక్రమ కట్టడాలుగా పేర్కొంటూ కూల్చివేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను కూడా తొలగిస్తోంది హైడ్రా. అయితే ఇదంతా మంచి పరిణామమే అయినప్పటికీ, ప్రజలకు చెరువుల, కుంటల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధులను స్పష్టం చేయాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వ భూముల వివరాలను కూడా ప్రకటించాలి. ఈ రెండు పనులు జరగకపోవడం, మరోవైపు మూసి నది సుందరీకరణ పనులకు సంబంధించి, ఎఫ్ టి ఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధిలో ఉన్న కట్టడాలను కూల్చివేయడంతో



జనం ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఎక్కడ కొనాలి?, ఏ స్థలాలు కొనాలి?, ఏ అపార్ట్మెంట్ లో ఫ్లాట్ కొనాలి? అని విషయాల పైన అనుమానాలను నివృత్తి చేసుకోలేకపోతున్నారు. దీని ప్రభావంతో రిజిస్ట్రేషన్ల ఆదాయం మరింతగా పడిపోతుంది.

సర్కార్ దృష్టి పెట్టాలి - రియాల్టర్లు

తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు, నిర్మాణరంగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. గతంతో పోలిస్తే రిజిస్ట్రేషన్లు బాగా తగ్గాయి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల ఎఫ్ టి ఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధి కి మ్యాప్ లను ఆయా ఏరియా పరిధిలోని పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలలో, రెవెన్యూ కార్యాలయాలతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో సర్వే నంబర్లతో సహా అందుబాటులో ఉంచాలి. అదేవిధంగా ప్రభుత్వ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సైట్ లలో, ఆన్లైన్లో కూడా ఈ మ్యాప్ లను అందుబాటులో ఉంచడం వల్ల కొనుగోలుదారులకు పడుతుందని భావన వ్యక్తం అవుతుంది. వ్యవసాయ, గృహ సంబంధిత భూ రిజిస్ట్రేషన్ చార్జీలను కొద్ది నెలలపాటు కొంత మేరకు తగ్గించి ఇస్తే... భూ కొనుగోలుదారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రియల్ ఎస్టేట్ రంగ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తద్వారా రియల్ రంగం పుంచుకోవడంతో పాటు రిజిస్ట్రేషన్లు పెరిగి ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్ ఆదాయం

తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ఆదాయం భారీగా తగ్గింది. గతంతో పోలిస్తే 2025-26 లో మొదటి నెల ఏప్రిల్ లో కేవలం సుమారు 11 వందల కోట్ల రూపాయల ఆదాయం మాత్రమే వచ్చినట్లుగా తెలుస్తోంది 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 10 నెలల కాలానికి 14,588 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. మరో రెండు నెలలకు కలిపోతే కూడా 16,788 కోట్ల రూపాయల ఆదాయం అధికారులు చెబుతున్నారు. సాధారణంగా గతంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20వేల కోట్లు దాటిన సందర్భాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. 2023-24 లో 1.29 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కాగా, 2024-25 లో మాత్రం 1.13 లక్షల డాక్యుమెంట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యాయి. 2025-26 లో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ల సంఖ్య కూడా భారీగా పడిపోయింది. ఆదాయం కూడా ఒక్క నెలలో 1100 కోట్ల రూపాయలు మాత్రమే దాటింది. ఆదాయం తగ్గిపోవడంతో ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి. ఏమైనా ప్రభుత్వం వీటన్నిటి విషయాలను దృష్టిలో పెట్టుకొని రియల్ రంగం ఊపొందుకోవడానికి కొన్ని కీలక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం విశ్లేషకులు నుండి వ్యక్తం అవుతుంది.

# వృధా కాదు నీ వీరమరణం

### జవాన్ మురళి నాయక్ వీరమరణానికి నివాళులు



హొళగుంద:- పెహల్గం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల ప్రాణాలకు బదులిస్తూ, ముష్కరుల కర్కషత్వానికి తమ భర్తల ప్రాణాలు కోల్పోయి సింధూరానికి దూరమైన భారతీయ మహిళల ఆవేదనకు ప్రతీకారం తీర్చుకుంటూ భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో భరతమాత నుదుటిపై సింధూరాన్ని దిద్దుతున్న భారత సైన్యం ఒక వీర జవాన్ ను కోల్పోయింది. ఉగ్ర మూకలకు స్థావరం గా నిలిచిన పాకిస్తాన్ భూభాగం లోకి దూరి మరీ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తూ ప్రపంచానికి మన సైనిక శక్తిని చాటి చెబుతోంది. యావద్భారతం సంతోషిస్తున్న వేళ మన తెలుగు తేజం భరతమాత ముద్దుబిడ్డ ఎం. మురళి నాయక్ వీరమరణం పొందడంపై ప్రజలు నాయకులు యువత నివాళులర్పిస్తున్నారు. మురళి నాయక్ స్వస్థలం అనంతపురం జిల్లా గోరంట్ల మండలం గ్రామపంచాయతీలోని కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ ఎం. మురళి నాయక్ వీరమరణం వృధాగా పోదని చరిత్రలో శాశ్వతమై దేశం గర్వించేలా ఆ గ్రామం కుటుంబం నిలుస్తాయని నివాళులర్పిస్తూ దేశ భద్రతలో తన ప్రాణాలు ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ నీ త్యాగ్యాన్ని మరువలేరు.

# ఎన్ ఎస్ సందేశ్ కు రాష్ట్రస్థాయి ర్యాంకు

### బి ఆర్ ఏ జి సెట్ లో ర్యాంకు సాధించిన హొళగుంద విద్యార్థి




హొళగుంద :- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 584 మార్కులు సాధించి టాపర్గా నిలిచిన ఎన్ ఎస్ సందేశ్ విద్యార్థులకు ఇంటర్మీడియట్లో అడ్మిషన్ల కోసం ప్రభుత్వం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, బి ఆర్ ఏ జి సి ఈ టి 2025 ఎంట్రన్స్ ఎగ్జామ్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించాడు. శుక్రవారం విడుదలైన బి ఆర్ ఏ జి సి ఈ టి 2025 ఎంట్రన్స్ ఫలితాలలో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అయిన ఎన్ ఎస్ సందేశ్ 100కు 88.75 మార్కులతో రాష్ట్రస్థాయిలో కేటగిరి విభాగంలో మొదటి ర్యాంకును, జండర్- బాలుర విభాగంలో రెండవ ర్యాంకును మొత్తంగా జనరల్ కేటగిరీలో ఐదవ ర్యాంకును సాధించాడు. విద్యార్థి ఎన్ ఎస్ సందేశ్ తండ్రి ఎన్ ఎస్ బసవరాజు జిరాక్స్ సెంటర్ ను నడుపుకుంటూ తన కుమారుని చదివించడం విద్యార్థి తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించడంతో అభినందనలు వెలువెత్తుతున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అత్యుత్తమ మార్కులతోపాటు రాష్ట్ర స్థాయిలో ర్యాంకును సాధించడంతో పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తులు నాయకులు విద్యార్థి సందేష్ ను బసవరాజును అభినందిస్తున్నారు

# పూడికతీత పనులు పకడ్బందీగా చేపట్టాలి

### కర్నూలునగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు:- నగరంలోని 52 వార్డుల్లో చేపట్టిన పూడికతీత పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పెద్దపడఖాన, దండెగేరి, తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా రూ.1.06 కోట్లతో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి వార్డులో 15 మందికి పైగా ప్రత్యేక సిబ్బందితో ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సుద్దవాగులో తొలి దశ పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, కెసి కెనాల్లో సైతం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర ప్రజలు నగరపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో, నదుల్లో వేయొద్దని, వాటిని పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మహేష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలోట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారస్తులు సహకరించాలి

### కర్నూలునగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు:- నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారులందరూ సహకరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వీధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వెంకటరమణ కాలనీ, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో సుమారు 100 మంది వ్యాపారం చేసుకునే విధంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వెండింగ్ కమిటీ ఈ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 12 నుండి వీధి వ్యాపారస్తుల రీసర్వే ప్రారంభం అవుతుందని, వీధి వ్యాపారస్తుల వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వాస్తవ సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇప్పటికే నమోదైన వారు ఏవైన మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవచ్చుని సూచించారు. కార్యక్రమంలో వెండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పరమేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటి మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఫేల్ అయిన విద్యార్థుల కొరకు ప్రత్యేక బోధన తరగతులు





తుగ్గలి: పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.కర్నూల్ జిల్లా కలెక్టర్,డి.ఇ.ఓ ఆదేశాల మేరకు జిల్లా నందు ఈ సంవత్సరం పదవ తరగతి ఫేల్ ఐన విద్యార్థులకు మళ్ళీ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జొన్నగిరి హైస్కూల్ లో చదివే ఒక విద్యార్థి ఒక పరీక్ష లో ఫేల్ కావడం జరిగింది.అయితే తన సొంత గొర్రెలకు గొర్రెల కాపరిగా వెళు తున్నాడు. దీనిపై జొన్నగిరి పాఠశాల హెడ్మాస్టర్ ఉపేంద్ర ఆదేశాల మేరకు క్లస్టర్ సి.ఆర్.పి నాగేష్ ఉప్పర్లపల్లె దారి మార్గంలో అబ్బాయికు చదువు వలన కలిగే ప్రయోజనాలు గురించి సిఆర్పి నాగేష్ వివరించడంతో ఆ అబ్బాయి వెంటనే ఖచ్చితంగా రెమిడియల్ తరగతులకు హాజరవుతానని తెలియజేశాడు. ప్రస్తుతం ఆ అబ్బాయి రెమెడియన్ తరగతులకు హాజరవుతున్నారు.కావున పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ ప్రత్యేక బోధనా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రవి కిషోర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మిస్సింగ్ పై కేసు నమోదు

### గడివేముల సీసీ ఎస్సై నాగార్జున రెడ్డి



గడివేముల: గడివేముల ( కే బొల్లవరం)గ్రామం మరియు మండలం నకు చెందిన గువ్వల రాజు 38 మిస్సింగ్ పై గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి శుక్రవారం కేసు నమోదు వివరాల్లోకెళితే... గువ్వల రాజు కు వివాహ అయి ( 20 ) ఒక కుమారుడు ప్రస్తుతం భార్యాభర్తలు సంసార లో మనస్పర్థలతో విడి విడిగా వుంటున్నారని, రాజు భార్య తన కొడుకు తో బండి ఆత్మకూర్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలో ఉంటుందని రాజు గడివేముల గ్రామనికి చెందిన కొందరి జీవాలకు మెపుటకు కూలీ కి వెళ్లేవాడని రాజు కనపడకపోవడంతో జీవాలను మేపేందుకు వెళ్తున్న వ్యక్తి వద్దకు వెళ్లి విచారించడంతో మా వద్దకు కూలీకి రావడం లేదని తెలియజేయడంతో గువ్వల రాజు సంచరించే స్థలాల వద్దకు వెళ్లి అడిగిన అదేవిధంగా కొడుకు వెంకటేష్ ని అడిగిన ఆచూకీ తెలియకపోవడంతో గువ్వల రాజు అన్న గువ్వల జనార్ధన్ గడివేముల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది దీంతో వెంటనే ఎస్ఐ స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై మీడియాకు తెలిపారు.

### వీరశైవులకు రుద్ర భూములను

# ప్రభుత్వం తక్షణమే కేటాయించాలి

### వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్.



తుగ్గలి:- రాష్ట్ర వ్యాప్తంగా వీరశైవ లింగాయత్ లకు రుద్ర భూములను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వీరశైవులు అధికంగా గల ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వీరశైవులకు ప్రత్యేక స్మశానవాటికలను (రుద్రభూమి) కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,80,000 మంది మరియు పత్తికొండ నియోజకవర్గం లో దాదాపు 6000 మంది వీరశైవులు ఉన్నారని ఆయన తెలియజేశారు.వీరశైవ లింగాయత్ లకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం ద్వారా రుణాలు కూడా మంజూరు చేయాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వీరశైవులు ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎదిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా గల వీరశైవ లింగాయత్ లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన తెలియజేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా మరియు మండల అధికార యంత్రాంగం ద్వారా వీరశైవ లింగాయత్ లకు రుద్ర భూములను తక్షణమే కేటాయించాలని వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడద కౌశిక్ ప్రభుత్వాన్ని కోరారు.

# జవాన్ వీరమరణం పొందడం బాధాకరం

### బిజెపి నేత డాక్టర్ రామకృష్ణ



సిరివెళ్ల :- పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని ఆళ్లగడ్డ బిజెపి నేత డాక్టర్ రామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి . మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి ఆళ్లగడ్డ బిజెపి తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

# గోగి శెట్టి నరసింహారావు జన్మదిన వేడుకలు



సిరివెళ్ల: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ శ్రీ గోగిశెట్టి నరసింహారావు గారి పుట్టినరోజు పురస్కరించుకొని ఈరోజు నంద్యాల పట్టణంలోని శ్యామల హాస్పిటల్ ఎం.డి.డాక్టర్ సంజీవ గారి ఆధ్వర్యంలో నంద్యాలలోని ఎస్సార్బీసీ కాలనీ నందు ఉన్న పరివర్తన్ లైవ్ సెంటర్ నందు ఎయిడ్స్ బాధిత పిల్లలకి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అలాగే నంద్యాల శ్యామా కాలువ దగ్గరున్న ఉష మనోవికాస కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించి అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు పేద రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు అందించి దాంతోపాటు నంద్యాల విజయ బ్లడ్ బ్యాంక్ నందు తలసేమియా వ్యాధిగ్రస్తు పిల్లలకు, గర్భిణీలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది అలాగే మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మా అన్న గోగిశెట్టి నరసింహారావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాలలో ఆయన పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్తులో ఆయన పేరు మీద ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. అలాగే గోగిశెట్టి నరసింహారావు గారు భవిష్యత్తులో ఇంకాఎన్నో అత్యుత్తమ పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.

# పాణ్యం నియోజకవర్గ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం ఎమ్మెల్యే గౌరు చరిత



కర్నూలు:- కర్నూలు, మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొని, పాణ్యం నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈసందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే కు తమ సమస్యలు విన్నవించుకున్నారు

# దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు



కర్నూలు:- దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారువీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు

### మల్లికార్జున స్వామి విగ్రహాలకు

# రూ.1,10,000/-లక్ష విరాళం

### బి ఆర్ఎస్ పార్టీ కొత్తూరు మండలయువ నాయకుడు గుర్రంపల్లి శ్రీను యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ తెలంగాణ కొత్తూరు : కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వగ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి విగ్రహాలకు బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుర్రంపల్లి శ్రీను యాదవ్ 1, 10,000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. భగవంతుడి కృప భక్తులందరూ చల్లగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గుర్రంపల్లి శ్రీను యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు జంగయ్య యాదవ్, గుర్రంపల్లి శ్రీశైలం యాదవ్, గుండా రమేష్ యాదవ్, ఎన్ రాజు యాదవ్, మహేష్ యాదవ్, ఎం కుమార్ యాదవ్, ఎన్ గణేష్ యాదవ్, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకలకు హాజరైన కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి



లోకల్ గైడ్ /దౌల్తాబాద్ కొడంగల్: నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు వివిధ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్: వనపర్తి పట్టణం అర్ జి గార్డెన్స్ లో జరిగిన నీరజ పవన్ యాదవ్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణం పద్మావతి శ్రీనివాస గార్డెన్స్ లో జరిగిన లలితా దేవి %d% కిరణ్ కుమార్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో జరిగిన వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట రఘు వర్ధన్ రెడ్డి టీక్య నాయక్ చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# నూతన వివాహాలకు హాజరైన వధూవరులను ఆశీర్వదించి -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్: వనపర్తి మండలం రాజాపేట గ్రామం లో జరిగిన నరేష్ సరిత వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెబ్బేరు మండలం కంచిరావు పల్లి తండా లో జరిగిన లాలూ నాయక్ చిన్న కుమారుడి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట సింగిల్ విడో అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి మాధవ రెడ్డి చిట్యాల రాము సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు గోపాల్ వెంకటేష్ విజయ్ లింగ బాలు మోత్య శివ బాబు దేవుజి కుటుంబ సభ్యులు టప్ప బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్: ఖిల్లా ఘనపూర్ మండలం లో జరిగిన అజయ్ కుమార్ %d% నవ్య శ్రీ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిల్లా ఘనపూర్ మండలం, మనాజిపెట్ లో జరిగిన కురుమయ్య %d% ఉమ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మా రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ సౌమ్య నాయక్, బాల్ రెడ్డి, బుచ్చి బాబు గౌడ్, ప్రతాప్, కేశవ రెడ్డి మాజీ ఎంపిటిసి నాగయ్య సుకన్న , శివ కుమార్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను హాజరై ఆశీర్వదించిన

### మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్



వనపర్తి లోకల్ గైడ్ న్యూస్: హైదరాబాద్ నగరంలో శంషాబాద్ దగ్గర ఫోర్ట్ గ్రాండ్ లో పెద్దపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష ఆశిశ్ కృష్ణ వివాహం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారితో పాటు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు టి.అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరిలో పాకిస్తాన్ కాల్పులు.. మహిళ మృతి, మరొకరికి గాయాలు..!



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:** ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని ఉరి ప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దు షెల్లింగ్‌లో గురువారం ఒక మహిళ మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం జరిగింది. ఇక అధికారుల ప్రకారం, రేజర్వానీ నుంచి బారాముల్లా వెళ్ళిన ఒక వాహనం మొహురా సమీపంలో శెల్లింగ్ దాడికి గురైంది. ఈ దాడిలో బశీర్ ఖాన్ భార్య నాగ్రిస్ బేగం అనే మహిళ ప్రాణాలు కోల్పోయారు. అలాగే రాజీక్ అహ్మద్ ఖాన్ భార్య మహిళ హఫీజా గాయాలపాలు కావడంతో వెంటనే జీఎంసీ బారాముల్లాకు తరలించినట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఉత్తర కాశ్మీర్‌లోని ఉరి మరియు కుప్వారా ప్రాంతాలలోని సరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ నిరంతరం షెల్లింగ్ చేస్తోంది. గురువారం రాత్రి పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్, పంజాబ్ ఇంకా రాజస్థాన్ లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో పాటు డ్రోన్లతో కాల్పులు జరిపింది. అంతే కాకుండా తీవ్ర ఘర్షణల నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యం జమ్మూ, పంజాబ్‌లోని పఠాన్‌కోట్ అలాగే రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లలో కాల్పులు జరిపింది అయితే, అన్ని డ్రోన్లతో పాటు క్షిపణులను భారత వైమానిక రక్షణ వ్యవస్థలు నాశనం చేసాయి. అలాగే జైసల్మేర్‌లో పాకిస్తాన్ డ్రోన్ లను భారత వైమానిక రక్షణ కూడా అడ్డుకుంది.ఏప్రిల్ 22న పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయినందుకు ప్రతీకారంగా భారతదేశం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ప్రదేశాలలో ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్న ఒక రోజు తర్వాత ఇది జరిగింది. 15 భారతీయ నగరాలను లక్ష్యంగా చేసుకునేందుకు పాకిస్తాన్ చేసిన ప్రయత్నాన్ని భారతదేశం భగ్నం చేసిన సంగతి తెలిసిందే.

## మరో జెట్ విమానాన్ని కోల్పోయిన అమెరికా



**(లోకల్ గైడ్):**దుబాయ్: ఎర్ర సముద్రంలోని యూఎస్ఎస్ హారీ ఎస్ ట్రూమన్ విమాన వాహన నౌకపై మోహరించిన మరో ఫైటర్ జెట్ సముద్రంలో ప్రమాదవశాత్తూ పడిపోయింది. అధునాతన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ రకం విమానం ల్యాండయ్యే క్రమంలో జరిగిన పొరపాటుతో షిప్‌పై నుండే స్టీల్ వైర్ తాళ్లకు హుక్ కాలేదని, ఫలితంగా జారి సముద్ర జలాల్లో పడిపోయిందని ఓ అధికారి చెప్పారు. అందులోని ఇద్దరు పైలట్లను హెలికాప్టర్ సాయంతో రక్షించామని, ఘటనలో వారిద్దరూ గాయపడ్డారని వివరించారు. ఈ జెట్ ఖరీదు రూ.513 కోట్లు. ఇదే షిప్‌పై సరిగ్గా ఇలాంటి విమానమే ఏప్రిల్‌లో ప్రమాదవశాత్తూ నీటిలో పడిపోవడం తెల్సిందే. గతేడాది డిసెంబర్‌లో అమెరికాకే చెందిన యూఎస్ఎస్ గెట్టిస్‌బర్గ్ నౌక గైడెడ్ మిస్సైల్ ప్రయోగించి మరో ఎఫ్/ఏ-18ను పొరపాటున కూల్చివేసింది. ట్రూమన్ విమాన వాహక నౌక ఫిబ్రవరిలో ఈజిప్టులోని పోర్ సయీద్‌లో వాణిజ్య నౌకను ఢీకొట్టింది. ఎర్ర సముద్ర జలాల్లో పశ్చిమ దేశాల వాణిజ్య నౌకలపై హౌతీల దాడులు పెరిగిపోయిన నేపథ్యంలో ఇప్పటికే ఉన్న యూఎస్ఎస్ కార్ల్ విన్సన్‌కు తోడుగా అమెరికా ప్రభుత్వం యూఎస్ఎస్ హారీ ట్రూమన్‌ను ఇక్కడికి పంపించింది.

## కర్నల్ సోఫియా ఖురేషీ ప్రతిభను ఐదేళ్ల క్రితమే ప్రశంసించిన సుప్రీంకోర్టు

### ఆమె విజయ పరంపరతోనే ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్2020 తీర్పులో ప్రత్యేక ప్రస్తావన



**(లోకల్ గైడ్):**దిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముష్కరుల స్థావరాలపై భారత్ విరుచుకుపడిన తీరును మీడియా సమావేశంలో వివరించిన ఇద్దరు మహిళా సైనికాధికారులు యావత్ ప్రపంచ దృష్టినీ ఆకర్షించారు. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ (ఐఏఎఫ్) ఎవరు, వారి నేపథ్యమేమిటో తెలుసుకునేందుకు అందరూ ఆసక్తి చూపారు. అయితే, ఐదేళ్ల క్రితమే సుప్రీంకోర్టు...కర్నల్ సోఫియా ఖురేషీ ప్రతిభను గుర్తించింది. సైన్యానికి ఆమె అందించిన విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసించింది. ఆర్మీలో తమకూ శాశ్వత కమిషన్ (పీసీ) అవకాశం కల్పించాలన్న మహిళా సైనికాధికారుల న్యాయపోరాటం సందర్భంగా.. కర్నల్ సోఫియా విజయపరంపర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఆమె సేవలను సోదాహరణగా చూపుతూ మహిళలూ ఆర్మీలో శాశ్వత కమిషన్‌కు అర్హులేనంటూ 2020 ఫిబ్రవరి 17న వెలువరించిన తీర్పులో విస్పష్టం చేసింది. అప్పటి వరకూ ఆర్మీలో మహిళా అధికారుల సేవలను షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ)కే పరిమితం చేస్తున్న పరిస్థితి. మహిళల శారీరక స్వభావాన్ని, సామాజిక జీవన వాతావరణాన్ని సాకుగా చూపుతూ వారికి శాశ్వత కమిషన్‌ను నిరాకరిస్తున్నారు. ఈ వాదనలను సమర్థించలేమంటూ సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 2016లో పుణెలో 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18' పేరిట నిర్వహించిన మల్టీనేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌లో భారత సైనిక దళానికి అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ (ఆర్మీ సిగ్నల్ కోర్) సోఫియా ఖురేషీ నాయకత్వం వహించారు. ఆ బాధ్యతను చేపట్టిన తొలి భారతీయ మహిళగా నిలిచారు. ఐక్యరాజ్యసమితి పీస్‌మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వహించారు. సోఫియా సాధించిన ఇతర విజయాలనూ ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు మహిళలకూ శాశ్వత కమిషన్ అర్హతను కల్పించింది.

## భారత్ పాక్ యుద్ధం దేశంలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడిందా?

**(లోకల్ గైడ్):**దిల్లీ: భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంటుంది. అదేసమయంలో భారత్‌లో ఆహార ధాన్యాల కొరత ఏర్పడిందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. దీనిపై కేంద్ర ఆహార శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి క్లారిటీ ఇచ్చారు. దేశంలో ఆహార ధాన్యాల కొరత ఉందన్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అందువల్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. దేశంలో అవసరానికి మించి నిల్వలు ఉన్నాయన్నారు. కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్రం వెల్లడించింది. పంజాబ్‌లోనూ ఇలాంటి వదంతులు వ్యాపిస్తాయని ఆయన తెలిపారు. దేశంలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడిందంటూ వ్యాపిస్తున్న వదంతులు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురై, మార్కెట్లలో అధికంగా కొనుగోళ్లు చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువుల కొరత ఉందంటూ కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఈ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు. 'దేశంలో ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులకు ఎలాంటి కొరత లేదు. వాస్తవానికి, అవసరానికి మించి నిల్వలు అందుబాటులో ఉన్నాయి. పంజాబ్‌లోనూ ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ప్రజలు ఇలాంటి వదంతులను నమ్మవద్దు' అని మంత్రి జోషి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాలు, నిత్యావసరాల నిల్వలపై కేంద్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించిందని, ప్రతిచోటా అవసరానికి మించి గణనీయంగా నిల్వలు ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. బియ్యం, గోధుమలు, శెనగలు, కందిపప్పు, పెసలు వంటి అన్ని రకాల ధాన్యాలు, పప్పుధాన్యాలు జాతీయ అవసరాలకు మించి అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, వదంతుల ఆధారంగా ఆందోళన చెంది మార్కెట్లకు పరుగులు తీసి అధికంగా ఖర్చు చేయవద్దని ఆయన సూచించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి భరోసా ఇచ్చారు.

# ఎట్టకేలకు స్వేచ్ఛా వాణిజ్యం



**(లోకల్ గైడ్):**భారత్-బ్రిటన్‌ల మధ్య ప్రస్తుత వాణిజ్యాన్ని అనేక రెట్లు పెంచగలదని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాలూ గురువారం ఒక అంగీకారానికి రావటం ద్వైపాక్షిక వాణిజ్యంలో కీలక మలుపు. త్వరలో న్యూఢిల్లీలో రెండు దేశాల ప్రధానులూ సమావేశమై లాంఛనంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటారు. వివిధ అంశాలపై ఇద్దరి దృక్పథాలూ వేర్వేరు కావటం, ఇద్దరూ పట్టువిడుపులు ప్రదర్శించకపోవటం తదితర కారణాల వల్ల ఒప్పందంపై మూడేళ్లుగా ఎడతెగని చర్చలు సాగాయి. వాస్తవానికి ఇరు దేశాల వాణిజ్యమూ 2004 నుంచి ఊపందుకుంది. ముఖ్యంగా ఔషధాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలూ, సర్వీసు రంగాల్లో మన దేశం నుంచి బ్రిటన్‌కెళ్లే ఎగు మతుల పరిమాణం బాగా పెరిగింది. అదే సమయంలో బ్రిటన్‌నుంచి మన దిగుమతులు కూడా చెప్పుకోదగ్గ స్థాయికి విస్తరించాయి. నిరుటి గణాంకాల ప్రకారం బ్రిటన్ మన నుంచి 3,300 కోట్ల డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, బ్రిటన్‌కు మన ఎగుమతులు 2,300 కోట్ల డాలర్ల వరకూ వున్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవటానికీ, సరుకుల నాణ్యతను పెంచటా నికీ ఈ ఒప్పందం మార్గ నిర్దేశం చేయబోతోంది. ఒప్పందం అమల్లోకి రాగానే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 12,000 కోట్ల డాలర్లకు చేరుతుందని ఇరు దేశాలూ అంచనా వేస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ కష్టాలు పడు తున్న బ్రిటన్‌ను గోరుచుట్టుపై రోకటి పోటులా కరోనా మహమ్మారి కాటేసింది. దాంతో అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈయూ సభ్యదేశంగా ఆ ప్రాంత దేశాలకు ఎలాంటి అవరోధాలూ లేకుండా సాగిపోయిన ఎగుమతులు ఇప్పుడు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈయూ నుంచి వెలుపలకు రావటంవల్ల 2022 మధ్యకల్లా ఉత్పాదకత 5.5 శాతం మేరతగ్గింది.ఇక అప్పటి నుంచీ వాణిజ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి గల అవకాశాల అన్వేషణ ఎక్కువైంది. ముఖ్యంగా చురుకైన ఆర్థిక వ్యవస్థలతో ఒప్పందాలు కుదిరితే పరిస్థితి మెరుగవుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2028 నాటికి మూడో స్థానానికి ఎగబాకవచ్చన్న అంచనాలున్నాయి. అయితే కుదరబోయే ఈ ఒప్పందంపై రెండు దేశాల్లోనూ సహజంగానే విమర్శలున్నాయి. బ్రిటన్ కార్మికవర్గ ప్రయోజనాలను ప్రభుత్వం భారత్‌కు తాకట్టు పెట్టిందని అక్కడి విపక్షాల ఆరో పణ. ముఖ్యంగా స్వల్పకాలిక వీసాలపై బ్రిటన్ వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యా లకూ జాతీయ బీమా సంస్థ ఎన్ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్లపాటు మినహాయింపు ఇవ్వ టాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రాయితీ వల్ల బ్రిటన్ ఖజానా ఏటా పది లక్షల పౌండ్ల ఆదాయం నష్ట పోతుందనీ, ఈ వెసులుబాటు వినియోగించుకోవటానికి కంపెనీలు భారతీయ కార్మికులకు అధికంగా అవకాశాలిస్తాయనీ, దాంతో ఇక్కడివారి ఉపాధి దెబ్బతింటుందనీ వారి వాదన. ఇది కేవలం తాత్కాలిక ఉద్యోగాలకే వర్తిస్తుందని, బయటివారికి శాశ్వత ఉద్యోగాలిచ్చే అవకాశం ఉండబోదని ప్రభుత్వ జవాబు. ఇప్పటికే అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా 50 దేశాలకు ఇదే తరహా వెసులు బాట్లు ఇస్తుండగా భారత్‌తో కుదిరే ఒప్పందం వల్లే ఏదో జరిగిపోతుందని ఎలా అంటారని ప్రశ్నిస్తోంది. నిజానికి భారత్‌కు ఎన్ఐసీ వెసులుబాటు ఇవ్వకూడదని బ్రిటన్ భావించటం వల్లే ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మన దేశంలో సైతం ఈ మాదిరి ఒప్పందాలపై వ్యతిరేకత వుంది. ఎఫ్‌టీఏల వల్ల మన ఎగుమతులకన్నా అటునుంచి దిగుమతులు పెరుగుతాయనీ, అవి స్థానిక ఉత్పత్తులను దెబ్బతీస్తాయనీ విమర్శకుల వాదన. పర్యవసానంగా ఏర్పడే వాణిజ్యలోటు దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారి విమర్శ. అలాగే ఈ ఎఫ్‌టీఏల వల్ల ఔషధ పేటెంట్లు, డేటా వినియోగం వంటి అంశాల్లో దేశీయ పరిశ్రమలకు అన్యాయం జరుగుతుందన్న ఆరోపణ మొదటి నుంచీ వుంది. ముఖ్యంగా జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతిని సాధారణ జనం నష్టపోతారన్న విమర్శ. అక్కడి ఉత్పత్తులతో పోటీపడటం మనవాళ్లకు కష్టమవుతుందన్న వాదన సరేసరి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల నష్టాలున్నట్టే లాభాలూ వుంటాయి. ఉదాహరణకు మన ఔళి ఉత్పత్తులు, దుస్తులపై బ్రిటన్‌లో ఇంతవరకూ 12 శాతం సుంకాలుండేవి. ఒప్పందం అమల్లోకొస్తే ఆ బెడద వుండదు. బ్రిటన్ మార్కెట్లలో మనతో పోటీపడే చైనాకు ఇది సమస్యాత్మకం. మన దుస్తులపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరిస్తున్న వర్తమానంలో ఇది మనకు కలిసొచ్చే అంశం. బ్రిటన్‌కు దుస్తులు, తెరలు, దుప్పట్లు వగైరాల ఎగుమతులు కనీసం 4 శాతం వరకూ పెరు గుతాయని అంచనా. అదే సమయంలో బ్రిటన్ కార్లు, విస్కీ, వైద్య ఉపకరణాలు వగైరాలు చవగ్గా లభిస్తాయి. ఉదాహరణకు ఇప్పుడు రూ. 5,000 పలికే విస్కీ ధర రూ. 3,500కు పడిపోతుంది. రాగల పదేళ్లలో మరింత తగ్గుతుంది. ఇది ఇక్కడి మద్యం పరిశ్రమకు చేటు కలిగించేదే. కార్ల పరిశ్రమలకూ జరిగేది ఇదే. ప్రస్తుతం బ్రిటన్ తయారీ కార్లపై వంద శాతం సుంకాలు విధిస్తున్నారు. అవి కాస్తా పది శాతానికి పడిపోతాయి. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గిరాకీ పెరుగుతుందని వాణిజ్య నిపుణుల భావన. లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాలు ఎగుమతులు విస్తరిస్తే మరింతగా ఎదుగుతాయని వారంటున్నారు. ఐటీ రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. ఏటా బ్రిటన్ ఐటీ సంస్థల్లో కనీసం 60,000 మంది నిపుణులకు అవకాశాలు లభిస్తా యని చెబుతున్నారు. అయితే లాభనష్టాలేమిటో ఒప్పందంపై సంతకాలయ్యాకే తెలుస్తుంది.

# మొరాకోలో ఓ పుస్తక ప్రియుడు!



మొరాకో దేశ రాజధాని రబాట్ నగరంలో ఆధునికతతో నిండిన షాపులు, సందడిగా ఉన్న వీధుల మధ్య ఓ ప్రశాంతమైన, సాదాసీదాగా కనిపించే పుస్తక దుకాణం ఉంటుంది. బయట నుంచి చూస్తే అది సాధారణంగా కనిపించవచ్చు. కానీ లోపల అడుగుపెడితే, అక్కడ ఓ జీవించే కథ వినిపిస్తుంది. ముహమ్మద్ అజీజ్ అనే 72 ఏళ్ల పుస్తకాల ప్రేమికుడి కథ. గత 43 సంవత్సరాలుగా అదే ప్రదేశంలో ఆయన తన చిన్నపాటి పుస్తక దుకాణాన్ని నడుపుతూ వస్తున్నారు. కాలంతోపాటు ఆ గోడలు పాతవైనప్పటికీ, వాటిలో ఒక ప్రత్యేకమైన శబ్దం వినిపిస్తుంది. పుస్తకాల సువాసన, పాఠకుల జ్ఞాపకాలు ఒక వ్యక్తి జీవితం. ప్రతి ఉదయం నగరం మెలకువ తీయనివేళ అజీజ్ తన దుకాణం తలుపులు తెరిచి, కొన్ని పుస్తకాలను చెక్కబత్తలపై అమర్చి బయట ఉంచుతాడు. ఆ పుస్తకాలు ఎవరి దృష్టిలో పడకపోయినా, అవి అపహృతం కావు - ఎందుకంటే వాటిని ప్రేమతో ఉంచుతాడు. నిస్సందేహంగా ఇవి పుస్తకాల పట్ల అజీజ్‌కి ఉన్న అపారమైన విశ్వాసానికి నిలువు దృష్టాంతాలు. అజీజ్ కేవలం ఒక బుక్ సెల్లర్ కాదు. - అతను పుస్తకాలను అమ్మడమే కాకుండా, వాటిని చదివే లోతైన పాఠకుడు. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటలపాటు పుస్తకాలతో గడిపే అతని జీవితం, కేవలం ఉపాధికి సంబంధించినది కాదు. ఫ్రెంచ్, అరబిక్, ఇంగ్లీష్ భాషల్లోని అనేక రచనలు అతను చదివాడు. తాత్విక రచనల నుంచి కవిత్వానికి, చరిత్ర నుంచి సైన్స్ ఫిక్షన్ వరకు అతని చదువు విస్తృతంగా ఉంది. ఇప్పటి వరకు 5000కి పైగా పుస్తకాలు చదివిన అతను, ఒక్కో పేజీని కాదు -ఒక్కో భావాన్ని తన హృదయంలో నిలిపాడు. అతని ముఖంలో ఉన్న ముడతలు, ప్రశాంత చూపు, నిశబ్దమైన చిరునవ్వు ఇవన్నీ అతని జీవితాంత అధ్యయనానికి గుర్తుగా నిలిచాయి. అతని మనసు ఒక జీవించే గ్రంథాలయం లాంటిది. అక్కడ విక్టర్ హ్యూగో వాక్యాలు రూమీ పదాలతో కలుస్తాయి. అల్బెర్ కామూ తాత్వికత, అరబ్ మేధావుల ఆలోచనలతో ముడిపడుతుంది. చదవడం అతనికి హాబీ కాదు -అది అతని శ్వాస, అతని ఆత్మకు ఆహారం. అతని జీవితం గురించి చెప్పాల్సిన అద్భుత విషయం -అతను పుస్తకాలను ఎలా అమ్మాడో కాదు, ఎలా విశ్వాసంతో ఉంచుతున్నాడో. ఈ కాలంలో సిసి కెమెరాలు, బార్లు, తాళాలు అన్నీ సాధారణం అయ్యాయి. కానీ అజీజ్ తన పుస్తకాలను దుకాణం బయట ఉంచుతాడు. -ఎవరైనా వాటిని తీసుకెళ్లగలిగేలా. అయినప్పటికీ అతనికి భయం ఉండదు. ఎందుకంటే అతని మనసులో ఒక గొప్ప నమ్మకం ఉంది. ఎవరైనా పుస్తకం దొంగతనం చేసే అవకాశంపై ప్రశ్నిస్తే, అతని సమాధానం చక్కగా వస్తుంది. వారు చదవలేని వారు పుస్తకాలు దొంగతనం చేయరుబీ చదవగలిగే వారు దొంగలు కాలేరు. ఈ వాక్యం స్వల్పంగా ఉన్నా, దాని వెనుక ఉన్న భావం లోతెన్నెన్నో. అది చదువు, నైతికత, మానవతా విలువలపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది. అజీజ్ నమ్మకం ప్రకారం చదువుతో మనిషిలో మానవత్వం పెరుగుతుంది. పుస్తకం విలువ తెలిసినవాడు దానిని అపహరించడు గౌరవంతో చూస్తాడు. ఈ ఆలోచన తాత్వికంగా గాఢంగా ఉంది. పుస్తకాలు చదవడం ద్వారా మనుషుల మానసికస్థాయి మెరుగవుతుంది. వారిలో దయ, అర్థబోధ, నైతికత పెరుగుతుంది. ముహమ్మద్ అజీజ్ జీవిత కథ, దుకాణం, విధానం - ఇవన్నీ గతంలో మనం చూసిన సంప్రదాయ బుక్ సెల్లర్ సాంస్కృతిక పరంపరను గుర్తుకు తెస్తాయి. ఈ డిజిటల్ యుగంలో, ఇ-బుక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, తక్షణ జ్ఞానానికి అలవాటుపడుతున్న కాలంలో, రబాట్ నగరంలోని అజీజ్ పుస్తక దుకాణం ఒక ప్రశాంతతకు, ఆలోచనకు, మానవతకు నిలయంగా మారింది. ఇక్కడ కేవలం పుస్తకాలు అమ్మకం జరగదు సంభాషణలు వికసిస్తాయి, ప్రశ్నలు మెలుకువ తెస్తాయి, మౌనం కూడా అర్థవంతంగా మారుతుంది. అజీజ్ రూపంలో రబాట్ ప్రజలకూ, పర్యాటకులకూ ఒక జీవించి ఉన్న గ్రంథం, తత్వవేత్త కనిపిస్తారు. అతను కేవలం పుస్తకాల వ్యాపారికి మించి - మానవ నమ్మకానికి, పఠనశక్తికి, సాంస్కృతిక విలువలకు ప్రతీక. అతని కథ మనకెన్నో విషయాలు నేర్పుతుంది. పఠనం అనేది కేవలం జ్ఞానం కోసం కాదు, అది మానవతను పెంచే మార్గం. పుస్తకాలతో మన అనుబంధం, మన వ్యక్తిత్వాన్ని మార్చగలదు. ముహమ్మద్ అజీజ్ లాంటి వ్యక్తుల వల్లే ఈ ప్రపంచం కొంచెం ఎక్కువ ప్రేమికంగా, విశ్వాస పూర్వకంగా, మానవతా దృక్పథంతో ముందుకెళ్తుంది. ఇక్కడ పుస్తకాలు మాత్రమే అమ్మబడవు - సంభాషణలు పుట్టుకొస్తాయి, ప్రశ్నలు ప్రేరణ కలిగిస్తాయి, మౌనం కూడా అర్థవంతమవుతుంది. అజీజ్ రూపంలో, పాఠకులకు, పర్యాటకులకు - ఒక జీవించేది గ్రంథాలయంగా, తాత్వికునిగా, మానవతా సందేశదారుడిగా కనిపిస్తాడు. 'పఠనం అనేది కేవలం జ్ఞానానికే కాదు మానవతను వికసింపజేసే మార్గం. పుస్తకాలతో ఉన్న అనుబంధం, మన ఆత్మను తీర్చే ఆహార'. ముహమ్మద్ అజీజ్ లాంటి పుస్తక ప్రేమికులు ఈ ప్రపంచాన్ని మరింత ప్రేమికంగా, నమ్మకంగా, సున్నితమైన మానవతా దృక్పథంతో ముందుకు నడిపించగలవు.

# మరో సామాజిక విప్లవం



చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్సి, ఎస్టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బిపి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రె పార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్‌డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్పి, ఆర్‌జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది. కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిపి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్ధకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

# ఢిల్లీలో హై అలర్ట్.. సెలవులు రద్దు



**(లోకల్ గైడ్):**ఢిల్లీ: భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను ఆ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టం చేసింది. నగరంలో హై అలర్ట్ ప్రకటించి అత్యవసర పరిస్థితులకు సన్నద్ధంలో భాగంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు సెలవులు రద్దు చేసింది. ఢిల్లీ నగరంలోని రద్దీ ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ కనిపించారు. ప్రముఖ సందర్శనా స్థలం ఇండియా గేట్ లోని సి-హెక్సాగాన్ చుట్టూ ఉన్న రహదారిలో జనాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. అయితే, ఈ ప్రాంతంలో సాధారణంగా నిర్వహించే సాధారణ ట్రాఫిక్ నియంత్రణ కసరత్తులో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారికి సెలవులు మంజూరు చేయరాదని కాంపిటెంట్ అథారిటీ ఆదేశించిందని సర్వీసెస్ డిపార్ట్మెంట్ గురువారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల సెలవులను కూడా రద్దు చేసినట్లు అధికారులు ధృవీకరించారు.

# భారత్, పాక్ యుద్ధం.. అమెరికా మద్ధతుపై జెడి వాన్స్ క్లారిటీ



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:** 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. ఈ క్రమంలో భారత్, పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, వాన్స్ మాట్లాడుతూ.. నన్ ఆఫ్ అవర్ బిజినెస్ (అది ప్రాథమికంగా మాకు సంబంధించినది కాదు) అని అన్నారు. ఈ రెండు దేశాలను తాము నియంత్రించలేమని జెడి వాన్స్ అన్నారు. ఇరుదేశాలు దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. రెండు అణుశక్తి దేశాల మధ్య ఇలాంటి ఘర్షణలు అందరికీ ఆందోళనకరమేనని అమెరికా ఉపాధ్యక్షుడు అన్నారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గాలని తాము కూడా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. సాధరణ ప్రజలకు నష్టం జరగకుండా చూడాలని తాము కోరుతున్నామని చెప్పారు. ఇండియా, పాకిస్థాన్ యుద్ధంలో అమెరికా కలుగజేసుకోదని క్లారిటీ ఇచ్చారు. తమ సైన్యం ఎవరికి సాయం చేయదని ప్రకటించారు. ఆపై అటు భారత్‌కు గాని పాకిస్థాన్‌కు గాని యుద్ధం ఆపమని చెప్పలేమన్నారు. అలా అని అణ్వాయుధాల ఉపయోగం ఎట్టిపరిస్థితిల్లోనూ జరగదని ఆయన తేల్చి చెప్పారు.

# రెడ్ అలర్ట్‌లో ఉన్న రాజస్థాన్ సరిహద్దు జిల్లాలు



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:**ఇండియా-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజస్థాన్‌లోని సరిహద్దు జిల్లాలు అత్యంత అప్రమత్తతకు లోనయ్యాయి. గురువారం రాత్రి నుంచి జైసల్మేర్, బికనీర్, శ్రీగంగానగర్ తదితర సరిహద్దు ప్రాంతాల్లో పేలుళ్లు, సైరన్‌లు ప్రజలను తీవ్ర ఆందోళనలోకి నెట్టాయి. జైసల్మేర్‌లో గంటసేపు భారీ శబ్దాలు వినిపించాయి. దీంతో జిల్లా మొత్తం అంధకారంలో మునిగిపోయింది. బాడ్మేడ్ రైల్వే స్టేషన్, జిల్లా కలెక్టరేట్, ప్రధాన మార్కెట్ వంటి ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల్లో సైరన్లు మోగుతూ అలర్ట్ ఇచ్చాయి.

## ఇంట్లోనే ఉండాలని అధికారుల సూచనలు

శ్రీగంగానగర్‌లో అధికారులు ప్రజలను ఇంట్లోనే ఉండాలని, లైట్లు ఆపివేయాలని సూచించారు. పబ్లిక్ ఆందోళన నేపథ్యంలో పోలీసులు అలర్ట్ మోడ్‌లోకి వెళ్లి పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేశారు. ప్రజల రక్షణ కోసం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. బికనీర్ జిల్లాలో పూర్తిగా బ్లాక్‌అవుట్ అమలు చేయగా, జిల్లా మేజిస్ట్రేట్ నమ్రతా వృష్ణి తదుపరి ఆదేశాల వరకు ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు.

## పేలుళ్ల శబ్దాలు, సైరన్‌లతో వణికిపోతున్న ప్రజలు

జోధ్‌పూర్, జైసల్మేర్ నగరాల్లో కూడా పేలుళ్ల శబ్దాలు, సైరన్‌లు వినిపించడంతో ప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ముఖ్యంగా జైసల్మేర్ - పోఖ్రాన్ ప్రాంతాల్లో డ్రోన్ కార్యకలాపాలు సాగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద పాకిస్తాన్ వైపు నుంచి వస్తున్న ముప్పులను దృష్టిలో ఉంచుకుని భారత సరిహద్దు రాష్ట్రాలు పూర్తి అప్రమత్తతతో రక్షణ చర్యలు తీసుకుంటున్నాయి.

# పాకిస్తాన్ దాడిపై భారత ఆర్మీ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ నిన్న రాత్రి డ్రోన్ దాడులపై భారత ఆర్మీ తీవ్రంగా స్పందించింది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్లు భారత భూభాగంలోకి చొరబాటుకు యత్నించాయని, కొన్ని ప్రాంతాల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత ఆర్మీ స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు సున్నిత ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. పాక్ కుట్రలను ముందుగానే గుర్తించిన భారత భద్రతా బలగాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ఎల్‌ఓసి వెంబడి పాక్ డ్రోన్ల కదలికలను గుర్తించిన వెంటనే వాటిపై పోరాట చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలు డ్రోన్లను నేలమట్టం చేశామని ఇండియన్ ఆర్మీ పేర్కొంది. "పాకిస్తాన్ కుట్రలన్నింటికీ భారత్ తగినదైన, ధీటైన ప్రత్యుత్తరం ఇస్తోంది. సార్వభౌమత్వాన్ని కాపాడడంలో మనకు ఏమాత్రం వెనుకడుగు లేదు. దేశ భద్రత కోసం మేము నిరంతరం సిద్ధంగా ఉన్నాము" అని భారత ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్‌ను పలుమార్లు హెచ్చరించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవించకుండా ఇలాంటి చర్యలు తీసుకుంటే, దానికి తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజాగా పాక్ చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చ నడుస్తోంది.

# యుద్ధ స్వరం... ఆ ఇద్దరు



**(లోకల్ గైడ్):**'ఆపరేషన్ సిందూర్' ఒక సంచలనమైతే... ప్రెస్‌మీట్‌లో మిలిటరీ బ్రీఫింగ్ చేసిన ఇద్దరు మహిళా సైనికాధికారులు మరో సంచలనం. ఆ ఇద్దరు... చెప్పకనే ఎన్నో చెప్పారు. వారిలో మతాలకతీతమైన జాతీయ సమైక్యత కనిపించింది. ఎలాంటి అవరోధాలనైనా అధిగమించి జయించే మహిళాశక్తి కనిపించింది. ఆపరేషన్‌కు 'సిందూర్' అని పేరు పెట్టడం ప్రతీకాత్మకం. ఐక్యత, మత సామరస్యానికి సంబంధించిన శక్తిమంతమైన సందేశాన్ని తెలియజేసేలా ఇద్దరు మహిళా అధికారులు బ్రీఫింగ్‌కు నేతృత్వం వహించాలి అనే నిర్ణయం కూడా ప్రతీకాత్మకమైనదే. ప్రపంచ ఆసక్తి ఇప్పుడు రెండు పేర్లపై కేంద్రీకృతమైంది. కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్... భారత చరిత్రలో తొలిసారి ఇద్దరు మహిళా అధికారులు భారీ సైనిక చర్యపై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలనే దేశ సంకల్పాన్ని మాత్రమే కాకుండా సాయుధ దళాల్లో పెరుగుతున్న మహిళల బలానికి వారు ప్రతీకలుగా కనిపించారు. 'ఆపరేషన్ సిందూర్' వివరాలను పంచుకోవడానికి నిర్వహించిన విలేకరుల సమావేశానికి కల్నల్ సోఫియా ఖురేషీ, భారత వైమానికి దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ నేతృత్వం వహించిన నేపథ్యంలో వారి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సర్వత్రా మొదలైంది. 'పహల్గామ్‌లో ఇరవై ఆరుమంది ప్రాణాలను బలిగొన్నారు. ఉగ్రవాద బాధితులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ ప్రారంభించాం' అన్నారు సోఫియా ఖురేషీ. పాక్, పాక్ ఆక్రమిత జమ్ము కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని విజయవంతంగా దాడి చేసినట్లు ఆమె తెలియజేశారు. సంక్షోభ పరిస్థితుల్లో సైన్యం, ప్రజల మధ్య కమ్యూనికేషన్‌ను కొనసాగించడంలో ప్రొఫెషనల్ ఆఫీసర్స్ పాత్రను వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ వివరించారు.

## ఆ ఇల్లు సైనిక శిబిరం

అది ఇల్లు అనడం కంటే... చిన్నపాటి సైనిక శిబిరం అంటే బాగుంటుంది! కొట్ట వచ్చినట్లు కనిపించే మిలిటరీ క్రమశిక్షణ ఒకవైపు...'ఆ యుద్ధంలో ఏం జరిగిందో తెలుసా?''ఒక వీర సైనికుడి గురించి చెబుతాను విను..' ఇలాంటి విశేషాలు మరోవైపు. గుజరాత్‌లోని వడోదరాకు చెందిన ఖురేషిది సైనిక కుటుంబ నేపథ్యం. తాత, తండ్రీ సైన్యంలో పనిచేయడమే తాను సైన్యంలో పనిచేయాలనుకోవడానికి కారణం. బలం. 'మహారాజా షాయాజీరావు యూనివర్శిటీ'లో బయోకెమిస్ట్రీలో పీజీ చేసిన ఖురేషి 1999 లో షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా భారత సైన్యంలో చేరారు.

## చరిత్ర సృష్టించి...

పుణెలో జరిగిన 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18'లో పద్దెనిమిది దేశాల సైనికులు పాల్గొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమంలో భారత సైన్యానికి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు ఖురేషీ. అంతేకాదు.. 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18'లో పాల్గొన్న 18 బృందాలలో ఆమె ఏకైక మహిళా కమాండర్.

## గర్వించదగిన కాలం

ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక చర్యల్లో భాగంగా కాంగోలో ఆరేళ్లు పనిచేశారు ఖురేషీ. అక్కడ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణను పర్యవేక్షించారు. ఒకవైపు శాంతిపునరుద్ధరణ ప్రయత్నాలు చేస్తూనే, మరోవైపు సేవాకార్యక్రమాలకుప్రాధాన్యత ఇచ్చేవారు.'ఘర్షణాత్మక ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలు నాకు గర్వకారణం' అంటారు ఖురేషీ. ఖురేషీలోని నాయకత్వ లక్షణాలు, చొరవ, ధైర్యసాహసాలను అప్పటి ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ బిపిన్ రావత్ గుర్తించారు. 'సైన్యంలో పురుష, మహిళా అధికారులు అనే తేడా లేదు. జెండర్‌ప్రాతిపదికన కాకుండా బాధ్యతను భుజాన వేసుకునే సామర్థ్యం, నాయకత్వ లక్షణాల వల్లే ఆమె ఎంపిక జరిగింది' అన్నారు రావత్. భారత పార్లమెంట్ పై ఉగ్రవాదుల దాడి తర్వాత చేపట్టిన 'ఆపరేషన్ పరాక్రమ్'లో ఖురేషీ కీలక పాత్ర పోషించారు. ఆమె ధైర్యసాహసాలకు గాను జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ప్రశంసలు అందుకున్నారు. కుటుంబ నేపథ్యం ఖురేషీకి సైన్యంలో పనిచేయాలనే లక్ష్యాన్ని ఇచ్చింది. విద్యానేపథ్యం విమర్శనాత్మక ఆలోచన దృష్టిని ఇచ్చింది. సమస్య పరిష్కారానికి శాస్త్రీయ దృష్టిని అందించింది.

## ఆకాశ పుత్రిక

ఆకాశంలో కనిపించే విమానాలను చూస్తూ అందరు పిల్లల్లాగే చప్పట్లు కొడుతూ తెగ సంతోషించేది వ్యోమికా సింగ్. ఆ సంతోషానికి లక్ష్యం కూడా తోడైంది. ఆకాశంలో దూసుకు పోవాల్సిందే! 'నేను ఆరవ తరగతిలో ఉన్నప్పుడే పైలట్ కావాలనుకున్నాను. ఆకాశాన్ని సొంతం చేసుకోవాలనుకున్నాను. మా పేర్ల అర్థాల గురించి క్లాసులో మాట్లాడుకుంటున్నప్పుడు వ్యోమిక... నీ పేరుకు అర్థం ఆకాశ పుత్రిక అని అరిచారో ఎవరో. దీంతో పైలట్ కావాలనే కోరిక మరింత బలపడింది' అని ఒక టీవీ షోలో బాల్య జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నారు వ్యోమికా సింగ్.

## ఎన్‌సీసీ పునాదిపై...

ఇంజినీరింగ్ చేస్తున్నప్పుడు ఎన్‌సీసీలో చేరిన వ్యోమికాకు సైనిక క్రమశిక్షణ అలవడింది. భారత వైమానిక దళంలో హెలికాప్టర్ పైలట్‌గా తన కలను నిజం చేసుకున్న వ్యోమిక 2019లో ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబంలో సాయుధ దళాల్లో చేరిన మొదటి వ్యక్తిగా వ్యోమిక గుర్తింపు పొందారు. జమ్మూకశ్మీర్, ఈశాన్యప్రాంతాలతో సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో చేతక్, చీతాలాంటి హెలికాప్టర్‌లు 2,500 గంటలకు పైగా నడిపిన అనుభవం ఆమెకు ఉంది. 2021లో 21,650 అడుగుల ఎత్తులో ఉన్న మణిరంగ్ పర్వతారోహణ యాత్రలో పాల్గొన్నారు. కమాండర్ వ్యోమికా సాహసాన్ని, అంకితభావాన్ని చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌తో సహా సీనియర్ డిఫెన్స్ అధికారులు గుర్తించారు. 2020లో అరుణాచల్‌ప్రదేశ్‌లో కీలక రెస్క్యూ ఆపరేషన్‌కు నేతృత్వం వహించి, విపత్కర పరిస్థితుల్లో ఉన్న పౌరులను సురక్షితప్రాంతాలకు తరలించారు. ఈశాన్య భారతంలో వరద సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్నారు. విపత్కర పరిస్థితులు ఎదురైనా చెరగని చిరునవ్వు ఆమె సొంతం. ప్రకృతి కల్లోలాలకు వెరవకుండా బాధితులకు అండగా ఉండడం ఆమె నైజం.

## ఆ ఇద్దరు... ది స్పిరిట్ ఆఫ్ ఇండియా

కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. వివిధ పార్టీల నేతలు వీరిని అభినందించారు. 'ఇది కేవలం బ్రీఫింగ్ మాత్రమే కాదు. సాహసోపేతమైన ప్రకటన. ప్రతి యుద్ధంలో, ప్రతి మిషన్‌లోనూ మహిళలు ముందుండి నడిపిస్తారు' అని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ట్వీట్ చేశారు. 'విలేకరుల సమావేశంలో ఎవరు ఉన్నారో గుర్తుంచుకోండి. వారు... ఇండియన్ ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ, వైమానికి దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. భుజం భుజం కలిపి ఒకే జెండాను మోస్తున్నారు. ఇది భారతదేశం. ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. ఐక్యత, శాంతి ముందు విద్వేషానికి మాటలు ఉండవు' అని యాక్టివిస్ట్, రైటర్ గుర్మెహర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# సుదర్శన చక్రమే రక్ష

## దాయాది దాడులను తుత్తునియలు చేసిన గగనతల రక్షణ వ్యవస్థ
## పాక్ క్షిపణులు, డ్రోన్లను గాల్లోనే పేల్చేసిన అధునాతన ఆయుధ వ్యవస్థ

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముష్కరమూకల శిబిరాలు, స్థావరాలను భారత సాయుధబలగాలు నేలమట్టం చేయడంతో వెర్రెక్కిపోయి పాకిస్తాన్ ప్రయోగించిన క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థ 'సుదర్శన చక్ర' అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంది. రక్షణ చట్రంగా యావత్ భారతగగనతలాన్ని శత్రు దుర్భేద్యంగా మార్చేసింది. పాక్ మిస్సైళ్లను క్షణాల్లో పేల్చేసి దాని వైమానిక బలగాలను అయోమయానికి గురిచేసిన ఎస్%-%400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ 'సుదర్శన చక్ర' గురించే ఇప్పుడు అంతటా చర్చ మొదలైంది. విభిన్నమైన రాడార్లు, క్షిపణుల సమన్వయంతో పనిచేసి ప్రత్యర్థుల ఫైటర్ జెట్స్, రాకెట్లు, మానవ రహిత విమానాలను కూల్చేసే వ్యవస్థగా ప్రపంచంలోనే గొప్ప ఆయుధ వ్యవస్థగా పేరొందింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వివిధ రకాల ఆయుధాలను సమ్మిళితం చేసిన సమష్టి ఆయుధ వ్యవస్థ ఇది. శత్రు క్షిపణులు కనీసం నేలనైనా తాకకుండా మార్గమధ్యంలోనే ముక్కలుచెక్కలు చేసేస్తున్న ఈ సుదర్శన చక్ర విశేషాలు ఓసారి చూద్దాం...

## ఏమిటీ చక్ర?

రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు భారత బలగాలు 'సుదర్శన చక్ర' అని నామకరణం చేశాయి. పురాణాలు, ఇతిహాసాల ప్రకారం విష్ణుమూర్తి సుదర్శన చక్రం మహాశక్తివంతం. ఒకసారి ప్రయోగిస్తే శత్రుసంహారం జరగాల్సిందే. సుదర్శన చక్రం అమేయ శక్తికి, విజయానికి, అసాధారణ వేగానికి, శత్రు వినాశకానికి మారుపేరు. అందుకే ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థకు ఈ పేరు పెట్టారు. శత్రుసైన్యం నుంచి దూసుకొస్తున్న క్షిపణులను 'సుదర్శన చక్ర'లోని క్షిపణులు విజయవంతంగా అడ్డుకుంటాయి. మార్గమధ్యంలోనే పేల్చేస్తాయి. ఒకేసారి వేర్వేరు ప్రాంతాలపై రక్షణచట్రంగా నిఘా పెట్టడం 'సుదర్శన చక్ర' ప్రత్యేకత.

## వాయుసేనతో అనుసంధానం

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వారి కమాండ్ అండ్ కంట్రోల్ నెట్‌వర్క్‌తో ఈ వ్యవస్థ అనుసంధానమై ఉంటుంది. ఒక చోట నిలిపి ఉంచిన ఈ వ్యవస్థలో రెండు ఆయుధసహిత వాహనాలు(బ్యాటరీలు) ఉంటాయి. ఒక్కో దాంట్లో ఆరు లాంచర్లు ఉంటాయి. వీటితోపాటు




అధునాతన రాడార్ వ్యవస్థ, కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఒక్కో వాహనం నుంచి గరిష్ఠంగా 128 క్షిపణులను ప్రయోగించవచ్చు. ఇలాంటి పెద్ద వ్యవస్థలను ఐదింటిని ఇప్పటికే రష్యా నుంచి కొనుగోలు చేసి సరిహద్దుల వెంట అత్యంత వ్యూహాత్మక ప్రదేశాల్లో భారత్ సంస్థించేసింది. ఈ వ్యవస్థలే బుధవారం అర్ధరాత్రి దాటాక పాకిస్తాన్ నుంచి దూసుకొచ్చిన పలు రకాల క్షిపణులు, డ్రోన్లను నేలకూల్చాయి. సుదర్శన చక్ర లాంఛర్ వాహనాలను ఎప్పటికప్పుడు అవసరమైన చోటుకు సులభంగా తరలించవచ్చు. వీటి జాడను శత్రు దేశాల రాడార్‌లు అస్సలు కనిపెట్టలేవు.

## అన్ని రకాలుగా రక్షణ

శత్రు దేశాల స్టెల్త్ విమానాలు, యుద్ధ విమానాలు, ఆత్మాహుతి డ్రోన్లు, క్రూజ్, బాలిస్టిక్ క్షిపణుల రాకను గగనతలంలో ఉండగానే ఈ సుదర్శన చక్ర వ్యవస్థ పసిగడుతుంది. ఆ క్షిపణులు, డ్రోన్లు ఏ మార్గంలో వస్తున్నాయి? ఎంత వేగంతో వస్తున్నాయి? ఒకేసారి ఎన్ని వస్తున్నాయి? ఏఏ ప్రాంతాలపై పడొచ్చు? అనే వివరాలను కొన్ని సెకన్ల వ్యవధిలోనే ఇవి అత్యంత ఖచ్చితత్వంతో అంచనావేయగలవు. వెంటనే వాయుసేన అధికారులు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా లాంఛర్‌ల నుంచి క్షిపణులను ఈ వ్యవస్థ ప్రయోగిస్తుంది. ఈ క్షిపణులు శత్రు ఆయుధాలను గాల్లోనే తుత్తునియలు చేస్తాయి. ఒకే దిశ నుంచి వచ్చే శత్రు క్షిపణులను మాత్రమే కాదు వేర్వేరు దిశల నుంచి దూసుకొచ్చే క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులను ఈ వ్యవస్థ ఒకేసారి పసిగట్టి ఒకేసారి వాటిని నిలువరించేందుకు ఎక్కువ సంఖ్యలో క్షిపణులను భిన్న దిశల్లో ప్రయోగించగలదు.

## ఎక్కడ మోహరించారు?

పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న రాష్ట్రాల్లో ఈ ఆయుధ వ్యవస్థను భారత్ మోహరించింది. నాలుగు 'సుదర్శన చక్ర' వ్యవస్థలను భారత్ మోహరించింది. వందల కిలోమీటర్ల విస్తీర్ణంపై కేవలం ఒక్క స్క్వాడ్రాన్ నిఘా పెట్టగలదు. జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల గగనతల నిఘాపై ఒకటి, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలపై మరొటి మోహరించినట్లు తెలుస్తోంది. చైనా సైతం తరచూ కయ్యానికి కాలు దువ్వుతున్న నేపథ్యంలో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల్లోనూ సుదర్శన చక్రను సిద్ధంగా ఉంచినట్లు రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ఏకంగా 600 కిలోమీటర్ల దూరం నుంచి దూసుకొచ్చే శత్రు క్షిపణులను ఇది ముందే పసిగట్టగలదు. వెంటనే ప్రయాణం మొదలెట్టి గరిష్ఠంగా 450 కిలోమీటర్ల దూరంలోనే వాటిని నేలకూల్చగలదు. ఒకేసారి భిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యంత వేగంగా, చాకచక్యంగా పని పూర్తిచేయగలదు. తికమకపెట్టే శత్రుదేశాల 'ఏమార్చే' వ్యవస్థలు ఈ సుదర్శన చక్రను మభ్యపెట్టలేవు. గగనతలంపై 360 డిగ్రీల కోణంలో ఇది నిఘా పెట్టగలదు. తన కనుసన్నల్లోకి ఏ చిన్నపాటి వస్తువు ఆకాశంలోకి ప్రవేశించినా దాని పరిమాణం, పథాన్ని పసిగట్టి వెంటనే క్షిపణిని ప్రయోగించి ధ్వంసంచేయగలదు. ప్రపంచంలోని అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థల్లో ఇదీ ఒకటి.

## సుదూరాలు సురక్షితం

జామింగ్ వంటి వ్యతిరేక వ్యూహాలను తట్టుకోగలదు. ఒకేసారి బహుళ లక్ష్యాలను ఎంచుకుని పనిచేస్తుంది. అత్యంత సుదూరాలు, సువిశాల ప్రాంతాలకు రక్షణగా నిలుస్తుంది. గగనతల లక్ష్యాలను కేవలం భూతలం మీద నుంచే గురిపెట్టి ఛేదించగలదు. ముఖ్యంగా దీర్ఘశ్రేణి అస్త్రాలను నిర్వీర్యంచేయగలదు. రష్యా నుంచి కొనుగోలు తర్వాత వీటి రాకతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైంది.

# గాల్లో దీపం పాక్ గగనతలం

## భారత క్షిపణుల రాకను పసిగట్టలేకపోయిన పాక్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు
## చైనా తయారీ ఆయుధ వ్యవస్థలపై పూర్తిగా ఆధారపడిన పాక్
## తరచూ మొరాయిస్తూ, రిపేర్లమయమైన వ్యవస్థ

**(లోకల్ గైడ్):**పాకిస్తాన్‌పై ప్రళయ భీకరంగా భారత వైమానిక బలగాలు దాడి చేస్తుంటే ఆ దేశ రక్షణ వ్యవస్థ చేష్టలుడిగి చూసిందన్న వార్త నేపథ్యంలో అసలు ఈ ధూర్తదేశ గగనతలానికి రక్షణ ఉందా? ఉంటే ఎలాంటి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను పాకిస్తాన్ మోహరించిందనే సందేహాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. శతఘ్నులు, యుద్ధ విమానాలు మొదలు జలాంతర్గాములదాకా చాలా రకాల ఆ యుధాలపై పాకిస్తాన్ చైనా మీదనే ఆధారపడు తోంది. గగనతల రక్షణ వ్యవస్థలను సైతం చైనా నుంచే కొనుగోలు చేసింది. పాకిస్తాన్ మోహరించిన హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-16 గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ నాశనంచేసింది. ము ఖ్యంగా లాహోర్, సియాల్‌కోట్‌లలో మోహరించిన హెచ్‌క్యూ-9పీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను భారత వైమానిక దళాలు ధ్వంసంచేశాయి. చైనా తన కోసం తయారుచేసుకున్న హెచ్‌క్యూ-9 రకం వ్యవస్థను పాకిస్తాన్ కోసం కాస్త మార్పులు చేర్పులుచేసి ఆ దేశానికి అమ్మేసింది. "రష్యా తయారుచేసిన ఎస్-300 మిస్సైల్ వ్యవస్థను చైనా తయారీ హెచ్‌క్యూ-9 క్షిపణి వ్యవస్థ పోలి ఉంటుంది. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్సుపై భారత క్షిపణులు విరుచుకుపడుతున్నా పాకిస్తాన్ గగనతల రక్షణవ్యవస్థలు ఏమాత్రం పసిగట్టలేక పోయాయి. ఇది పూర్తిగా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ వైఫల్యాన్ని అద్దంపడుతోంది" అని యుద్ధరంగ నిపుణుడు సందీప్ ఉన్నిథాన్ చెప్పారు. " దూసుకొస్తున్న శత్రుదేశాల క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లను ముందుగా కనిపెట్టాల్సిన గురుతర, కీలక బాధ్యత ఈ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలదే. రక్షణ, వైమానిక స్థావరాల రక్షణకు ఇదే ప్రాణం. అలాంటి వ్యవస్థలే విఫలమైన నేపథ్యంలో త్వరలో భారత్ జరపబోయే దాడులను అడ్డుకునే వ్యవస్థ ఇక లాహోర్, సియాల్‌కోట్ వంటి చోట్ల లేదనే చెప్పాలి" అని ఉన్నిథాన్ వ్యాఖ్యానించారు.

## అంతా మేకపోతు గాంభీర్యం



భారత్ దాడి చేస్తే ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని పాకిస్తాన్ గతంలోనే ప్రకటించింది. తమ వైమానిక, క్షిపణి విధ్వంసక వ్యవస్థలను వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరించామని, ఎలాంటి దాడినైనా ఎదుర్కొనే సత్తా తమకు ఉందని ఇన్నాళ్లూ పాకిస్తాన్ చేసిన భీష్మ ప్రతిజ్ఞలన్నీ కేవలం మేకపోతు గాంభీర్యమని బుధవారం నాటి భారతదాడితో తేలిపోయింది. అరగంటలోపు రెండు డజన్లకుపైగా క్షిపణులతో భారత్ విరుచుకుపడుతుంటే వాటిని పాక్ గగనతల వ్యవస్థలు అడ్డుకోలేకపోయాయి. మూడేళ్ల క్రితం అత్యాధునిక బ్రహ్మోస్‌కు సంబంధించిన డమ్మీ క్షిపణి పొరపాటున పాకిస్తాన్ గగనతలంలోకి దూసుకెళ్లినప్పుడు కూడా పాక్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ దానిని కూల్చలేకపోయాయి. అటుగా మన క్షిపణి వెళ్లిన విషయాన్ని మొదట స్వయంగా భారతే ప్రకటించింది. ఇప్పుడు లాహోర్, సియాల్‌కోట్‌లోనూ ఇదే వైఫల్యం పునరావృతమైంది. 2019లో భారత వైమానిక దాడులు చేసిన బాలాకోట్‌లో ముష్కరుల స్థావరాలను నేలమట్టంచేసింది. ఆరోజు సైతం భారత గగనతల సంచారాన్ని పాక్ గగనతల వ్యవస్థలు ఏమాత్రం కనిపెట్టలేకపోయాయి.

## వేధిస్తున్న సాంకేతిక సమస్యలు

చైనా తయారీ రక్షణ వ్యవస్థలు తరచూ మొరాయి స్తుండటం, రిపేర్లమయం కావడం పాకిస్తాన్‌కు పెద్ద సమస్యగా తయారైంది. పాకిస్తాన్ తన రక్షణవ్యవ స్థలకు భారీగా నిధులను కేటాయించలేకపో వడమూ ఇందుకు ప్రధాన కారణం. ఉన్న ఆయ్యు దాలతోనే ఎలాగోలా పాక్ సాయుధబలగాలు నెట్టుకొస్తున్నట్లు తెలుస్తోంది. గగనతల రక్షణ వ్యవ స్థలను వాస్తవానికి ఎప్పటికప్పుడు ఆధునీకరించుకోవాలి. ఇప్పటికే పేదరికం, ద్రవ్యోల్బణం, అప్పులతో కుదేలైన పాకిస్తాన్‌కు ఎప్పటికప్పుడు కొత్త వ్యవస్థను కొనే ఆర్థిక దమ్ము లేదు. ఇవన్నీ కలిసి ఇప్పుడు దాని గగనతల రక్షణ వ్యవస్థను మరింత నిర్వీర్యం చేస్తున్నాయి.

## పాకిస్తాన్ వద్ద ఉన్న వ్యవస్థలేంటి?

హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-9బీఈ, ఎఫ్ డీ-2000, హెచ్‌క్యూ-16ఎఫ్ఈ గగనతల రక్షణ వ్యవస్థలపై పాక్ ఆధారపడుతోంది. వీటితోపాటే పాతతరం ఎల్‌వై-80, ఎఫ్ఎం-90 రకాలూ ఎంతోకొంత పాక్‌కు సాయపడుతున్నాయి. 40 కిలోమీటర్ల స్థాయిలో లక్ష్యాలను ఛేదించడానికి ఎల్‌వై-80ను పాక్ వాడుతోంది. మే 7వ తేదీ అర్ధరాత్రి దాటాక భారత్ చేసిన దాడిలో హెచ్‌క్యూ-16 వ్యవస్థ నాశనమైంది. చైనా నుంచి 2021లో హెచ్‌క్యూ-9పీ దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థను దిగుమతి చేసుకుంది. తమ గగనతలంలోకి వచ్చిన శత్రు క్షిపణులను 125 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి నేలమట్టంచేయగలదు. యుద్ధ విమానాలనూ అడ్డుకోగలదు.




# సౌతాఫ్రికా ఆల్ ఫార్మాట్ కోచ్‌గా షుక్రి కాన్రాడ్



సౌతాఫ్రికా సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు ఆల్ ఫార్మాట్ హెడ్ కోచ్‌గా షుక్రి కాన్రాడ్ నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని క్రికెట్ సౌతాఫ్రికా (మే 9) ప్రకటించింది. కాన్రాడ్ 2023 నుంచి సౌతాఫ్రికా టెస్ట్ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. తాజాగా అతనికి పరిమిత ఓవర్ల ఫార్మాట్ల పగ్గాలు కూడా అప్పజెప్పారు. ఏప్రిల్ వరకు సౌతాఫ్రికా పరిమిత ఓవర్ల జట్లకు హెడ్ కోచ్‌గా రాబ్ వాల్టర్ ఉండేవాడు. వాల్టర్ తన పదవీకాలం ముగియండతో రాజీనామా చేశాడు. ఆల్ ఫార్మాట్ హెడ్ కోచ్‌గా కాన్రాడ్ 2027 వన్డే వరల్డ్‌కప్ వరకు కొనసాగుతాడు. ఆ ఏడాది వరల్డ్‌కప్‌కు సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమివ్వనున్నాయి. కాన్రాడ్ ఆధ్వర్యంలో సౌతాఫ్రికా టెస్ట్ జట్టు ఈ దఫా (2023-25) డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. వచ్చే నెలలో లార్డ్స్‌లో జరుగబోయే ఫైనల్లో సౌతాఫ్రికా ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

ఆల్ ఫార్మాట్ కోచ్‌గా నియమితుడు కావడంపై కాన్రాడ్ సంతోషం వ్యక్తం చేశాడు. 58 ఏళ్ల కాన్రాడ్ సౌతాఫ్రికా జాతీయ జట్టు తరఫున ఎలాంటి మ్యాచ్‌లు ఆడనప్పటికీ.. కోచింగ్‌లో అతనికి మంచి అనుభవం ఉంది. కాన్రాడ్ దేశవాలీ క్రికెట్‌లో వెస్ట్రన్ ప్రావిన్స్‌కు ఆడేవాడు. 1985-91 మధ్య కాలంలో అతను 9 మ్యాచ్‌లు ఆడి 324 పరుగులు, 13 వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం చాలా మంది సౌతాఫ్రికా ఆటగాళ్లు ఐపీఎల్ కోసం భారత్‌లో ఉన్నారు. అయితే క్యాష్ రిచ్ లీగ్ రద్దు కావడంతో (భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా) అంతా స్వదేశానికి తిరుగు ముఖం పట్టారు.

# యూ టర్న్ తీసుకున్న యశస్వి జైస్వాల్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ మనసు మార్చుకున్నాడు. దేశవాలీ క్రికెట్‌లో గోవాకు ఆడాలనుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నాడు. జైస్వాల్ కొద్ది రోజుల కిందట ముంబై నుంచి గోవాకు వలస వెళ్లాలని (దేశవాలీ క్రికెట్) నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా అతను ముంబై క్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడి తెచ్చి మరీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) పొందాడు. తాజాగా ఈ విషయంలో జైస్వాల్ యూ టర్న్ తీసుకున్నాడు. తిరిగి తాను ముంబైకే ఆడాలని నిర్ణయించుకున్నట్లు ఎంసీఏకు ఈ-మెయిల్ ద్వారా సందేశాన్ని పంపాడు. వారు జారీ చేసిన ఎన్‌వోసీని వెనక్కు తీసుకోవాలని కోరాడు. గోవాకు వలస వెళ్లాలనుకున్న తన ప్రణాళికను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపాడు.

ఈ దేశవాలీ సీజన్‌లో సెలెక్షన్‌కు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశాడు. ఎంసీఏ తిరిగి తనను ముంబైకి ఆడేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశాడు. ఎంసీఏ ఇచ్చిన ఎన్‌వోసీని బీసీసీఐకి కానీ గోవా క్రికెట్ అసోసియేషన్‌కు కాని సమర్పించలేదని తెలిపాడు. కాగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో పుట్టిన జైస్వాల్.. ముంబై తరఫున దేశవాలీ క్రికెట్ ఆడి టీమిండియాలో, ఐపీఎల్‌లో చోటు దక్కించుకున్నాడు. వ్యక్తిగత కారణాల చేత తనకు జీవితాన్ని ఇచ్చిన ముంబై క్రికెట్ అసోసియేషన్‌నే వదిలి వెళ్లాలనుకున్న జైస్వాల్ ఎందుకో తిరిగి మనసు మార్చుకున్నాడు. వాస్తవానికి గోవా క్రికెట్ అసోసియేషన్ జైస్వాల్‌కు కెప్టెన్సీ ఆశ చూపి తమవైపు మళ్లేలా చేసుకుంది. అయితే ఏమైందో ఏమో తెలీదు కానీ, అతను తిరిగి పాత జట్టు ముంబైకే ఆడాలనుకుం?టున్నాడు. జైస్వాల్‌కు ముంబై తరఫున ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆ జట్టు తరఫున ఫార్మాట్లకతీతంగా విశేషంగా రాణించాడు. 2018-19 రంజీ సీజన్‌లో తొలిసారి ముంబైకు ప్రాతినిధ్యం? వహించిన జైస్వాల్.. అతి తక్కువ వ్యవధిలో చాలా పాపులర్ అయ్యాడు. ముంబై తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 60కి పైగా సగటుతో 13 సెంచరీలు, 12 అర్ద సెంచరీల సాయంతో 3712 పరుగులు చేశాడు. ఇందులో డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి. 2019-20 సీజన్‌లో ముంబై తరఫున లిస్ట్-ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన జైస్వాల్.. విజయ్ హజారే ట్రోఫీలో జరిగిన ఓ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేశాడు. ఈ ప్రదర్శన కారణంగానే జైస్వాల్‌కు ఐపీఎల్ ఛాన్స్ దక్కింది. 2020 సీజన్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జైస్వాల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత వెనుతిరిగి చూసుకోని జైస్వాల్ ఫార్మాట్లకతీతంగా దేశవాలీ క్రికెట్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో చెలరేగిపోతున్నాడు.

# ఐపీఎల్ 2025 నిరవధిక వాయిదా.. అధికారిక ప్రకటన



భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 నిరవధికంగా వాయిదా పడింది. ఈ మేరకు బీసీసీఐ ఇవాళ (మే 9) అధికారిక ప్రకటన విడుదల చేసింది. వేదిక, తదుపరి షెడ్యూల్ వివరాలు త్వరలో వెల్లడిస్తామని బీసీసీఐ పేర్కొంది. యుద్ధ పరిస్థితుల్లో లీగ్ నిర్వహించలేమని బీసీసీఐ చెప్పింది. దేశ రక్షణ, ఆటగాళ్ల భద్రతే తమ ప్రాధాన్యత అని బోర్డు ఉన్నతాధికారి వివరించారు.

ఉద్రిక్తతల కారణంగా పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ రద్దు

నిన్న (మే 8) ధర్మశాల వేదికగా పంజాబ్-ఢిల్లీ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ రద్దైంది. షెడ్యూల్ ప్రకారం ప్రారంభమైన మ్యాచ్‌ను బ్లాక్ అవుట్ ప్రకటించడంతో అత్యవసరంగా రద్దు చేశారు. తొలుత ఫ్లడ్ లైట్ల సమస్య కారణంగా మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఐపీఎల్ వర్గాలు.. ఆతర్వాత అసలు విషయాన్ని వెల్లడించాయి. పాక? దాడులను తెగబడే అవకాశాలు ఉండటంతో ముందు జాగ్రత్త చర్యగా మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు ఐపీఎల్ చీఫ్ అరుణ్ ధుమాల్ ప్రకటించాడు.మ్యాచ్ రద్దు ప్రకటన వచ్చిన వెంటనే ఆటగాళ్లంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని స్టేడియాన్ని వీడారు. ఆటగాళ్లతో పాటు ఇరు జట్ల బృందాలను హుటాహుటిన ప్రత్యేక ట్రయిన్ ద్వారా పఠాన్‌కోట్ గుండా ఢిల్లీకి తరలించారు. మ్యాచ్ ఆగిపోయే సమయానికి తొలుత బ్యాటింగ్ చేస్తున్న పంజాబ్ స్కోర్ 122/1గా (10.1 ఓవర్లలో) ఉండింది. పంజాబ్ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య (34 బంతుల్లో 70బీ 5 ఫోర్లు, 6 సిక్సర్లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (28 బంతుల్లో 50 నాటౌట్‌బీ 7 ఫోర్లు) భారీ షాట్లతో విధ్వంసం సృష్టించారు.

### ఏం జరిగిందంటే..?

ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడి 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటన తర్వాత కొద్ది రోజుల కామ్‌గా ఉన్న భారత్.. ఈ మంగళవారం? అర్ధరాత్రి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ పేరిట సాగిన ఈ ప్రతి దాడిలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడింది. రాకెట్లు, మిస్సైళ్లతో జనావాసాలను టార్గెట్ చేసింది. పాక్ దుశ్చర్యకు భారత్ సైతం ధీటుగా బదులిస్తోంది. భారత బలగాలు పాక్ మిస్సైల్లను గాల్లోనే పేల్చేస్తున్నాయి. సమాంతరంగా పాక్‌లోని కీలక నగరాలపై డ్రోన్లతో విరుచుకుపడుతున్నాయి. ఇప్పటికే భారత బలగాలు పాక్‌ను కోలుకోలేని దెబ్బతీశాయి. అయినా పాక్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ.. కాల్పులకు పాల్పడుతూనే ఉంది.

# రోహిత్ రిటైర్.. ఆ నలుగురిలో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ ఎవరు?



మూడేళ్లకు పైగా సాగిన టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్సీని వదులుకుంటూ రిటైర్మెంట్ ప్రకటించేశాడు రోహిత్ శర్మ. మరి అతడి స్థానంలో కెప్టెన్ ఎవరు? సీనియర్ విరాట్ కోహ్లి మళ్లీ పగ్గాలు చేపట్టడు.. శ్రేయస్ అయ్యర్ కు మంచి పేరే ఉన్నప్పటికీ ప్రస్తుతం అతడు టెస్టు జట్టులో లేడు. మేటి పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు గాయాల బెడద ఉంది.. బ్యాటర్ కేఎల్ రాహుల్ పదేళ్లుగా జట్టులో ఉంటున్నా తనదైన ముద్ర వేయలేకపోయాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ ఇటీవల దారుణంగా విఫలం అవుతున్నాడు. పైగా ఇతడి షాట్ సెలక్షన్ పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. కోహ్లి తప్ప పైన పేర్కొన్న వారి నుంచే టెస్టులకు కొత్త కెప్టెన్ ను ప్రకటించాల్సి ఉంది. ఇంగ్లండ్ తో నెల రోజుల్లో ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ మొదలుకానుంది. అంటే.. ఐపీఎల్ ముగిసీ ముగియగానే ఇంగ్లండ్ బయల్దేరాల్సి ఉంటుంది. దీంతో తక్షణమే కెప్టెన్ ప్రకటన చేయాలి. క్రికెట్ పండితుల అంచనా ప్రకారం చూస్తే ప్రస్తుతం యువ ఓపెనర్ శుబ్ మన్ గిల్ కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ ను గిల్ అద్భుతంగా నడిపిస్తున్నాడు. స్వయంగా రాణిస్తూ దాదాపు ప్లేఆఫ్స్ చేర్చేశాడు. 25 ఏళ్ల కుర్రాడు కాబట్టి గిల్ కే టెస్టు కెప్టెన్సీ దక్కొచ్చు. వన్డే ఫార్మాట్ లో జరిగిన ఇటీవలి చాంపియన్స్ ట్రోఫీలోనూ గిల్ వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు. అంతకుముందు జింబాబ్వే టూర్ లో టి20లకు కెప్టెన్సీ కూడా చేశాడు. ఐపీఎల్ ప్రదర్శననూ చూశారు కాబట్టి గిల్ కు టెస్ట్ కెప్టెన్సీ దక్కినట్లే. వాస్తవానికి రోహిత్ స్థానంలో మరో యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరు మొన్నటివరకు టెస్టు కెప్టెన్సీకి వినిపించింది. అయితే, జైశ్వాల్ పై ఇంకా నమ్మకం కుదరలేదు. ఆస్ట్రేలియాలో డిసెంబరు-జనవరిలో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో మొదటి టెస్టులో గెలిపించి, ఐదో టెస్టులో కెప్టెన్సీ చేసిన (గాయంతో వైదొలగాడు) పేసర్ బుమ్రాను కెప్టెన్ చేయొచ్చు కానీ, అతడికి గాయాల సమస్య ఉంది. శ్రేయస్ అయ్యర్ తిరిగొస్తే కేఎల్ రాహుల్ కు టెస్టు జట్టులో చోటే కచ్చితం అని చెప్పలేం. రాహుల్ ను జట్టులో ఉంచాలంటే పంత్ ను తప్పించాలి. టెస్టుల్లో పంత్ వైపే సెలక్టర్లు మొగ్గుచూపుతారు. ఓ పోల్ ప్రకారం బుమ్రా (29.63 శాతం) టెస్టు కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. రాహుల్ (27.78), గిల్ (28.79) చాలా దగ్గరగా ఉన్నారు. పంత్ (4.63) దగ్గరలో కూడా లేదు. పంత్ కంటే వీళ్లెవరూ కాదు (9.26) అనే అభిప్రాయానికే ఎక్కువ ఓట్లు రావడం గమనార్హం. సెలక్టర్ల అభిప్రాయం ప్రకారం కచ్చితంగా గిల్ కే టెస్టు కెప్టెన్సీ దక్కుతుందని తెలుస్తోంది.




# పాక్ ఎప్పటికీ మరిచిపోలేని సమాధానం ఇస్తాం..

బ్యాట్ పట్టుకుని గ్రౌండ్‌లోకి దిగాడంటే.. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించే టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు.. సమయానుకూలంగా ట్వీట్లు చేస్తూ.. కొన్ని సార్లు నవ్వులు పూయిస్తారు.. ఆలోచించపజేస్తారు.. సూచనలు, సలహాలు.. ఇలా ఎన్నో ఉంటాయి.. అయితే, భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగే ఇచ్చాడు ఈ టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్.. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పాక్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు వీరేంద్ర సెహ్వాగ్.. పాక్ యుద్ధం కోరుకుంది.. దానికి భారత్ సరైన గుణపాఠం చెబుతుందని పేర్కొన్నాడు.. 'ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు పాకిస్తాన్ మౌనంగా ఉండాలి.. కానీ, ఆ అవకాశాన్ని వదులుకొని యుద్ధం కోరుకుంటుంది.. ఉగ్రవాదుల ఆస్తులను రక్షించడమే కాదు.. వారి గురించి ఎక్కువగా మాట్లాడటం చేశారు.. దానికి భారత భద్రతా దళాలు తప్పకుండా సరైన సమాధానం ఇస్తుంది.. పాకిస్తాన్ ఎప్పటికీ మరిచిపోలేని రీతిలో ఉంటుంది' అంటూ ట్వీట్ చేశారు వీరేంద్ర సెహ్వాగ్.. కాగా, పహల్గామ్ ఉగ్రదాడితో రగిలిపోయిన భారత్.. ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయగా.. పాక్ మాత్రం భారత్‌పై దాడికి దిగడం మొదలుపెట్టింది.. రెచ్చగొట్టేలా క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను రంగంలోకి దించింది.. అయితే, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న భారత ఆర్మీ.. వాటన్నింటినీ తిప్పికొడుతోన్న విషయం విదితమే..




# ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండండి.. నకిలీ వార్తలను వ్యాప్తి చేయకండి..!



భారత్-పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలలో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా, భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరిట పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా జమ్మూ కశ్మీర్ తో పాటు ఇతర ప్రాంతాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది. కానీ, భారత భద్రతా దళాలు ఆ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. ఆ తర్వాత భారత్ మళ్లీ పాక్‌పై సమాధానాత్మక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. అయితే, వీటిలో చాలావరకు వీడియోలు నకిలీవని %ూ×% సాంకేతికత ద్వారా తయారైనవని ఫ్యాక్ట్ చెకర్లు వెల్లడిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో భారత వన్డే క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ భారత సాయుధ దళాలపై తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నౌకాదళానికి తన మద్దతును తెలియజేశారు. ప్రతి క్షణం, ప్రతి నిర్ణయం తీసుకునేటప్పుడు మన భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం పట్ల నాకు గర్వంగా ఉంటుంది. మన యోధులు దేశ గౌరవాన్ని కాపాడేందుకు నిలబడి ఉన్నారని రోహిత్ శర్మ తెలిపారు. అంతేగాక, భారత ప్రజలందరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలనీ, ఫేక్ న్యూస్‌ను నమ్మకూడదనీ, దానిని పంచుకోకూడదనీ తెలిపారు. అలాగే ప్రతీ భారతీయుడు బాధ్యతగా ఉండాలి. ఏదైనా అప్రమత్తత లేకుండా నమ్మే ఫేక్ న్యూస్ వల్ల అనవసర భయం, అపోహలు వ్యాపిస్తాయని తెలిపారు. అందరూ సురక్షితంగా ఉండండి అంటూ రోహిత్ శర్మ తన ఖాతాలో తెలిపాడు. ఇక తాజాగా రోహిత్ శర్మ టెస్టుల నుండి రిటైర్ అవుతున్నట్లు తెలిపిన విషయం తెలిపిందే.

# కంగన ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



నేషనల్ అవార్డు విన్నర్ కంగనా రనౌత్ టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఎన్నో సినిమాలతో నటిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న కంగనా నుంచి రీసెంట్ గా ఆడియన్స్ ను ఇంప్రెస్ చేసే సినిమాలేవీ రాలేదు. ఎమర్జెన్సీ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమా చేస్తే ఆ సినిమా కంగనా ఆశలపై నీళ్లు చల్లింది.భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా ఈ సినిమాలో కంగనా కనిపించింది. ఈ సినిమాలో కంగనా నటనకు మంచి ప్రశంసలు వచ్చినప్పటికీ సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా తర్వాత కంగన నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే ఇప్పుడు కంగన ఓ హాలీవుడ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. బ్లెస్డ్ బి ది ఈవిల్ అనే హాలీవుడ్ సినిమాలో కంగన ఛాన్స్ అందుకున్నట్టు సమాచారం. హార్రర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కంగన టైలర్ పోజీ, స్కార్లెట్ రోజ్ స్టాలోన్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది.

లయన్ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ సమ్మర్ లోనే న్యూయార్క్ లో మొదలవనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం యూఎస్ఏలోనే జరుగుతుందట. గతంలో టైలింగ్ పాండ్, న్యూ మీ సినిమాలకు దర్శకత్వం వహించిన అనురాగ్ రుద్ర ఈ బ్లెస్డ్ బి ది ఈవిల్ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా కోసం పలువురు టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగన కొత్తగా ఏ బాలీవుడ్ సినిమానూ ఒప్పుకుంది లేదు.

# Cinema Review

# 'సింగిల్' మూవీ రివ్యూ

**సింగిల్ మూవీ రివ్యూ**
**నటీనటులు: శ్రీ విష్ణు-కేతిక శర్మ-ఇవానా-వెన్నెల కిషోర్**
**రాజేంద్ర ప్రసాద్ - వీటీవీ గణేష్ తదితరులు**
**సంగీతం: విశాల్ చంద్రశేఖర్**
**ఛాయాగ్రహణం: వేల్ రాజ్**
**మాటలు: భాను-నందు**
**నిర్మాతలు: విద్య కొప్పినీడి-భాను ప్రతాప-రియాజ్ చౌదరి**

కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: కార్తీక్ రాజు యువతకు మెచ్చే కామెడీ ఎంటర్టైనర్లతో ఆ వర్గంలో మంచి ఫాలోయింగ్ సంపాదించిన యువ నటుడు.. శ్రీ విష్ణు. అతను హీరోగా 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్ రాజు రూపొందించిన సినిమా.. సింగిల్. గీతా ఆర్ట్స్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను 'సింగిల్' ఏమేర అందుకుందో తెలుసుకుందాం పదండి.

కథ: విజయ్ (శ్రీ విష్ణు) ఒక బ్యాంకు ఉద్యోగి. వయసు మీద పడుతున్నా తన జీవితంలోకి అమ్మాయి రావట్లేదని.. ఎన్నాళ్లిలా సింగిల్ గా ఉండాలని ఫీలవుతుంటాడు. ఆ సమయంలోనే అతడి జీవితంలోకి ఒకేసారి ఇద్దరు అమ్మాయిలు వస్తారు. అందులో ఒకరు విజయ్ ప్రేమించిన పూర్వ (కేతిక శర్మ).. మరొకరు విజయ్ ని ప్రేమించిన హరిణి (ఇవానా). ఓవైపు పూర్వను మెప్పించడానికి గట్టిగా ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు హరిణిని వదిలించుకోవడానికి కూడా అంతే కష్టపడుతుంటడు విజయ్. మరి పూర్వ తనను ప్రేమించేలా విజయ్ చేసుకోగలిగాడా.. లేక హరిణికే అతను లొంగిపోయాడా.. ఈ ఇద్దరమ్మాయిలతో తన ప్రేమాయణం చివరికి ఎలాంటి మలుపు తిరిగింది.. ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ: జాతిరత్నాలు.. మ్యాడ్.. ప్రేమలు.. ఆయ్.. గత కొన్నేళ్లలో తెలుగు యువతను బాగా ఆకట్టుకున్న కామెడీ ఎంటర్టైనర్లు. వీటన్నింట్లో కామన్ గా కొన్ని విషయాలు కొన్ని కనిపిస్తాయి. వీటిలో చెప్పుకోవడానికి బలమైన కథంటూ ఏమీ ఉండదు. పెద్దగా సీరియస్ క్యారెక్టర్లు కూడా కనిపించవు. ఎమోషన్లని.. యాక్షన్ అని వేరే రసాలేమీ వాటిలో పులిమే ప్రయత్నం చేయలేదు. పాత్రలన్నీ నాన్ సీరియస్ గా కనిపిస్తాయి. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేయడం.. క్యారెక్టర్ల మధ్య జాలీగా అనిపించే కాన్వర్జేషన్లతో సన్నివేశాలను నడిపించడం.. ఎక్కువగా డైలాగుల మీదే ఫన్ జనరేట్ చేయడానికి ప్రయత్నించడం.. ఏ దశలోనూ కథను సీరియస్ గా మార్చకపోవడం ద్వారా ప్రేక్షకుల ముఖాల్లో చిరు నవ్వు చెదరనీయకపోవడం.. ఇదే టెంప్లేట్లో ఉంటాయి ఈ సినిమాలు. 'సింగిల్' సైతం ఈ ట్రెండును అనుసరించిన సినిమానే. రెండు గంటల పైగా నిడివి ఉన్న సినిమాలో కొన్ని నిమిషాలకు మించి సీరియస్ గా అనిపించని సినిమా ఇది. తొలి సన్నివేశం నుంచి చివరి సీన్ వరకు నవ్వించడమే ధ్యేయంగా సాగిన ఈ చిత్రంలో.. కామెడీ పంచులు బ్రహ్మాండంగా పేలాయి. ఓవైపు శ్రీ విష్ణు.. ఇంకోవైపు వెన్నెల కిషోర్ కలిసి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తారు. కథాకథనాలు సాధారణంగా అనిపించినా.. ఈ ఇద్దరి కామెడీ టైమింగ్ వల్ల.. ట్రెండీ డైలాగుల వల్ల 'సింగిల్' యువత మెచ్చే మాంచి టైంపాస్ ఎంటర్టైనర్ గా తయారైంది. %శ్రీంశీ =ఝఒ% - ఐకాన్ స్టార్ లిస్ట్ లో శ్రీనిధి చేరిందా! సోషల్ మీడియాతో బాగా మింగిల్ అయిపోయిన ఈ తరం యువతను ఆకట్టుకోవాలంటే కథ గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని లేదు. మీమ్స్





లాంగ్వేజ్ తో కామెడీ పంచులు రాసుకుని.. టైమింగ్ బాగున్న ఆర్టిస్టులతో ఆ డైలాగులను సరిగ్గా డెలివర్ చేయిస్తే చాలు.. యూత్ బాగా కనెక్ట్ అయిపోతారు. 'సింగిల్' టీం అదే చేసింది. ఇంతకుముందు తెలుగులో 'నిను వీడని నీడను నేనే' లాంటి సూపర్ నేచురల్ థ్రిల్లర్ తీసిన తమిళ దర్శకుడు కార్తీక్ రాజు.. ఈసారి తెలుగులో నడుస్తున్న ట్రెండును బాగా పట్టుకున్నాడు. యూత్ రిలేట్ అయ్యే క్యారెక్టర్లను రాసుకుని.. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేసుకున్నాడు. వాటికి సరైన ఆర్టిస్టును ఎంచుకున్నాడు. ఇక 'సామజవరగమన'తో ఈ ట్రెండుకు తగ్గ కామెడీ రైటర్లుగా పేరు తెచ్చుకున్న భాను-నందు మరోసారి తమ పెన్ పవర్ చూపించారు. సోషల్ మీడియా మీమ్స్ ను కాచి వడబోసేసినట్లుగా వాళ్లు రాసిన డైలాగులే సినిమాకు మేజర్ హైలైట్. కామెడీ పండించడంలో.. డైలాగులు పలకడంలో తనకంటూ ఒక సెపరేట్ స్టైల్ క్రియేట్ చేసుకున్న భాను-నందు డైలాగులను పట్టుకుని చెలరేగిపోయాడు. ఇక కామెడీలో చిన్న హింట్ ఇస్తే చాలు అల్లుకుపోయే వెన్నెల కిషోర్ కు హీరోతో సమానమైన స్క్రీన్ టైం ఉన్న పాత్ర.. ఫన్నీ సిచువేషన్లు కుదరడంతో నవ్వులకు లోటే లేకపోయింది. సోషల్ మీడియాలో మీమ్స్-జోక్స్ ను ఇష్టపడేవాళ్లయితే.. ఇందులో పంచులను భలేగా ఎంజాయ్ చేస్తారు. ఒకటి పట్టుకునేలోపే ఇంకోటి వచ్చి పడే పంచుల వర్షంలో తడిసి ముద్దయిపోతారు. 'సింగిల్' ట్రైలర్ చూస్తేనే.. చాలామంది హీరోలను.. పాపులర్ సినిమాల్లోని డైలాగులను అనుకరించడం.. అలాగే రియల్ లైఫ్ క్యారెక్టర్లను పేరడీ చేయడంపై ఒక అంచనా వస్తుంది. ఆ అంచనాలను మించి పంచులుంటాయి సినిమాలో. మహేష్ బాబు 'బ్యాంక్ అంటే టెంపుల్' సినిమా డైలాగ్ నుంచి మంచు మనోజ్ రియల్ 'పంది పిర్రలోడా' డైలాగ్ వరకు.. 'క్రీ అండ్ సైనైడ్'లో జాలీ జోసెఫ్ వండిన శనగల కూర నుంచి కుమారి ఆంటీ కస్టమర్లకు పెట్టే లివర్ల వరకు.. 'మీమ్' డైలాగులు ఇందులో కోకొల్లలు. చివరికి తన కల్ట్ ఫ్యాన్స్ తన సినిమాలను థియేటర్లలో కాకుండా ఓటీటీలో మాత్రమే చూస్తారంటూ స్వయంగా తన మీద తనే పంచ్ కూడా వేసుకున్నాడు శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్ తో కలిసి అతను చేసిన అల్లరే సినిమాను జాలీగా ముందుకు నడిపిస్తుంది. ముఖ్యంగా ఒక సీన్లో లుంగీతో వెన్నెల కిషోర్ చేసిన కామెడీకి కడుపు చెక్కలవ్వాల్సిందే. ఇలా ప్రేక్షకులను గట్టిగా నవ్వించే ఎపిసోడ్లు సినిమాలు ఇంకో మూణ్నాలుగున్నాయి. హీరోయిన్లు ఇద్దరితో హీరో రొమాంటిక్ ట్రాక్స్ సాధారణంగా.. కొంచెం సిల్లీగా కూడా అనిపించినా.. కామెడీ వల్ల దాని మీదికి ఎక్కువ దృష్టి పోదు. ఇవానా పాత్రను చాలా వరకు నార్మల్ గా చూపించి.. ఉన్నట్లుండి దాన్ని సీరియస్ గా మార్చి సినిమాకు కొంచెం ఎమోషనల్ టచ్ ఇవ్వాలని దర్శకుడు ప్రయత్నించాడు. ఈ ట్రాక్ అంతా సినిమాలో నాన్ సింక్ అనిపిస్తుంది. ఈ ఒక్క ఎపిసోడ్లో ప్రేక్షకులు 'సింగిల్'తో డిస్కనెక్ట్ అయిపోతారు. మళ్లీ క్లైమాక్సుని పాత స్టయిల్లో ఫన్నీగా నడిపించేశాడు దర్శకుడు. ముగింపులో ఏదైనా బలమైన సన్నివేశం ఉంటుందని అనుకుంటే.. అలాంటిదేమీ లేకుండా సాధారణంగానే ముగించాడు దర్శకుడు. దీని వల్ల క్లైమాక్స్ మరీ తేలికైపోయిన భావన కలుగుతుంది. చివర్లో సింగిల్-2కు లీడ్ ఇచ్చింది టీం. ఐతే 'సింగిల్' బాగానే టైంపాస్ చేయించినప్పటికీ.. ఇంతకుమించి ఈ కథ నుంచి పిండడానికి ఏముంది అనే ఫీలింగ్ కలుగుతుంది. కథాకథనాల సంగతి వదిలేసి.. సోషల్ మీడియా ట్రెండుకు తగ్గ కామెడీ పంచులతో నవ్వుకోవాలనుకుంటే.. రెండు గంటలు టైంపాస్ చేయాలనుకుంటే 'సింగిల్' మంచి ఛాయిసే.

నటీనటులు:

కెరీర్లో ఒక దశ వరకు మూడీ క్యారెక్టర్లకు పేరు పడ్డాడు కానీ.. ఇప్పుడు మాత్రం శ్రీ విష్ణును చూసే కోణమే మారిపోయింది. తెరపై శ్రీ విష్ణును చూడగానే యువ ప్రేక్షకుల ముఖాల్లోకి చిరు నవ్వు వస్తోంది. ఒక టిపికల్ డైలాగ్ డెలివరీతో.. కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను భలేగా నవ్విస్తున్నాడు విష్ణు. సామజవరగమన.. స్వాగ్ తర్వాత ఈ సినిమాలో శ్రీ విష్ణు బాగా నచ్చేస్తాడు. నాన్ స్టాప్ కామెడీతో అతను ఆకట్టుకున్నాడు. తన లుక్స్ కంటే కామెడీకి ఫ్యాన్స్ ఉన్నారంటూ అతను సినిమాలో చెప్పిన డైలాగ్ వాస్తవమే. శ్రీ విష్ణు బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పాత్రనే ఇచ్చాడు దర్శకుడు. ఇక వెన్నెల కిషోర్ గురించి చెప్పేదేముంది? మళ్లీ తన టాలెంటుకు తగ్గ పాత్రలు ఇస్తున్నారు దర్శకులు. ఎప్పుడూ చేసే 'హీరో వల్ల నానా అవస్థలు పడే ఫ్రెండు' క్యారెక్టరే అయినా.. కామెడీ సిచువేషన్లు బాగా కుదరడంతో అతను చెలరేగిపోయాడు. తన కోసమే చూడాల్సిన సీన్లున్నాయి 'సింగిల్'లో. హీరోయిన్లు కేతిక శర్మ-ఇవానా ఇద్దరూ పాత్రలకు సరిపోయారు. వాళ్ల పెర్ఫామెన్స్ ఓకే. రాజేంద్ర ప్రసాద్ కొన్ని నిమిషాలు కనిపించే సీరియస్ పాత్ర చేశాడు. దాని ఇంపాక్ట్ పెద్దగా లేకపోయింది. వీటీవీ గణేష్ తన మార్కు కామెడీతో ఆకట్టుకున్నాడు. మిగతా ఆర్టిస్టులు మామూలే.

సాంకేతిక వర్గం:

విశాల్ చంద్రశేఖర్ పాటలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. 'సింగిల్' పాటలకు ప్రాధాన్యమున్న సినిమా కాదు కానీ.. ఉన్న వాటిలో మళ్లీ వినాలనిపించేవేవీ లేవు. విశాల్ నేపథ్య సంగీతం సినిమా నడతకు తగ్గట్లుగా హుషారుగా సాగింది. వేల్ రాజ్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన మేర ఉన్నాయి. భాను-నందు డైలాగులు సినిమాకు పెద్ద అసెట్మాకు పెద్ద. ఇక దర్శకుడు కార్తీక్ రాజుకు.. ప్రస్తుతం తెలుగులో నడుస్తున్న కామెడీ సినిమాల ట్రెండును బాగానే అర్థం చేసుకుని సింపుల్ కథ రాసుకున్నాడు. శ్రీ విష్ణు-వెన్నెల కిషోర్ లకు తగ్గ క్యారెక్టర్లు రాసి.. కామెడీ ప్రధానంగా సినిమాను బాగానే నడిపించాడు. కథ సాధారణంగా అనిపించినా.. బోర్ కొట్టని అతడి కథనంతో మార్కులు కొట్టేశాడు.

**చివరగా :సింగిల్.. నవ్వులతో**

**మింగిల్ రేటింగ్-2.75/5**

# రజినీ రికార్డు బ్రేకింగ్ రెమ్యూనరేషన్.. నిజమెంత?



కోలీవుడ్ సూపర్‌స్టార్ రజినీకాంత్ ఏడు పదుల వయసులో కూడా వరుసపెట్టి సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నారు. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. కూలీ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. కూలీ తర్వాత రజినీకాంత్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ కు సీక్వెల్ గా జైలర్2 చేస్తున్న సంగతి తెలిసిందే. అప్పటివరకు వరుస ఫ్లాపులతో ఉన్న రజినీకాంత్ కు జైలర్ సినిమా ఇచ్చి బూస్టప్ అంతా ఇంతా కాదు. నెల్సన్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. రజినీ కెరీర్లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమా రూ. 600 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రజినీ స్టైలిష్ యాక్టింగ్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ క్యామియో, అనిరుధ్ మ్యూజిక్ జైలర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాయి. అలాంటి జైలర్ కు సీక్వెల్ గా జైలర్2 కు తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. జైలర్2 ను ఈసారి డైరెక్టర్ నెల్సన్ జైలర్ కు మించేలా మరింత భారీ గా ప్లాన్ చేస్తున్నాడట. కళానిధి మారన్ సన్ పిక్చర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో జైలర్2 ను నిర్మిస్తున్నాడు. జైలర్2 కు రజినీకాంత్ తీసుకోబోయే రెమ్యూనరేషన్ గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. జైలర్2 కోసం రజినీ ఏకంగా రూ.260 కోట్లు తీసుకుంటున్నట్టు రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమైతే కోలీవుడ్ లోనే కాకుండా భారతదేశంలోనే ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోగా రజినీ రికార్డుకెక్కుతాడు. జైలర్2 కు అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, శివరాజ్ కుమార్, మోహన్ లాల్ తో పాటూ మరికొందరు స్టార్లు కూడా గెస్ట్ రోల్స్ చేసే అవకాశముంది. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే రికార్డులు సృష్టించిన జైలర్2 వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇండియన్ ఆర్మీకి అండగా రౌడీ - నేను సైతం - !



దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ గత కొన్ని దశాబ్దాలుగా తీవ్రవాదాన్ని, తీవ్రవాదుల్ని పెంచి పోషిస్తూ మనపై దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇంత కాలం సహనం, శాంతి అంటూ ఓపికగా ఎదురు చూసిన భారత్ పహల్గావ్ ఘటనతో పాక్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆపరేషన్ సింధూర్ పేరుతో ఆపరేషన్ మొదలు పెట్టి షాక్ ఇచ్చింది. ఆక్రమిత పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఈ నెల 7న అర్థ రాత్రి మెరుపు దాడులు చేసింది. పీఓకేలెఓ ఉన్న ఉగ్ర స్థావరాలని నేలమట్టం చేసి పాక్ ఉగ్రవాదాన్ని ఎలా పెంచి పోషిస్తుందో యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ హఠాత్పరిణామానికి షాక్ కు గురైన పాక్ మన స్థావరాలపై దొంగదెబ్బతీసే ప్రయత్నం చేసింది. దీనికి ధీటుగా స్పందించిన ఇండియన్ ఆర్మీ దాయిది దేశంపై మెరుపు దాడులు చేయడం మొదలు పెట్టింది. ఇండియన్ ఆర్మీ ధైర్యసాహసాలు, పాక్ కుటిలత్వాన్ని దెబ్బతీస్తున్న తీరుకు ఫిదా అవుతున్న సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సైన్యానికి మద్దతు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ ఆర్మీకి అండగా నిలుస్తున్నారు. మేమున్నాం ధైర్యంగా ముందుకు సాగండి అంటూ ప్రోత్సహిస్తున్నారు. ఇదిలా ఉంటే రౌడీ హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. %-%నాట్ జస్ట్ మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా%-% రాబోయే వారాలకు %-%రౌడీ బ్రాండ్ అమ్మకాల్లో కొంత భాగాన్ని భారత సాయుధ దళాలకు విరాళంగా అందిస్తాం. జై హింద్ మీ విజయ్%-% అంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. దాయాది దేశంతో యుద్ధం జరుగుతున్న వేళ నేను సైతం అంటూ రౌడీ హీరో ఇలా ముందుకు రావడంతో అభిమానులు, సినీ లవర్స్ విజయ్ దేవరకొండపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ %-%కింగ్‌డమ్%-%లో నటిస్తున్న విషయం తెలిసిందే. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించినప ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. విజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్న ఈ మూవీ ఈ నెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.




# శ్రీకాంత్ 'ఆచార్య'.. ఆ కథేంటి?




2013 - ఆచార్య - అనగానే చిరంజీవి, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన డిజాస్టర్ మూవీనే గుర్తుకు వస్తుంది. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ డ్రామా భారీ అంచనాల నడుమ 2022లో విడుదలై ఘోరమైన విమర్శలను మూటగట్టుకుంది. బడ్జెట్ లో కనీసం సగం వసూళ్లను కూడా రాబట్టలేకపోయింది. ఈ మెగా ఆచార్య గురించి పక్కన పెడితే.. గతంలో శ్రీకాంత్ హీరోగా ఒక %-% ఆచార్య%-% పట్టాలెక్కిందన్న విషయం మీకు తెలుసా? 2013లో జరిగిన సంగతిది.. రక్ష సినిమా ఫేమ్ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో శ్రీకాంత్ హీరోగా ఆచార్య పేరుతో ఓ సినిమా ప్రకటించబడింది. లేపాక్షి బ్యానర్ పై గురురాజ్ ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సినిమాను అనౌన్స్ చేయడమే కాదు.. ఓపెనింగ్ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. లాంఛింగ్ ఈవెంట్ లో శ్రీకాంత్ పై క్లాప్ కొట్టారు సునీల్. హైదరాబాద్ లోనే ఆచార్య సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. లవ్ స్టోరీ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. అందుకు తగ్గట్లే %-% వార్నింగ్: లవ్ ఈజ్ ఇంజూరియస్ టు యూత్%-% అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ ను సినిమాకు పెట్టారు. అయితే ఏమైందో ఏమో గానీ.. ఫస్ట్ షెడ్యూల్ ముగిశాక ఆచార్య ఆగిపోయింది. ఆ తర్వాత ఎవరూ ఈ మూవీని రిస్టార్ట్ చేసే ప్రయత్నం చేయలేదు సరికదా దాని వొంక కూడా చూడలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో శ్రీకాంత్ ఆచార్య ఆరంభంలోని అటకెక్కింది. కాగా, హీరోగా ఫేడౌట్ అయ్యాక శ్రీకాంత్ సహాయక నటుడిగా మారిన సంగతి తెలిసిందే. సౌత్ భాషా చిత్రాల్లో బలమైన క్యారెక్టర్ రోల్స్ పోషించడమే కాకుండా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రతినాయకుడిగానూ శ్రీకాంత్ అలరిస్తున్నారు. మరోవైపు ట్రెండ్ ను ఫాలో అవుతూ వెబ్ సిరీస్‌లలో కూడా యాక్ట్ చేస్తున్నారు. ఈ ఏడాది తెలుగులో %-% గేమ్ ఛేంజర్%-, -% అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి%-% వంటి చిత్రాల్లో శ్రీకాంత్ కనిపించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499